ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 131, పేజీలు : 10+6 వెల : 8.00

ఎన్సీపికి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు

ఎంపి పదవికి బోరిస్ జాన్సన్ రాజీనామా 13లో



ఓటు రాజకీయాలకు స్వస్తి చెప్పిన ప్రధాని

గావ్ బచావ్, బేటీ బచావ్ వంటి వినూత్న పథకాలతో ముందుకు

స్వచ్ఛభారత్‌లో 11 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం

కాళహస్తి బహిరంగ సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

# పారదర్శక పాలనకు పెద్దపీట

**శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త:** భారత దేశంలో 9 సంవత్సరాల 'ఓట్ల రాజకీయాలకు ప్రధాని నరేంద్రమోడీ స్వస్తి పలికారని,పారదర్శక, జవాబుదారి, నిరుపేదల సంక్షేమ పాలనకు పెద్ద పీట వేసారని భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. శనివారం పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద బహిరంగసభను రాష్ట్ర మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి కోలా ఆనంద్ సారధ్యంలో ఏర్పాటు చేసారు.ముఖ్యఅతిధిగా జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన 9 సంవత్సరాల పాలనలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సాధించిన ప్రగతిని,అలాగే సంక్షేమ పథకాలను, వివరించారు. రాష్ట్రంలో సాగుతున్న పాలనకు సంబంధించి శివమెత్తారు. 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో సమాజ సంక్షేమానికి పెద్ద పీట వేసారని వివరించారు. ఓటు రాజకీయాలతో సమాజానికి మేలు జరగదని భావించిన నరేంద్రమోడీ ఆ విధానాలకు స్వస్తి చెప్పి జవాబుదారి పాలనకు శ్రీకారం చుట్టారని జెపి నడ్డా వివరించారు.

నిరుపేదల సేవ,సంక్షేమం,గావ్ బచావ్, గరీబిహఠావ్,బేటి బచావ్ బేటి పడావ్ లాంటి పథకాలతో అభివృద్ధి దిశగా అడుగులేసారన్నారు. పేదల పక్షపాతిగా నరేంద్రమోడీ పరిపాలన సాగిస్తున్నారని వివరించారు.2014నాటికి ముందు 59 గ్రామాల్లో ఫైబర్ నెట్ ఉంటే 9సంవత్సరాల పాలనలో 2లక్షల గ్రామాలకు అందించామన్నారు.నేడు 19వేల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసామన్నారు. అన్ని గ్రామాలకు రహదారి సదుపాయాల్ని 3.28లక్షల కిలోమీటర్లరోడ్లును వేసామన్నారు. 2.44 లక్షల గ్రామాలకు మహిళలకు బహిర్భూమి సదుపాయం ≫2



కర్నూలు జిల్లాలో

# ఉర్దూ వర్సిటీ

కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులు తిరిగి స్వాధీనం

మైనార్టీకోసం ప్రత్యేక ఆర్థిక ఉప ప్రణాళిక: సిఎం జగన్

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వక్ఫ్‌బోర్డు ఆస్తులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తోంది.ప్రత్యేకంగా అమలులోకి తీసుకుని వస్తున్న సబ్‌ప్లాన్ ద్వారా మైనార్టీ సంక్షేమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు,నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాల కార్యాచరణ సత్వరంజరగాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి సూచించారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చర్యలు ముమ్మర చేయాలని ఆ పనులపై అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని విశ్వవిద్యాలయం నిర్మాణం పనులు జరగాలన్నారు. నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టాలన్నారు.

కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసామన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం.వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు, ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సిఎం జగన్ తీసుకున్న నిర్ణయాలపై సమాచార, పౌరసంబంధాల శాఖ కీలక వివరాలు తెలిపింది. ఈ అంశంపై సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్థికంగాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు.వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్య పరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.

వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు. మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు. భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోం గార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు. నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.

ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. షాదీ ఖానాల నిర్వాహణను మైనార్టీశాఖకు బదిలీ చేయాలన్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సిఎం జగన్మోహన రెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాల ≫2



# ఆ నాలుగు కోట్ల మాటేమిటి?

అవినాష్‌పై ప్రశ్నల బాణాలు సంధించిన సిబిఐ

వివేకా హత్యకేసుపై ఏడుగంటలపాటు సాగిన విచారణ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు శనివారం నాడు ఏడు గంటల పాటు సుధీర్ఘంగా విచారించారు. వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించడం ఇది రెండవసారి. అంతకు ముందు పలుమార్లు అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరైనా గత మే నెలలో వరుసగా మూడుసార్లు విచారణకు రాకుండా డుమ్మా కొట్టడం తెలిసిందే. ఒక దశలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు సిద్ధం అయ్యారనే వార్తలు కూడా వచ్చాయి. ఇదే సమయంలో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ గత నెల 31వ తేదీన ముందస్తు బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం విదితమే.

కాగా అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో హైకోర్టు కొన్ని షరతులను విధించింది. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ విచారణకు హాజరు కావాలని ఆదేశించడంతో ఇందులో భాగంగా వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డి రెండవసారి ఉదయం పది గంటలకు కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఇదే సమయంలో విచారణ నిర్వహించేందుకు సిద్దంగా వున్న ఐదుగురు సిబిఐ అధికారుల బృందం అవినాష్ రెడ్డిని విచారించింది. వివేకా హత్య జరిగిన రోజున అవినాష్ రెడ్డికి వచ్చిన ఫోన్ కాల్స్ గురించి సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారని సమాచారం.

దీంతో పాటు నాలుగు కోట్ల రూపాయల ఫండింగ్ గురించి, అప్రూవర్‌గా మారిన దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు యత్నించినట్లు వచ్చిన వార్తలపైనా సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని ప్రశ్నించినట్లు తెలిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు అవినాష్ రెడ్డిని సుధీర్ఘంగా విచారించిన సిబిఐ అధికారులు ఈ సందర్భంగా వీటితో పాటు మరిన్ని ప్రశ్నలు సంధించి నట్లు తెలిసింది. వివేకా హత్య నాడు జరిగిన ఘటనల గురించి ఆరా తీసినట్లు సమాచారం.

## జనసేన వారాహియాత్ర పోస్టర్ విడుదల 13లో



చించినాడ ఘటన

# బాధ్యులను వెంటనే కఠినంగా శిక్షించండి

సిఎం జగన్‌కు చంద్రబాబు లేఖ

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా చించినాడ దళితుల భూముల్లో అక్రమమట్టి తవ్వకాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి అసెంబ్లీ విపక్షనేత నారా చంద్రబాబు నాయుడు లేఖ రాసారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం ఈ లేఖను మీడియాకు విడుదల చేసింది.వైకాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు నిబంధనలకు విరుద్దంగా అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిరసనలు తెలుపుతున్న దళి తులపై దాడి చేసి ≫2

# కొండపై ప్రైవేట్ పిఆర్‌ఒల పెత్తనం!

## పద్మావతి ఏరియాలో గదులకోసం ఒత్తిళ్లు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** "దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వాలి కదా"అనే చందంగా దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా తరలివచ్చే సామాన్యభక్తులకు సంతృప్తికరంగా సేవలందించే దిశగా స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ అమలుచేయిస్తున్నా కొందరు ప్రైవేట్ పిఆర్‌ఒల పెత్తనానికి అడ్డుకట్టవేయలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతినిత్యం తిరుమలలోని పద్మావతి విచారణ కార్యాలయం వద్ద ఈ ప్రైవేట్ పిఆర్‌ఒలు ఏకంగా వసతి కల్పనవిభాగంలో ఓఎస్‌డి అధికారి నుండి విధుల్లో ఉండే సూపరింటెండెంట్‌లు,క్రిందిస్థాయి ఉద్యోగులను కూడా శాసించే స్థాయికి ఎదిగారంటే వారి ఆగడాలు ఏమేరకు సాగుతున్నాయనేది అర్థమవుతుంది. కొందరు పిఆర్‌ఒలు అడిగిన గదులను పద్మావతిలో ఇవ్వకపోతే వారిస్థాయిలో నోటిదురుసుగా వ్యవహరిస్తుండటం కొసమెరుపు. ఇప్పటికే గత మూడుసంవత్సరాల కాలంలో తిరుమలలో దళారీవ్యవస్థను పూర్తిగా రూపుమాపే దిశగా ఇఒ ధర్మారెడ్డి కఠినంగా చర్యలు తీసుకున్నారు. పలు రకాలుగా భక్తులను నమ్మించి దర్శనాలు, వసతి సౌకర్యం పేరుతో చలామణి అవుతున్న వారికిచెక్‌పెట్టారు. ఏకంగా దళారులను కొండదించేశారంటే అందులో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యుల వద్ద పిఆర్‌ఒల పేరుతో చలామణి అవుతున్న వ్యక్తుల ఆగడాలు మితిమీరాయి. ఒకటేమిటి గదులకోసం సిఫార్సులు తీసుకు ≫2

ఎమ్మెల్యేలు ఆనం, మేకపాటి, కోటంరెడ్డి

# త్వరలో టిడిపిలోకి

## వైఎస్సార్సీ కంచుకోటకు బీటలు?

**నెల్లూరు, జూన్ 10 ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన వైఎస్సార్సీ బహిష్కృత ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి త్వరలో మాకుమ్ముడిగా టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు మాజీమంత్రి, శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డి బహిరంగంగా ప్రకటించారు. తనతో పాటు ఉదయగిరి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు టిడిపిలోకి చేరుతున్నట్లు తెలిపారు. దీంతో నెల్లూరు రాజకీయం రసవత్తరంగా మారింది. నేతల్లో కలకలం రేగింది. సుమారు 4నెలల నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపిలోకి వెళ్లేందుకు తెరచాటు ప్రయత్నాలు చేశారు. టిడిపి నేతలతో చర్చల అనంతరం ఆ పార్టీలోకి వెళ్లేందుకు మూకుమ్మడిగా సిద్ధమయ్యారు. రెండు రోజుల క్రితం మాజీమంత్రి ఆనం రామ నారాయణరెడ్డి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడితో భేటీ అయ్యారు. గంటసేపు ఏకాంతంగా చర్చించారు. నెల్లూరు జిల్లా రాజకీయంతోపాటు రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు.

రాజకీయ భవిష్యత్తుపై చంద్రబాబు గట్టి హామీ ఇవ్వడంతో ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపిలోకి వెళ్లేందుకు మార్గం సుగమమైంది. మాజీ మంత్రులు అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శనివారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. అనంతరం ఆనం రామనారాయణరెడ్డి ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. నేతల బేటీ అనంతరం నేతలందరూ కలిసి టిడిపి కార్యాలయానికి చేరుకోవడం విశేషం. త్వరలో టిడిపిలో ముగ్గురు ఎమ్మెల్యేలు చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ ముగ్గురు శాసనసభ్యులకు రాబోయే రోజుల్లో మంచి రాజకీయ భవిష్యత్తు ఇస్తానని హామీ ఇవ్వడంతో వారు మూక్కుమ్మడిగా లోకేష్ పాదయాత్ర సమయంలో టిడిపి కండువా కప్పుకునేందుకు ముందుకు వచ్చారు. ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కడపజిల్లా బద్వేల్ పర్యటనలో ఉన్న నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఒకేరోజు ఈ సంఘటనలు చోటుచేసుకోవడంతో ≫2





శనివారం శ్రీకాళహస్తి ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

# పారదర్శక పాలనకు పెద్దపీట

≫ కల్పించామన్నారు.

**కరోనా కష్టకాలంలో మహిళలకు అండగా . . .**

కరోనా కష్ట కాలంలో ప్రపంచ దేశాలు వణికిపోగా భారత దేశ ప్రధాని ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. మహిళలను ఆదుకొనుటకు కుటుంబాలను రక్షించుటకు 20కోట్ల మంది మహిళలకు మూడు నెలల పాటు రూ.500లు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినారన్నారు. మహిళలతోనే కుటుంబాల అభివృద్ధి అని గుర్తించిన ప్రధాని 84.49కోట్ల మంది మహిళల ఖాతాల్లో రూ.22లక్షల కోట్ల సొమ్ములు సరాసరి జమచేస్తున్నామని నడ్డా వివరించారు. గతంలో భారత దేశంలోని 3.5కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లుండగా 9లక్షల ఇళ్లకు అందించామన్నారు. స్వచ్ఛభారత్‌లో 11కోట్ల మరుగుదొడ్లు నిర్మించామన్నారు. ప్రధాని కిసాన్ పథకంలో 11.78కోట్ల మంది రైతులకు ఆరునెలలకు క్రమం తప్పకుండా రూ.2వేలు అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 47లక్షల మందికి మంజూరు చేసామని వివరించారు. ఇక ఆర్థికాభివృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. ఒకప్పుడు 10స్థానంలో ఉన్న మన దేశం నేడు 5వస్థానానికి వచ్చి ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచామని వివరించారు. నేడు వృద్ధి రేటు 7.5శాతంగా ఉందన్నారు.

**రాజధాని లేని ఆంధ్ర రాష్ట్రం:**

భారత దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా సమృద్ధిగా నిధులుమంజూరు చేస్తున్నామని వివరించారు. కానీ రాష్ట్రంలో పరిస్థితి దయనీయంగా మారింది. విశాఖ అభివృద్ధికి రూ.10500కోట్లు మంజూరు చేసామన్నారు. విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.450కోట్లు, పోర్టు అభివృద్ధికి 150కోట్లు మంజూరు చేసామన్నారు. నరేంద్రమోడీ శంకుస్థాపనలు చేసారన్నారు. విశాఖ కారిడార్‌కు రూ.3750కోట్లు మంజూరు చేసామన్నారు.

రోడ్ల అభివృద్ధికి సంబంధించి 70ప్రాజెక్టులు 2014కిలోమీటర్ల రోడ్లు రూ.33,500 కోట్లు లాజిస్టిక్ పార్కుకు రూ.1750కోట్లు మంజూరు చేసామన్నారు. జాతీయ రహదారులు గతంలో 4123కిలోమీటర్లుంటే నేడు 8744కిలో మీటర్లకు పెంచామన్నారు. విభజన రాష్ట్రం అభివృద్ధికి విభజన సమయంలో ఇచ్చిన భరోసా మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు, హామీలు అమలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అరాచక పాలనతో రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని వివరించారు. అమరావతి రాజధానికి ప్రధాని కట్టుబడి ఉన్నారన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు మచ్చుకు అయినా లేదన్నారు. నేడు రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియని దుస్థితి చోటు చేసుకుందని జెపి నడ్డా ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, జాతీయ కార్యదర్శులు పురందేశ్వరి, సునీల్‌దేవదర్, సత్యకుమార్, జివిఎల్ నరసింహారావు, సుజనాచౌదరి, సిఎం రమేష్, టిజి వెంకటేష్, విష్ణువర్ధన్, వెంకట రమణ, సోమూ వీర్రాజు పాల్గొని ప్రసంగించారు. మీడియాప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిసాయి.

# కర్నూలు జిల్లాలో ఉర్దూ వర్సిటీ

≫న్నారు. విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనపై సిఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు. ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు. హజ్ కమిటీలు, వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు.

కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ, రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్థాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. విజయవాడలో ఇటీవలనే క్రిస్టియన్ పాస్టర్లుకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, ఇతరంశాలపై మైనార్టీలకు సీఎం జగన్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు. ఆ మేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సిఎం జగన్ ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు. ఈ సందర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు, ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు. మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు. మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు, మౌజములు, పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నార న్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపిన సమాచారంపై సిఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు. ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల న్నారు. మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు. మైనార్టీ యువకుల్లో, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వారిలోని నిపుణతను గుర్తించడం జరుగుతుందన్నారు., ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. వైద్యం. సంక్షేమంలో మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. మైనార్టీలకు స్థానిక సంస్థల్లోను, నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. ప్రభుత్వ ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. ఆస్తులపై ఆరా తీయడంతో పాటు కబ్జాకు గురైన వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు.

# కఠినంగా శిక్షించండి

≫గాయపరిచారని ఆరోపించారు. దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిఎం జగన్‌కు రాసిన లేఖలో చంద్రబాబు డిమాండ్ చేసారు. యలమంచిలి మండలం చించినాడ గ్రామానికి చెందిన దళితులు ఏనుగువాని లంక గ్రామంలో వారికి కేటాయించిన అసైన్డ్ భూముల్లో 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని చంద్రబాబు తన లేఖలో సిఎం జగన్‌కు గుర్తు చేసారు. వైకాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు ముదునూరి ప్రసాద్‌రాజు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ తమ అనుచరుల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా దళితుల భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ తవ్వకాలను నిరసిస్తూ ఈ నెల 6వ తేదిన చించినాడ దళితులు నిరసనలకు దిగితే పోలీసులు వారిపై లాఠీ చార్జి చేసారని మండిపడ్డారు. తీవ్ర గాయాలైన వారిని పోలీసులు సమీపంలోని పాలకొల్లు ఆసుపత్రికి తరలించకుండా, 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారని విమర్శించారు. ఈ ఘటనలో నిందితులను రక్షించడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పోలీసులు అధికార పార్టీ గూండాల్లో ప్రవర్తిస్తున్న తీరు విస్మయం కలిగిస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. చించినాడ దళితులకు న్యాయం చేయాలని సీఎం జగన్‌ను కోరారు. పోలీసులు దళితులపై చేస్తున్న దౌర్జన్యకాండను నియంత్రించాలని కోరారు.



శనివారం భోపాల్‌లో బిజెపి సీనియర్ నేత ఉమాభారతి ఆశీస్సులందుకొంటున్న మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్

# మాజీ మంత్రి కొలుసు పార్థసారధికి తీవ్ర అస్వస్థత



**విజయవాడ, జూన్10, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి, పెనమలూరు వైఎస్సార్సీ ఎంఎల్ఏ కొలుసు పార్థసారధి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నేడు ఇంట్లోనే కుటుంబసభ్యులతో ఉండగా పార్థసారధి ఉన్నట్లుండి అస్వస్థతకు గురయ్యారు. చెమటలు పడుతున్న స్థితిలో కుప్పకూలే స్థితిలో ఆయనను కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే అశోక్‌నగర్ లోని టాప్ స్టార్ ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే పార్థసారధి పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే ఆయన హృద్రోగానికి గురైనట్లు గుర్తించారు. ఆయనకు హుటాహుటిన యాంజిగ్రామ్ చేసి స్టంట్ వేసారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని టాప్ స్టార్ వైద్యులు తెలిపారు. పార్థసారధి ఇంకా ఐసియూలో ఉన్నారు. ఆయన ఆరోగ్యపరిస్థితిపై సిఎం జగన్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, తాజా పరిస్థితి గురించి తెలుసుకున్నట్లు సమాచారం.

పార్థసారధి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకుని, రాష్ట్రమంత్రులు, ఎమ్మె ల్యేలు, వైఎస్సార్సీ కార్యకర్తలు పార్థసారధిని చూసేందుకు టాప్‌స్టార్ ఆస్పత్రికి తరలివస్తున్నారు. అయితే ఎవ్వరిని ఆస్పత్రి వర్గాలు ఆయన వద్దకు అనుమతించక పోవడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి వెళ్లిపోతున్నారు.

# తీవ్ర రూపం దాల్చుతున్న బిపర్జోయ్ తుపాన్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** బిపర్జోయ్ తుపాను మరింత తీవ్ర రూపం దాల్చుతోందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. మరో 12 గంటల్లో ఈ తుపాను మరింత బలపడి ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతుందని తెలిపింది. ప్రస్తుతం బిపర్జోయ్ తుపాను గోవాకు పశ్చిమాన 690 కిలోమీటర్లు, ముంబైకి పశ్చిమ నైరుతి దిశలో 640 కిలోమీటర్లు, పోర్‌బందర్‌కు నైరుతి దిశలో 640 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ ఉపాను కారణంగా గంటకు 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో కర్నాటక, గోవా మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరికొన్ని గంటల్లో బిపర్జోయ్ తుపాను తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో కేరళ, కర్నాటక, లక్షద్వీప్, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర సహా తర ప్రాంతాలోలన తేలికపాటి వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకావం ఉందని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కేరళలోని తిరువనంతపురం, కొల్లం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, కోజికోడ్, కన్నూల్‌జిల్లాలకు ఎల్లో అలెర్ట్ సాజీ చేసింది.

# త్వరలో టిడిపిలోకి

≫ జిల్లాలోని రాజకీయ వర్గాల్లో సంచలనం కలిగించింది. మరో 8 నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఏకకాలంలో టిడిపి తీర్థం పుచ్చుకోవడం రాబోయే ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఈ ప్రభావం ఆయా పార్టీల్లో చూపనుంది. వైసిపికి గట్టి ఎదురుదెబ్బనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.. అదే క్రమంలో టిడిపికి గట్టి అభ్యర్థులు చిక్కడం పార్టీ బలోపేతానికి ఉపయోగంగా ఉంటుందని టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు. ఈ నెల 13నుంచి జిల్లాలో లోకేష్ పాదయాత్ర జరగనున్నది. ఇందుకు టిడిపి శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**11-6-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం

జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర

అష్టమి మ.03-29; పూర్వాభాద్ర సా.06-05

వర్జ్యం తె.03-10 ల 04-40

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృషభం:** సామాన్య ధన లాభం. శ్రమ అధికం. క్రయ-విక్రయాలు యథాతథం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** స్త్రీల వల్ల ఖర్చులధికం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**సింహం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** వ్యవసాయదారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆలోచనలు ఫలిస్తాయి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కొండపై ప్రైవేట్ పిఆర్‌ఓల పెత్తనం!

≫ వచ్చి కోరిన గది తీసుకోవడంలో వారికివారే సిద్ధహస్తులు. కొందరు ఉద్యోగులు కూడా విధుల్లో ఉన్న సమయంలో వీరికి నయానాభయానా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా కొండపై ప్రైవేట్ పిఆర్‌ఓలకు ఎలాంటి గుర్తింపుకార్డులుగానీ, అధికారిక గుర్తింపు లేదు. రెండురోజుల క్రిందట అధికారపార్టీకి చెందిన ఓ ఎంపి వద్ద పిఆర్‌ఓ పేరుతో చలామణి అవుతున్న వ్యక్తి పద్మావతి విచారణ కార్యాలయం వద్దకు వచ్చాడు. అక్కడ విధుల్లో ఉన్న ఉద్యోగులను తనదైన శైలిలో మాట్లాడి తనకు కావలసిన అతిధి గృహంలో గదినికేటాయించుకున్నాడు. తిరుమలలో వసతి కోసం వస్తున్న భక్తులు చాలావరకు తమతమ స్థాయిలో కేంద్ర, రాష్ట్రమంత్రులతో బాటు ఇతర రాష్ట్రాల నుంచి ఏకంగా ముఖ్యమంత్రుల పేషీల్లో పనిచేసే అధికారుల నుండి సిఫార్సు లేఖలు తీసుకువచ్చినా ఇక్కడ చెల్లుబాటు కాదంటే ఆశ్చర్యంలేదు. అలాంటిది ఈ ప్రైవేట్ పిఆర్‌ఓలు దగ్గరుండి మరీ తమపని చేసుకెళతారు. ప్రస్తుతం వేసవిసెలవులు తాకిడితో ప్రతిరోజూ సరాసరి లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో 40వేలమంది వరకు సామాన్యభక్తులు ఉండటం విశేషం. వీరంతా గదులు దొరక్క అవస్థలు వర్ణనాతీతం. తిరుమలలో మొత్తం 7,300 వరకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు, ముఖ్యులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో సుమారుగా 700వరకు గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ, విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్‌ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తుంటారు. ఈ గదుల్లో 2వేల గదులు ఆన్‌లైన్‌లో భక్తులకు కేటాయిస్తారు. ఇక మిగిలిన గదులు రోజు తిరుమలకు వచ్చిన భక్తుల్లో పాలకమండలి పెద్దల సిఫార్సు లేఖలకు తొలిప్రాధాన్యతనివ్వాల్సి వస్తోందనే వ్యాఖ్యలు వినిపిస్తుంటాయి. ఆతరువాత కేంద్ర, రాష్ట్ర మంత్రులతో బాటు ఇతర ఉన్నతాధికారుల సిఫార్సు లేఖలకు రెండవ ప్రాధాన్యతగా ఉంటుంది. ఇతర రాష్ట్రాలకు చెందినమంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల లేఖలు కూడా గదుల కోసం తీసుకువస్తుంటారు. అవసరాన్ని బట్టి, గదుల లభ్యత బట్టి కేటాయింపు జరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారుల సిఫార్సు లేఖలను వసతికల్పన విభాగం అధికారులు ఖాతరుచేయలేకపోతున్నారంటే ఒత్తిడి ఏమేరకు ఉందో అర్థమవుతుంది. అయితే తిరుమలలో ప్రైవేట్ పిఆర్‌ఓల పెత్తనం మాత్రం ఎక్కువైందని కొందరు టిటిడి ఉద్యోగులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరీ వీరందరికీ గుర్తింపు కార్డులు లేకపోయినా ఎలా అనుమతినిస్తున్నారనేది ఆశ్చర్యమే.

రోజువారీగా భక్తులకు వసతి కల్పనలో సిఫార్సు లేఖలు ఒక్కొక్కరు పదుల సంఖ్యలో పంపుతుండటంతో అధికారులకు తలనొప్పి వ్యవహారంగా మారిందనేది తెలుస్తోంది. తిరుమలలో ఉన్న గదులు కేటాయింపుకు 40వేలమంది వరకు భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉందనేది అధికారుల సమాచారం. ఆపై తిరుమలకు వస్తే యాత్రికుల వసతి సముదాయాలు పిఎసి 1, పిఎసి 2, పిఎసి 3 లలో విశాలమైన హాళ్ళు, లాకర్లు ,మరుగుదోడ్ల సౌకర్యం, స్నానపుగదులు ఇలా 15వేలమంది వరకు భక్తులకు వసతి పొందే వీలుంది.

# తెలంగాణలో నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా రద్దు కావడంతో .. నేడు (ఆదివారం) జరిగే పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పకడ్బందీ చర్యలు చేపట్టింది. పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించనుంది.

పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్లను జిల్లా అథారిటీగా, అడిషనల్ కలెక్టర్లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమించారు. గతంలో నిర్వహించిన పరీక్షా కేంద్రాల కంటే ఈసారి తగ్గించారు. గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 1019 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఈ సారి 994 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తున్నారు. ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అధికారులు తెలిపారు. మొత్తం 503 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో అక్టోబర్‌లో జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 2,86,051 మంది హాజరయ్యారు. నేడు(ఆదివారం) జరిగే ప్రిలిమినరీ పరీక్షకు 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో శనివారం రాత్రి 7 గంటల వరకు 3,00,836 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కమిషన్ తెలిపింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 79.15 శాతం మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుందని చెప్పారు.

పరీక్ష నేడు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నారు. జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీలో కలిపి 150 ప్రశ్నలకు పరీక్షను నిర్వహించనున్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 8.30 గంటల నుంచే అనుమతిస్తారు. అభ్యర్థులు బూట్లను ధరించరాదు. మెహందీ పెట్టుకోవడం.. ఆభరణాలను ధరించడం అనుమతి లేదు. అభ్యర్థులు తమ ఐడెంటీ కోసం.. ఏదో ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు ఇలాంటి వాటిల్లో ఏదో ఒకటి ఒరిజినల్ కార్డును తీసుకెళ్లాల్సి ఉంటుంది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 287294
2nd Prize Rs.7000/- 40984
3rd Prize Rs.3500/-
01570 07864 15242 19742 73148
73887 76805 78003 79556 87622
4th Prize Rs.200/-
0129 0838 1535 1775 4615 5000 6328
7332 8097 9145
5th Prize Rs.100/-
0671 1485 1633 1729 2006 5627 6716
8211 8782 9685
6th Prize Rs.50/-
0019 1514 2968 4408 6065 7429 9002
0400 1871 3007 4494 6143 7492 9035
0517 2065 3144 4519 6289 7552 9263
0793 2120 3149 4605 6336 7601 9272
0811 2236 3193 4751 6473 7760 9312
0881 2237 3214 4853 6592 7853 9608
0895 2248 3367 5076 6607 8002 9629
1018 2279 3411 5183 6610 8121 9655
1025 2292 3487 5239 6686 8413 9730
1034 2357 3708 5322 6780 8470 9823
1216 2409 3761 5352 6878 8611
1280 2473 3895 5384 6891 8624
1341 2585 4002 5407 6928 8637
1382 2691 4154 5431 7143 8786
1486 2936 4156 5646 7343 8869

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 712685
2nd Prize Rs.7000/- 87736
3rd Prize Rs.3500/-
12107 20888 24456 30111 49739
73110 74372 91996 92322 94747
4th Prize Rs.200/-
0860 0928 0949 1521 1960 3003 4739
5758 6765 8038
5th Prize Rs.100/-
0232 0430 2272 3025 5072 5484 5816
6941 8018 8589
6th Prize Rs.50/-
0039 1515 2540 4374 5905 7891 9292
0205 1526 2641 4517 6309 7932 9294
0209 1544 2660 4559 6408 7984 9317
0227 1583 3016 4621 6473 8003 9502
0329 1678 3352 4643 6709 8085 9531
0465 1742 3455 4664 6733 8094 9689
0502 1826 3520 4686 6847 8120 9762
0526 1865 3523 4738 6849 8370 9787
0665 1937 3543 4791 7048 8398 9910
0712 2102 3563 4968 7141 8399 9940
0815 2142 3645 5204 7178 8782
0906 2217 3799 5270 7371 8848
0951 2391 3908 5315 7406 8867
1073 2429 4038 5658 7634 8996
1275 2503 4246 5799 7862 9147

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:10/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 676839
2nd Prize Rs.7000/- 81767
3rd Prize Rs.3500/-
02767 07472 12506 17209 23335
54802 69203 78318 83812 84920
4th Prize Rs.200/-
1624 2083 2484 2616 3359 4748 5022
5504 7512 8224
5th Prize Rs.100/-
0777 0969 2424 2534 3854 4017 4262
4640 6804 9432
6th Prize Rs.50/-
0010 1716 3333 5178 7251 8173 8933
0058 1717 3353 5188 7258 8327 8968
0162 1902 3435 5211 7282 8333 9165
0184 1907 3542 5823 7324 8352 9285
0338 1912 3668 6094 7334 8454 9536
0581 2104 3861 6252 7408 8505 9569
1016 2166 4042 6371 7525 8542 9578
1130 2185 4265 6392 7660 8551 9601
1149 2322 4388 6482 7758 8590 9855
1342 2367 4397 6612 7766 8598 9949
1349 2372 4478 6751 7958 8606
1410 2491 4523 6772 8020 8619
1440 2703 4668 6961 8037 8668
1528 2727 5008 7110 8067 8855
1681 3080 5099 7130 8090 8914

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 875158
2nd Prize Rs.7000/- 13206
3rd Prize Rs.3500/-
01988 07356 10753 27107 41360
74129 79826 81540 81750 88704
4th Prize Rs.200/-
1439 1799 2433 4378 4757 5900 6124
7571 8487 8931
5th Prize Rs.100/-
1177 1642 2349 3458 4386 4952 5415
6400 7771 9337
6th Prize Rs.50/-
0022 1104 2580 4833 6420 7787 9176
0211 1144 2700 4874 6549 7912 9217
0230 1203 3073 4950 6769 7946 9379
0384 1343 3103 4994 6773 8032 9401
0394 1632 3115 5053 6783 8127 9475
0395 1882 3328 5499 6800 8200 9775
0409 1920 3410 5521 6820 8268 9810
0413 1927 3500 5593 6881 8376 9816
0427 1994 3745 5674 6911 8558 9872
0720 2004 3901 5721 6927 8674 9883
0897 2239 3933 5730 7002 8738
0989 2284 4586 5821 7100 8783
1006 2372 4712 6234 7253 8952
1011 2448 4809 6260 7431 8982
1097 2543 4814 6301 7557 9159

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 356441
2nd Prize Rs.7000/- 41874
3rd Prize Rs.3500/-
25002 49253 62054 63418 75057
76361 79333 83604 87994 93781
4th Prize Rs.200/-
1854 3582 3960 4579 5770 6588 7263
7779 8764 8832
5th Prize Rs.100/-
1560 1724 1878 3023 3767 4346 5361
5444 5579 6359
6th Prize Rs.50/-
0090 1475 2496 3595 5953 7056 9056
0264 1484 2499 3689 5960 7118 9074
0281 1564 2515 3708 6073 7186 9079
0350 1770 2630 3755 6170 7489 9208
0465 1782 2660 3791 6326 7543 9494
0624 1839 2939 4263 6385 7574 9556
0648 1961 3090 4651 6468 7808 9809
0722 2102 3146 4660 6539 7854 9852
0914 2133 3164 4865 6591 7855 9885
0971 2161 3184 4913 6593 7895 9999
1031 2219 3199 4944 6662 7995
1274 2275 3204 5067 6730 8107
1300 2281 3232 5190 6894 8508
1389 2475 3291 5826 6959 8539
1400 2488 3493 5831 7025 9009

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 928972
2nd Prize Rs.7000/- 15671
3rd Prize Rs.3500/-
07036 27248 44638 73171 78869
83312 85712 86932 87562 90666
4th Prize Rs.200/-
0389 0479 0568 3076 3709 3964 4288
5960 7051 7067
5th Prize Rs.100/-
1481 2201 3808 5018 6866 7513 8402
8741 9188 9563
6th Prize Rs.50/-
0181 1373 2947 4235 5709 7664 9342
0243 1410 3026 4287 5737 7821 9438
0271 1578 3044 4494 5879 8118 9490
0377 1590 3093 4662 5994 8179 9518
0408 1653 3211 4735 6130 8223 9668
0451 2076 3389 4816 6205 8336 9717
0698 2116 3464 4854 6541 8380 9819
0837 2261 3468 4861 6631 8594 9845
0879 2307 3634 4881 6697 8813 9878
0903 2442 3785 4889 6775 8843 9907
0935 2469 3819 4965 6937 8933
0998 2604 3914 4981 7016 8939
1080 2790 3926 4997 7215 8940
1096 2807 4000 5424 7523 9318
1344 2862 4015 5425 7578 9328

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:10/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 831498
2nd Prize Rs.7000/- 53661
3rd Prize Rs.3500/-
08506 29743 31235 47939 62006
64357 68170 81246 94766 96003
4th Prize Rs.200/-
0093 2110 3182 4345 4913 5187 5522
7017 7389 9839
5th Prize Rs.100/-
2442 2456 2583 2727 5005 5493 7553
8911 9094 9874
6th Prize Rs.50/-
0104 1565 3441 4778 6218 7809 9201
0134 1589 3467 4846 6267 7923 9358
0188 2056 3510 4855 6304 8000 9471
0428 2106 3646 4981 6477 8147 9518
0517 2126 3713 5016 6556 8180 9541
0558 2387 3744 5037 6620 8265 9779
0860 2396 3831 5072 6983 8559 9785
0903 2530 3869 5109 7016 8586 9787
0909 2678 4152 5281 7029 8628 9804
0952 2887 4187 5689 7132 8727 9945
1051 2969 4311 5781 7208 8769
1129 3153 4478 5794 7232 8801
1179 3380 4480 5876 7320 8944
1198 3434 4669 5898 7395 8993
1263 3440 4719 5943 7772 9023

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 846610
2nd Prize Rs.7000/- 44980
3rd Prize Rs.3500/-
10729 18241 23437 23795 31175
36156 59312 67303 85570 92539
4th Prize Rs.200/-
0546 1562 1771 3329 3835 5331 5884
5945 7161 7480
5th Prize Rs.100/-
0137 1321 1911 2030 2155 4279 4634
5955 8147 9409
6th Prize Rs.50/-
0154 1610 3305 4771 6237 8069 9262
0155 1743 3428 4951 6386 8102 9286
0242 1839 3446 4967 6388 8173 9466
0379 2243 3601 5202 6397 8194 9561
0484 2380 3679 5618 6561 8227 9653
0579 2513 3833 5799 6656 8236 9824
0669 2576 3938 5853 6664 8277 9935
0704 2715 3943 5996 6800 8283 9948
0791 2754 4134 6053 6816 8357 9958
0883 2851 4236 6060 6914 8675 9999
1097 2881 4297 6061 7082 8767
1181 2911 4397 6070 7272 8768
1186 2953 4565 6078 7338 8886
1214 3008 4568 6169 7807 8948
1479 3285 4629 6173 7975 9052

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:10/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 637692
2nd Prize Rs.7000/- 27669
3rd Prize Rs.3500/-
15692 18359 22491 23769 41940
47405 51820 56482 59877 76638
4th Prize Rs.200/-
1093 1429 2091 2205 3708 5534 6097
8270 8322 8906
5th Prize Rs.100/-
1702 1741 2498 2518 2651 3950 4184
5630 5728 8124
6th Prize Rs.50/-
0220 1400 2765 4109 5200 6789 9061
0431 1402 2768 4140 5627 7019 9259
0542 1424 2867 4166 5701 7079 9262
0700 1427 2920 4226 5754 7180 9343
0715 1531 2947 4228 5832 7258 9364
0719 1616 3284 4280 5842 7617 9497
0853 1683 3337 4281 5851 7716 9548
0902 1784 3341 4425 5852 7767 9643
0959 2021 3434 4541 5972 7886 9766
0977 2291 3609 4596 6054 7977 9791
1117 2320 3654 4685 6139 8328
1144 2428 3813 4737 6207 8710
1230 2607 4030 5054 6284 8816
1261 2638 4047 5117 6424 8938
1301 2745 4102 5138 6702 8953

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 962129
2nd Prize Rs.7000/- 84425
3rd Prize Rs.3500/-
10062 13085 13662 24604 31824
33848 54752 60620 65360 74767
4th Prize Rs.200/-
0162 0367 0543 1100 1356 1369 2690
8868 9025 9241
5th Prize Rs.100/-
1189 1575 1871 2094 5468 5712 7130
8033 8779 9470
6th Prize Rs.50/-
0009 2105 3612 5049 5999 7692 8968
0066 2199 3660 5058 6022 7905 8996
0227 2271 3671 5272 6140 8003 9044
0388 2297 3692 5296 6312 8046 9063
0495 2359 3828 5330 6538 8080 9183
0613 2444 3952 5440 6548 8159 9226
0669 2461 3995 5453 6947 8166 9359
0743 2465 4007 5574 6962 8175 9532
0765 2549 4343 5638 7104 8188 9553
0980 3196 4466 5726 7208 8212 9669
1302 3328 4624 5735 7225 8305
1403 3374 4645 5787 7264 8494
1642 3459 4740 5883 7346 8693
2063 3479 4958 5896 7398 8742
2082 3595 4986 5981 7587 8899

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:10/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 929959
2nd Prize Rs.7000/- 42163
3rd Prize Rs.3500/-
18503 29281 31446 42597 53130
64172 64908 75639 86934 97718
4th Prize Rs.200/-
1036 1326 1811 3731 4444 6646 6864
7652 9170 9777
5th Prize Rs.100/-
0292 2083 2096 2784 4543 7070 7706
8116 9589 9978
6th Prize Rs.50/-
0086 1286 2475 3887 5448 7709 9079
0147 1355 2530 3913 5612 7787 9108
0162 1459 2634 4036 5658 7867 9231
0235 1475 2642 4101 5804 7992 9261
0445 1481 2847 4249 6052 8033 9277
0450 1495 2881 4366 6461 8205 9335
0475 1711 3015 4456 6755 8291 9560
0498 1877 3069 4513 6853 8296 9850
0530 2001 3106 4709 6875 8440 9975
0714 2074 3168 4718 6895 8454 9996
0856 2078 3264 4905 7062 8570
0877 2176 3497 5011 7438 8609
0979 2281 3737 5244 7498 8622
1008 2337 3757 5392 7606 8735
1054 2454 3818 5447 7653 8952

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 417903
2nd Prize Rs.7000/- 41410
3rd Prize Rs.3500/-
17414 28506 39859 41859 52963
63580 74446 85166 85812 96368
4th Prize Rs.200/-
0948 1017 2206 2795 4386 4626 6023
9051 9188 9856
5th Prize Rs.100/-
1056 2609 3003 3832 5603 6341 6525
6918 8550 9339
6th Prize Rs.50/-
0078 1169 2957 4022 5257 7443 9307
0094 1287 3046 4171 5267 7471 9318
0129 1343 3142 4296 5407 7540 9320
0143 1414 3156 4477 5634 7609 9418
0161 1481 3323 4478 5722 7811 9491
0166 1655 3393 4623 5946 7879 9522
0186 1716 3586 4640 6683 7962 9557
0267 1782 3712 4691 6861 8095 9643
0290 1914 3785 4802 6935 8180 9685
0335 1941 3789 4850 7068 8593 9747
0620 2483 3830 4886 7239 8864
0667 2552 3862 4952 7307 8974
0697 2690 3963 5027 7342 9137
0730 2927 3969 5060 7348 9186
0895 2952 4014 5067 7430 9284

# కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢ వేడుకలు


శనివారం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న పాలకమండలి చైర్మన్, ఇఒ తదితరులు

## పవిత్ర సారె, శాకముల సమర్పణకు భక్తులకు ఆహ్వానాలు

## జులై 1 నుండి 3వరకు శాకాంబరిగా కనకదుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, జూన్ 10, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఈ నెల 19 నుండి జులై 17వ తేదీవరకు ఆషాఢ మాసం సందర్భంగా జులై 1 నుండి 3 వరకు శాఖాంబరి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆ క్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, వైదిక కమిటీ, స్థానాచార్యులు, ఆలయ అధికారులు మరియు ఈవో'లు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ పాలక మండలి చైర్మన్, ఈవో'లు మాట్లాడుతూ శాఖాంబరి ఉత్సవాలకు రైతులు, దాతలు ముందుకు వచ్చి శాఖములను అందించవలసినదిగా పిలుపునిచ్చారు. అలాగే ఆషాడమాసం అమ్మవారికి పవ్రిత సారె సమర్పణలో పలు భక్త బృందాలు పాల్గొంటాయని, అదే క్రమంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల కమిటీవారు గత సంవత్సరానికి లాగానే జులై 2న బ్రాహ్మణవీధి జమ్మిదొడ్డి నుండి సుమారు 5000 మందితో ఊరేగింపుగా బయలుదేరి ఆలయానికి చేరుకొని బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు.

అలాగే ఉమ్మడి దేవాలయాల ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించవలసినదిగా కమిటీ వారు ఆహ్వానించిన మేరకు జులై 14న ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ చేయనున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మాట్లాడుతూ ఆషాడమాసం వారాహి నవరాత్రోత్సవ మాసంగా పిలువబడుతుందని, అమ్మవారు ఉగ్ర సరూపం కావున అమ్మవారికి ఇష్టపూర్వకమైన పసుపు కుంకుమ సారె, చలువ పదార్థమైన చలిమిడి సమర్పించుకోవాలని, పూర్వ దేవాసుర సంగ్రామం ఏర్పడి, అసురుల ఆగడాలు పెచ్చుమీరి భూమి మీద క్షయము ఏర్పడి, దేవతలు పోరు సల్పలేక అమ్మవారిని ప్రార్థించగా శాఖములే అంబరములుగా అలంకృతురాలై అమ్మవారు క్షయమును దరి రాకుండా కాపాడిందని, అమ్మవారికి శాకాంబరములు సమర్పించడం ద్వారా అక్షయ పాడి పంటలతో రైతులు, ప్రజలు సుఖశాంతులతో వర్ధిలుతారన్నారు.

జులై 1 శనివారం ఉదయం 8.30గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 2 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండప పూజ హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 3 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహా విద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాఖాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ, ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద శర్మ మరియు వైదిక సిబ్బది ఐవిఎస్ బద్రీనాద్ బాబు, యువిఎస్ మురళీధర శాస్త్రి, మార్తి యజ్ఞనారాయణ శర్మ, రఘునాద్ శర్మ'లు పాల్గొన్నారు. ఆలయ పర్య వేక్షణలో భాగంగా ఆలయ చైర్మన్ చెప్పులు, లగేజి స్టాండ్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణ రాగా, ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందచేశారు.

కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో పాటు పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు,


పోలవరం ప్రాజెక్టుకు వెళ్లకుండా దేవినేని ఉమాను అడ్డుకున్న పోలీసులు

# పోలవరం వెళ్తుండగా దేవినేని అరెస్టు

## పలువురు టిడిపి మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకున్న పోలీసులు

**పోలవరం, జూన్ 10, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో కొన్ని అవాంతరాలు జరిగాయనే నేపథ్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఆదేశాలు మేరకు ప్రాజెక్టు పరిశీలనకు బయలుదేరిన టిడిపి మాజీ జలవనరుల మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావున పోలీసులు అడ్డకుని అరెస్టు చేసి బుట్టాయిగూడెం స్టేషన్‌కు తరలించారు. శనివారం ఉదయం టిడిపి నాయుకులు వస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో పోలవరంలో కన్నాపురం అడ్డరోడ్డు వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేసి రాకపోకల సాగించే వాహనాలను తనిఖీచేశారు. కొవ్వూరు నుండి వస్తున్న మజీ మంత్రి కేఎస్ జవహర్‌ను గోపాలపురం మండలం సాగిపాడు వద్ద ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుని పోలవరం మండలం ప్రగడపల్లి వద్ద పీతల సుజాతను పోలీసులు అడ్డకున్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవినేని ద్విచక్ర వాహనంపై ఏజన్సీ ప్రాంతాలైన గుంజవరం మీదగా పోలవరం ప్రాజెక్టు వెళ్లడానికి ప్రయత్నించారు. అయితే పోలవరం ఏటిగట్లుపై డీఎస్పి, పోలీసులు ఉమాను వెళ్లకుండా అడ్డు కున్నారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో గైట్‌బండ్ కుంగిపోయిందని, ఎగువ కాపర్ డ్యాం నుండి సిపిజిలు ఏర్పాడామని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాలు మేరకు ప్రాజెక్టు పరిశీలనకు రావడం జగిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న అవకతవకల గురించి వైఫల్యాలు గురించి సమాధానం చెప్పే ధైర్యం లేక మఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి టిడిపి నాయుకులను అరెస్టులు చేయుంచారని అన్నారు. ఇసుక కుంభకోణం రెండు వేల కోట్లతో ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం వద్ద ఇసుక నింపే కార్యక్రమం చేపట్టారని, ఇసుకను ప్రాజెక్టు కు అతి సమీపంలో నుంచే తవ్వస్తున్నారని చెప్పారు. 81 కోట్లరూపాయలు గైట్‌బండ్ కుంగిపోయిందని దీని వల్ల వచ్చే వరదల్లో స్పిల్‌వే పై వరద నీరు ప్రభావం ఉంటుందన్నారు. డయా ఫ్రమ్ వాల్ పోయిందని 15 నెలలు పని జరపకుండా ఆపివేసి, 75 శాతం పనులు పూర్తి చేసి గిన్నిస్ బుక్ రికార్డు పొందిన నవయుగ ఏజన్సీని పంపేశారని చెప్పారు. అరెస్టు చేసిన దేవినేని ఉమను పోలవరం కన్వీనర్ బొరగం శ్రీను ని బుట్టాయి గూడెం పోలీస్ స్టేషన్‌కు, గన్ని వీరాంజనేయులు, ముప్పిడి వెంకటే శ్వరరావును గోపాలపురం పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

## వేసవిసెలవుల ముగింపుతో

# ఏడుకొండలు కిటకిట



**తిరుమల, జూన్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగింపుకు చేరుకోవడం... వారాంతం కావడంతో శనివారం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. రెండవ శని, ఆదివారాలు రావడంతో శనివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల లైన్లు నారాయణ గిరి వరకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. భక్తజనంతో నిజంగానే కలియుగ వైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. వైకుంఠం కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# టిడిపి ఆరిపోతున్న దీపం

## మంత్రి జోగి రమేష్



**విజయవాడ, జూన్10, ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి ఆరిపోతున్న దీపం లాంటిదని ఎపి గృహ నిర్మాణాభివృద్ధి శాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. అటువంటి పార్టీ అధ్యక్షుడిగా ఉన్న చంద్రబాబు అబద్ధాలతో ప్రజలను నమ్మించాలని చూస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర ్చలేదన్నారు. ఆయన మాటలను ప్రజలు ఎంత మాత్రం నమ్మే స్థితిలో లేరన్నారు. శనివారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంత్రి జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోల్లో ఇప్పటికి ఏ ఒక్క వాగ్దానాన్ని నేరవేర్చలేదన్నారు. 2014 నాటి టిడిపి ఎన్నికల ప్రణాళికలో సంవత్సరానికి 12 సిలిండర్లు ఇస్తానన్నారు. సబ్సిడీ కుడా ఇస్తానన్నారు. మరి ఎందుకు ఇవ్వలేదు? అన్నారు.

రూ.14,500 కోట్ల డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానన్నారు. చేయకుండా మహిళలను నిలువునా మోసం చేసారన్నారు. హైస్కూల్‌కు పిల్లలకు సైకిళ్ల ఇస్తానని మోసం చేసారన్నారు. నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేసారన్నారు. మొదటి సంతకం చేసిన బెల్టు షాపులుకూడా ఎత్తివేయలేదన్నారు. ఇంకా వాటిని వృద్ధి చేసారన్నారు. కనీసం మంచినీళ్లు కూడా ప్రజలకు ఇవ్వలేదన్నారు. ఇంటింటికి మద్యం సరఫరా చేసారని ఆరోపించారు. ఇప్పుడు పీ-4 అనే మంత్రం అందుకున్నారన్నారు. మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అన్నారు. పేదలను ధనవంతులను చేస్తానని చంద్రబాబు చెబుతున్నారన్నారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామంటే న్యాయస్థానాలకు వెళ్లిన వ్యక్తి ఇప్పుడు ధనవంతులను ఎలా చేస్తారని జోగి రమేష్ ప్రశ్నించారు. చంద్రబాబు ఏ వాగ్దానం చేసినా ప్రజలను తాత్కాలిక ప్రయోజనాలు చూపించి నమ్మించడానికే నన్నారు. ఆయన రైతుల రుణమాఫీ విషయంలోను మోసపూరితంగా వ్యవహరించారన్నారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును తాను అధికారంలో ఉంటే పూర్తి చేసేవాడినని గొప్పలు చెబుతున్నాడన్నారు. ఆయన హయంలో ప్రాజెక్టు నిర్మాణం మందుకు సాగలేదన్నారు. అడుగడుగున మోసపు మాటలతో జనాన్ని నమ్మించి భారీగా ప్రాజెక్టు నిధులు దోచుకున్నారన్నారు. చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణానికికన్నా భజనలు చేయించుకోవడానికి ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. చంద్రబాబు పోలవరాన్ని ఎటిఎం మాదిరిగా వాడుకున్నారని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. తమ ప్రభుత్వ హయంలో పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అదీ ప్రజల మీద జగన్‌కి ఉన్న ప్రేమ అన్నారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసి సిఎం జగనే ప్రారంభిస్తారని తెలిపారు. సిఎం జగన్ కృషిఫలితంగా ఇటీవల పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులను విడుదల చేసిందన్నారు. రూ.10వేల కోట్లుకుపైగా రెవెన్యూ లోటు నిధులను విడుదల చేసిందన్నారు. వచ్చే ఎన్నికలే చంద్రబాబుకు చివరి ఎన్నికలన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతోనే

# సంక్షోభంలో వ్యవసాయం

## ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య

## ఉరవకొండ నుండి మొదలైన రైతు గర్జన ప్రచార జాత


ఉరవకొండలో రైతు గర్జన ప్రచార జాత ప్రారంభ సభలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలవల్లే నేడు వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని దీని ఫలితంగానే దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు వ్యవసాయం గిట్టుబాటుకాక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య అన్నారు. తుంగభద్ర ఎగువ కాలువను ఆధునికీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు, మరొక సమాంతర కాలువ నిర్మాణం, అప్పర్ భద్ర నవలి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలు ఆపాలని, పంటనష్ట పరిహారం, గిట్టుబాటు ధరలు, పంట రుణాల మాఫీ ప్రకటించాలన్న డిమాండ్లతో సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేపట్టిన రైతు గర్జన ప్రచార జాతను అనంతపురం జిల్లా ఉరవకొండలో శనివారం ఉదయం ఆయనతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రైవేటు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య మాట్లాడుతూ 140 కోట్ల మంది ప్రజలకు అన్నం పెట్టే రైతులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, పంట రుణాలు, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ వివిధ కారణాలతో పంట నష్టపోతే పరిహారం అందించి ఆదుకోవడంలో విఫలమవుతున్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు అమలు చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం వాటిని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని ప్రకటించడం శోచనీయమన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి తమ పార్టీ అధికారంలోకివస్తే 3,500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. అనంతపురం జిల్లాలో వర్షాలకు పండ్ల తోటలను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయినా వారికి పరిహారం ఇవ్వలేదని వాపోయారు. తుంగభద్ర జలాశయం నుంచి కేటాయించిన నీరు రాకపోవడంతో రైతులకు నష్ట జరుగుతోందని, 54 టీఎంసీల నీటిని జల చౌర్యం చేశారని ఆరోపించిన రామచంద్రయ్య ఇప్పుడు అక్రమంగా అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మించడంవల్ల రాయలసీమతోపాటు బళ్లారి రైతులకు తీరని నష్టం కలిగించడానికి పూనుకొందన్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తీ అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుందని అయితే అక్రమ నిర్మాణాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతమాత్రం స్పందించడం లేదన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రచార జాత అనంతరం 21న కలెక్టరేట్ ముందు రైతు గర్జన సభ ఉంటుందని రైతులు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# సచివాలయాల వ్యవస్థ సిఎం మానస పుత్రిక

## ప్రజలకు సత్వర లబ్ధికి ప్రణాళికలు

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్, జూన్ 10 ప్రభాతవార్త:** ప్రజలకు సత్వర ప్రభుత్వ పథకాలను దళారులద్వారా కాకుండా సరాసరి సచివాలయాల ద్వారా, వాలంటీర్ల ద్వారా అందించాలనే మహోన్నత ఆశయంతోనూ, లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను రూపొందించి అమలు చేసారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో వైయస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**విన్నూత్న పథకాలతో ప్రజలకు అండ:**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనా బాధ్యతలను చేపట్టిన తరువాత దళారులు, నాయకుల మధ్యవర్తిత్వం లేకుండా ప్రభుత్వ పథకాలను సరసరి ప్రజలకు అందించేందుకు వ్యవస్థలను రూపొందించారన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకం సరాసరి ప్రజల ఇంటి వద్దకే చేర్చాలన్నది ఆయన లక్ష్యంగా వివరించారు. అంతేకాక నిరుపేదలకు ఇంటి వద్దకు వైద్యసదుపాయాలు అందించుటకు డాక్టర్ వైయస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటరలను ఏర్పాటు చేసారన్నారు. ఎవరికైనా ఏదైనా వైద్య సదుపాయం కావాల్సి వచ్చినపుడు వాహనాలను వెతుక్కొని ఆసుపత్రికి వెళ్ళె బదులు తమ ప్రాంతంలోనే అందుబాటులో ఉంచుటకు హెల్త్ క్లినిక్ సెంటర్లను ఏర్పాటు చేసారన్నారు. భారత దేశంలో ఏ నాయకునికి రాని ఆలోచనలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వచ్చిందన్నారు. ప్రతి గ్రామంలో జగనన్న పాలనకు ప్రత్యక్ష నిదర్శనం సచివాలయాల భవనాలు నిలువెత్తు నిదర్శనం అన్నారు.



## ప్రధాని మోడీ నాయకత్వంలో

# దేశం అభివృద్ధి

## బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**తిరుమల, జూన్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** భారత దేశం అన్ని విధాలా అభివృద్ధిలో ముందంజలో ఉందని, ప్రధాని మోదీ నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధిదిశగా అడుగులేస్తున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు ఉద్ఘాటించారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి వారిలో సంతోషం చూస్తున్నామన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో శనివారం జరిగిన బహిరంగ సభకు విచ్చేసిన జెపి నడ్డా, సోము వీర్రాజు, ఎంపి సిఎం రమేశ్, రాష్ట్రఇన్‌ఛార్జి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్ తదితరులు శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో బిజెపి నాయకులందరూ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేశంలో మళీకత బిజెపి అధికారం చేపడుతుందని, ఎపిలో బిజెపి బలమైన శక్తిగా ఎదిగేందుకు స్వామివారి ఆశీస్సులు కోరామని తెలిపారు.

# తిరుమలలో మహా మాయగాళ్లు!

## ట్యాక్సీలకు వైట్‌బోర్డుతో హల్‌చల్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సహజంగానే ట్యాక్సీలకు ఉండే ఎల్లోబోర్డుకు బాధలు తప్పవని సొంతవాహనాల్లా వైట్‌బోర్డుకే ప్రాధాన్యతనిస్తారు ప్రయాణీకులు. అయితే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో పోలీసులు విస్తుపోయేలా ఏకంగా ట్యాక్సీలకు వైట్‌బోర్డు(సొంత వాహనాలు)తగిలించుకుని ఎంచక్కా ప్రయాణీకులైన భక్తులను ఎక్కించుకుని తిరిగేస్తున్నారు. అటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ట్యాక్సీలుగానే చెల్లిస్తున్నా అలిపిరి టోల్‌గేట్‌లో వైట్‌బోర్డు క్రింద టోల్‌ఫీజు కట్టేసి తిరుమలకు వచ్చేస్తున్నారు. కొండపై ఇలా వైట్‌బోర్డులు తగిలించుకుని ప్రయాణీకులను ఎక్కించుకుని కొండంతా చుట్టేస్తుండటంతో ఏకంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేస్తున్నారు. రెండు రోజులు క్రిందట తిరుమల ట్రాఫిక్ పోలీసులకు అనుమానం రావడంతో ఉన్న ఫళంగా రాంభగీచా బస్టాండు, వరాహస్వామి అతిధిగృహాలు, ఆర్టీసిబస్టాండు ప్రాంతాల్లో పలు కార్లు, ఇన్నోవాలు తనిఖీ చేయడంతో ఈ రహస్యం వెలుగుచూసింది. దీంతో తిరుమల పోలీసులను మస్కాకొట్టేలా కొందరు ట్యాక్సీల డ్రైవర్లు వ్యవహారం తయారైందని గుర్తించారు. దీనిపై తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేయడంతో దుమారం రేపింది. సొంత వాహనాల ముసుగులో ట్యాక్సీలను నడుపుకుంటూ తిరుమలలో పోలీసులను మస్కాకొడుతున్న మహా మాయగాళ్ల వ్యవహారం సంచలనంగా మారింది. తిరుమలకు ప్రతిరోజూ దాదాపు ఐదువేల పైగా వాహనాలు యాత్రికులతో వస్తున్నాయి. ఇందులో తిరుపతి, తిరుమలకు చెందిన వాహనాలు మూడువేల వరకు ఉన్నాయి. వీటిల్లో సగానికి పైగా నాలుగుచక్రాల వాహనాలు ట్యాక్సీలు(పసుపురంగు బోర్డు)రెండువందల లోపు సొంత వాహనాలు (వైట్‌బోర్డువి)తిరుగుతున్నాయి. తిరుమలలో ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకు, యాత్రికులకు ఇబ్బంది లేకుండా సొంత వాహనాలను జిఎన్‌సి టోల్‌గేట్ నుంచి ఆర్టీసి బస్టాండు మీదుగా ఎస్ఎన్‌సి, ఎస్ఎంసి పద్మావతి విచారణ కార్యాలయం, శ్రీవారి ఆలయం వరకు అనుమతినిస్తారు. అదే ట్యాక్సీ వాహనాలకు కొంత నిబంధనలు ఉన్నాయి. రింగురోడ్డుమీదుగా వరాహస్వామి అతిధిగృహాలు, శ్రీవారిపాదాలు, రాంభగీచా బస్టాండు సమీపంలో వరకు అనుమతిఉంది. ఈ కారణంగా ట్యాక్సీలు తిరుమల నుంచి యాత్రికులను తిరుపతికి దించడం, తిరుమలలో కొన్ని చోట్లవరకే పరిమితం. గిట్టుబాటు రావడంలేదని ఏకంగా ట్యాక్సీ వాహనాలను వైట్‌బోర్డు వేసుకుని విచ్చలవిడిగా తిరిగేస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు మద్యంసేవించి డ్రైవర్లు వాహనాలను తిరుమలకు నడుపుతుండటం మరో సంచలనం. తరచూ జిఎన్‌సి టోల్‌గేట్‌లో ట్రాఫిక్ పోలీసులు బ్రీత్‌అనలైజర్‌తో తనిఖీలు మొదలుపెట్టారు.


నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

# నారా లోకేష్‌ను కలిసిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి

**బద్వేలు, జూన్ 10 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్‌కు చేరుకోవడంతో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి నారా లోకేష్‌కు సాదర స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా సన్మానించారు. బద్వేలు నియోజకవర్గంలో పాదయాత్ర ముగింపు అయిన వెంటనే నెల్లూరు జిల్లాలోకి అడుగుపెట్టగానే మొదటగా వచ్చేది ఉదయగిరి నియోజకవర్గం అయినందున ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నారా లోకేష్‌తో కలిసి సంభాషణ కలిపారు. ఇక రెండు, మూడు రోజులలోనే ఉదయగిరి నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా నారా లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ముందుగా లోకేష్‌తో కలిసి మాట్లాడి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రావడంతో నెల్లూరు జిల్లా రాజకీయాలలో ప్రకంపనలు మొదలయ్యాయి. బద్వేలు నియోజకవర్గంలో కూడానాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం వలన లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేయడమే కాకుండా నెల్లూరు జిల్లాలోకి స్వాగతం పలికేందుకు వచ్చినట్లు తెలిసింది.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంకోసం, మార్కెట్లో కొనుగోలు సమయంలో జరిగేదోపిడీని అరికట్టేందుకు తప్పనిసరి ధరకు హామీఇచ్చేందుకు ప్రభుత్వం కనీసమద్దతు ధర విధానాన్ని అనుసరిస్తోంది.దేశంలోని రైతులందరికీ వారు పండించే పంటలకు కనీసమద్దతు ధరను కేంద్రప్రభుత్వం ప్రకటిస్తుంది.తద్వారా రైతులకు భరోసా కల్పించడంతోపాటు, దేశానికి ఆహార లోటు నుండి మిగులు వైపు నడిపించడంలో కనీస మద్దతు ధర కీలకంగా పనిచేసింది.గతంలో పంటల సాగుగిట్టుబాటుకాదన్న కారణంతో వరి,గోధుమ వంటి పంటలు పండించేందుకు రైతులు వెనుకాడేవారు.వీటిని పండించాలంటే నీటి వసతితో పాటు, అధిక శ్రమ కూడా అవసరం. కాబట్టి రైతులను ధాన్యం సాగు వైపు మళ్లించేందుకు ప్రోత్సాహం కింద కనీస మద్దతు ధర పద్ధతిని ప్రవేశాట్టారు. 1966-67 ఆర్థిక సంవత్సరంలో మొట్టమొదటిసారి కేంద్రప్రభుత్వం కనీసమద్దతు ధరను ప్రకటించింది.గోధుమ పంటకు క్వింటాలుకు 54 రూపాయల చొప్పున కనీస మద్దతు ధరప్రకటించి ఈ విధానానికి శ్రీకారంచుట్టింది. తుపరి వరి, ఇతర పంటలకు కూడా క్రమేపీ కనీస మద్దతుధర పరిధిలోకి కేంద్రంతీసుకొచ్చింది. ఈ విధానం సత్ ఫలితాలను ఇవ్వడంతో ప్రస్తుతం మన దేశం గోధుమ, వరి ధాన్యంతో పాటు,వివిధ పంటల్లో స్వయంసమృద్ధి సాధించడంతో పాటు, ఎగుమతులు కూడా చేస్తోంది. సాధారణంగా ప్రతీ ఏటాఖరీఫ్,రబీ రెండుపంట కాలాలకు కేంద్రప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటిస్తోంది. ప్రస్తుతం కనీస మద్దతు ధర పరిధిలో 23పంటలు ఈ జాబితాలోఉన్నాయి. వాటిలో వరి,గోధుమ,సజ్జలు,మొక్కజొన్న,బార్లీ, రాగి, జొన్న,కందులు,శనగలు, మినుములు, పెసలు,పొద్దు తిరుగుడు,వేరుశెనగ, మొక్కజొన్న,ఆవాలు వంటివి ఉన్నాయి.వీటితోపాటు, వాణిజ్యపంటలైన పత్తి,జనపనార,చెరుకు,మిర్చి, ఎండుకొబ్బరి వంటివిఉన్నాయి. శ్రామికశక్తిసహా అనేకసూత్రాలు,నిపుణుల కమిటీ ఆధారంగా కేంద్రం కనీస మద్దతు ధరను ప్రకటస్తుంది.

# రైతుకు మద్దతు ధర కలిసొచ్చేనా?

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు ఎప్పుడూ నిరాశే ఎదురవుతోంది. కేంద్ర, రాష్ట్రాల వైఖరితో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు వ్యవసాయ పంటల నిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితినెలకొంది. యేటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. మద్దతు ధరలపై డాక్టర్ స్వామినాధన్ కమిటీ నివేదికను పట్టించుకోవడం లేదు. కేంద్ర ధరల నిర్ణయాక కమిటీ ఆధ్వర్యంలో 50 శాతానికి పైగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నట్లు చెబుతున్నా తక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులకు తోడు ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణంగా తగ్గిన దిగుబడులకు తోడు, గిట్టుబాటు కాని మద్దతు ధరలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనికి తగినట్లుగా మద్దతు ధర గిట్టుబాని కాని పరిస్థితుల్లో రాష్ట్రాలు తమవంతు అదనపు సాయం అందించేందుకు ముందుకు రావడం లేదు. దీంతో కనీస గిట్టుబాటు ధర దక్కక ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. ఉత్పాదక ఖర్చులు బారెడుంటే, రాబడి మూరెడుగా ఉంటోంది. మద్దతు ధరలను నిర్ణయించే ముందు తక్కువ పెట్టుబడి ఉన్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడంతో ఎక్కువ పెట్టుబడి ఉన్న రాష్ట్రాల్లో రైతులకు ఇవి గిట్టుబాటు కావడం లేదు. కేంద్రం మద్దతు ధరలు ప్రకటించే ముందు ఉత్తరాది రాష్ట్రాల్లో పండించే పంటలకు, దక్షిణాది రాష్ట్రాల్లో పండించే పంటలకు చాలా తేడా ఉంటుంది. వ్యవసాయ ఖర్చులు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా ఉంటాయి. రాష్ట్రాల వారీగా సాగు ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా మద్దతు ధరను నిర్ణయించడంతో దక్షిణాది రాష్ట్రాల్లోని రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఈ మేరకు ఇటీవల సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన ఖరీఫ్ పంటలకు సంబంధించి కనీస మద్దతు ధరలు చూస్తే రైతులకు మిగిలేది ఏమిటనేది ప్రశ్నార్థకమే అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో రైతులు పండించే పంటలకు మద్దతు అంతంత మాత్రమే. దీంతో రైతులకు మిగిలేది కష్టం, నష్టం అనేది స్పష్టమవుతోంది. రైతులు పంటల సాగు కోసం పెడుతున్న పెట్టుబడి ఖర్చులపై రాష్ట్ర వ్యయ, ధరల కమిషన్ (సీఏసీపీ)కి పంపింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో క్వింటా వరి సాధారణ రకం ధాన్యానికి అయితే 3,300 రూపాయలు, ఏ గ్రేడ్ ధాన్యం పండించాలంటే 3,400 రూపాయలు, పత్తికి 11 వేల రూపాయలు, మొక్కజొన్నకు 2 వేల రూపాయలు, సోయా పంటకు 4,500 రూపాయలు రైతులు




గత ఏడాది పెట్టుబడి పెట్టారు. దీనికి తోడు విత్తనాలు, యంత్రాలు, డీజిల్, కూలీలు ఇతరత్రా అన్ని రకాల ఖర్చులు కలుపుకొంటే ఈ ఏడాది ఇంకా పెరుగుతాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోకుండా పెట్టుబడి ఖర్చులో కనీసం మూడొంతులైనా లేకుండా కొత్త మద్దతు ధరలు (2023-24) నిర్ణయించడం రైతులకు ఏ మాత్రం గిట్టుబాటు కాని పరిస్థితి. క్వింటాలుకు వరి ధాన్యం పండించాలంటే 3,300 రూపాయలు ఖర్చు అవుతుంటే, అంతకంటే 1,117 రూపాయలు తగ్గించి 2,183 రూపాయలు మాత్రమే మద్దతు ధర ఇస్తే రైతులకు నష్టం రావడం తప్పని సరి. వరి సాధారణ రకానికి కనీస మద్దతు ధర 2022-23 సంవత్సరంలో క్వింటాలుకు 2,040 రూపాయలు ఉండేది. తాజాగా ఇప్పుడు దానికి 143 రూపాయలు పెంచిది. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇప్పటి వరకూ 2,060 రూపాయలు ఉండగా దానికి 143 రూపాయలు పెంచి తాజాగా 2,203 రూపాయలకు పెంచింది. ఇక పత్తి పంట పరిస్థితి చూస్తే దీన్ని సాగు చేయాలంటే రైతులకు క్వింటాలుకు 11 వేల రూపాయలు ఖర్చవుతుంది. అయితే అంతకన్నా 3,980 రూపాయలు తగ్గించి కొత్త మద్దతు ధర ప్రకటించింది. ఇలా వివిధ పంటలకు మద్దతు ధర రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం కనిపించడం లేదు. వీటిని బట్టి చూస్తే పత్తి పంట సాగు చేయడానికి రైతులు పెట్టుబడి ఖర్చును జాతీయ స్థాయిలో సగటు లెక్కగట్టి దానిపై 50శాతం కలిపి ఇస్తున్నామని కేంద్రంచెబుతున్నా క్షేత్ర స్థాయిలో రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం కనిపించడం లేదు. అలాగే హైబ్రీడ్ జొన్నలు క్వింటాలుకు 2,970 రూపాయల నుండి 210 రూపాయలు పెంచి 3,180 రూపాయలు, రాగులుకు 3,578 రూపాయలకు 268 రూపాయలు పెంచి 3,846 రూపాయలకు, వేరుశెనగకు 527 రూపాయలు పెంచి 6,377 రూపాయలు చేసింది. అంతకుముందు ఇది 5,850 రూపాయలుగా ఉండేది. బార్లీ ధరను 100 రూపాయలు పెంచడంతో క్వింటాలు ధర 1,735 రూపాయలు పెరిగింది. శనగలు కనీస మద్దతు ధరను 5,230 రూపాయల నుండి 5,335 రూపాయలకు, మైసూరు పప్పు పంట మద్దతు ధరను 500 రూపాయలు పెంచడంతో క్వింటాల్ ధర 6,000 రూపాయలు, ఆవాల కనీస మద్దతు ధరను 5,050 రూపాయల నుండి 5,450 రూపాయలకు పెంచింది. గోధుమలకు కనీస మద్దతు ధరను 110 రూపాయలు పెంచడంతో క్వింటాలు ధర 2,125 రూపాయలకు చేరింది. కుసుమ పంట మద్దత ధరపై 209 రూపాయలు పెంచింది. దీంతో క్వింటాలు ధర 5,650 రూపాయలకు పెరిగింది. ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం అధికంగా రైతుకు గిట్టుబాటు కలిగేలా కనీస మద్దతు ధరను లెక్కించినట్లు కేంద్రం చెబుతోంది. సజ్జలు, కందులు, మినుములు, సన్‌ఫ్లవర్ గింజలు, సోయా బీన్స్,వేరుశెనగ పంటలకు కనీస మద్దతుధర ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం కన్నా ఎక్కువ లాభం వచ్చేలా ధరలు నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. పెరిగిన ధరల ప్రకారం ఉత్పత్తి వ్యయంపై సజ్జలు85శాతం, కందులు 60 శాతం, మినుములు 59 శాతం, సన్‌ఫ్లవర్ గింజలు 56శాతం, సోయాబీన్స్ 53 శాతం, వేరుశెనగ 51 శాతం మేర కనీస మద్దతు ధర నిర్ణయించినట్లు కేంద్రం తెలిపింది.దేశీయ అవసరాలకు సరిపడినంత నూనె గింజలు, పప్పు దినుసుల ఉత్పత్తి లేకపోవడంతో దిగుమతులపై కూడా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు వరి, గోధుమ వంటి పంటల విషయంలో అవసరాన్ని మించి దిగుబడివస్తోంది. అన్ని రకాల పంటలను దేశ అవసరాలకుసరిపడా దేశీయంగానే ఉత్పత్తి చేయాలని కేంద్రం భావిస్తోంది. ఆ మేరకు పప్పు దినుసులు, నూనె గింజల కనీస మద్దతు ధరలను పెంచడం ద్వారా రైతులను ఈ పంటల సాగు దిశగా ప్రోత్సహించవచ్చని ఆలోచన చేస్తోంది. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రాష్ట్రంలో గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళనాడు, మహా రాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల నుండి 700 రూపాయల వరకూ భరిస్తూ రైతులకు నష్టంలేకుండా సహాయం చేస్తున్నాయి. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం రెండు ప్రభుత్వాలు అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని చేయకుండా చోద్యం చూస్తున్నాయి. దీంతో పెట్టుబడులు కూడా రాక చేసిన అప్పులు తీర్చలేకపోతున్నారు. ●

---

కర్ణాటక

# ఉనికి పాట్లు!

**ఎ.వి.వి ప్రసాద్**

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు, బిజెపి ఓటమి వచ్చే లోక్‌సభ ఎన్నికలకు కొత్త సమీకరణాలను సృష్టించనున్నాయా? అవుననే సమాధానమే వినిపిస్తోంది. కాంగ్రెస్ సాధించినఅఖండ విజయం బిజెపి, జెడిఎస్‌లను ఉలిక్కిపడేలా చేసిది. ముఖ్యంగా కింగ్ అవుదామనుకొన్న జెడిఎస్ కింగ్ మేకర్ కూడా కాలేకపోయింది. ఈ పరాభవం నుంచి మేల్కొనకపోతే, రానున్న సాధారణ ఎన్నికల్లో మరిన్ని మెట్లుదిగవలసి వస్తుంది. దేవెగౌడ, కుమారస్వామి నాయకత్వంలోని గతంలో చక్రం తప్పిన పార్టీయే అయినా, అతిగా పెరిగిన అతిశయం జెడిఎస్‌ను గట్టి దెబ్బ కొట్టినట్లుగా కనిపిస్తుంది. మేలో జరిగిన కన్నడ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ప్రధాని దేవెగౌడ ఒక ప్రకటన చేస్తూ ఇక తాము కింగ్‌మేకర్లం కాదనీ, కింగ్‌లు అవుతామనీ చాలా ధీమాగా అన్నారు. అయితే ఎన్నికల ఫలితాలు ఆయన ఆశలపై నీళ్లుచల్లాయి. మళ్లీ సిఎం కావాలనుకున్న కుమారస్వామి ఆశలు ఆవిరైపోయాయి. ఆయన సిఎం కాలేకపోవడమే కాదు, ఆ పార్టీ గతంలో తెచ్చుకొన్న సీట్లను కూడా కోల్పోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే జీవచ్ఛవంలా నిలబడింది. ఇదే సరళి కొనసాగితే కొద్దినెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆ పార్టీ రెండో చెంపను కూడా పగులగొడతాయి. అందుకే ఎవరితో చేతులు కలిపి ఉనికిని కాపాడుకోవాలా! అని ఆలోచిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దేవెగౌడ, కుమారస్వామి గత నెలరోజులుగా చేస్తున్న ప్రకటనల తీరుచూస్తే, వారు బిజెపికి దగ్గరవుతున్నట్లే అనిపిస్తుంది.బిజెపికి కావలసింది కూడా అదే. కాంగ్రెస్‌ను ఈసారి దెబ్బతీయాలంటే మరోప్రాంతీయ శక్తితో చేతులు కలపవలసిన అవసరాన్ని గ్రహించింది. అందుకే కావొచ్చు. సందర్భం వచ్చినపుడల్లా ప్రధాని మోడీ కూడా మాజీ ప్రధాని దేవెగౌడను ఏదో విధంగా ప్రశంసించడం కనిపిస్తోంది. అయితే బిజెపితో జెడిఎస్ చేతులు కలిపితే బిజెపికి ప్రయోజనం ఎంత? జెడిఎస్‌కు కలిగే లాభమెంత? అన్నది పరిశీలించవలసి ఉంది. బిజెపికి వ్యతిరేకంగా, దేశవ్యాప్తంగా ఒక ప్రతిపక్ష కూటమి ఏర్పాటు చేయడానికి ఇప్పటికే ప్రయత్నాలు గట్టిగా జరుగుతున్నాయి. నితీష్‌కుమార్ కాలికి బలపం కట్టుకొని అన్ని రాష్ట్రాలు తిరుగుతూ బిజెపికి వ్యతిరేకం గా ఎందరు ముందుకువస్తారో ప్రయత్నిస్తున్నారు. ఇటు కెసిఆర్ కూడా మరోవైపునుంచి అటువంటి ప్రయత్నాలే చేస్తున్నారు. వారిద్దరు వేర్వేరుగా చేస్తున్న ఈ ప్రయత్నాలలో కుమారస్వామి తొలుత కెసిఆర్ వైపు మొగ్గు చూపినా, గతనెల ఎన్నికల తర్వాత నుంచి ఆయన వైఖరిలో చాలా మార్పు కనిపిస్తోంది. విపక్ష కూటమి ఏర్పాటు కంటె, బిజెపికి చేరువకావడమే మంచి దనే అభిప్రాయం తండ్రి, కొడుకులిద్దరిలోను స్పష్టంగా కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా కొన్ని సీట్లు సాధించకపోతే కేడర్ దూరమయ్యే ప్రమాదం ఉన్నది గనుక, బలమైన పార్టీతో చేతులు కలపడమే మంచిదనేఅభిప్రాయం వారిలోకనిపిస్తోంది. బిజెపితోపొత్తు కుదుర్చుకొంటే కనీసం 3,4 ఎంపీ సీట్లయినా వచ్చే అవకాశం ఉన్నదిగనుక అదే మేలని భావించి విపక్షకూటమి యత్నాలకు దూరంగా ఉంటున్నారు.2019 ఎన్నికల్లో జెడిఎస్ ఒక్క ఎంపి సీటును మాత్రమే గెలుచుకొంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 37అసెంబ్లీ సీట్లు గెలుచుకొని కర్ణాటకలో బలమైన రాజకీయ శక్తిగా నిలబడింది. ఆ ఎన్నికల్లో జెడిఎస్‌కు 18శాతంపైగా ఓట్లు లభించడం గమనించవలసిన విషయం.కానీ గతనెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గట్టిదెబ్బనే తినవలసి వచ్చింది. అసెంబ్లీసీట్లు 18కి పడిపోయాయి. ఓట్ల శాతం కూడా 13కు తగ్గిపోతుంది. అందుకు చాలా కారణాలే కనిపిస్తాయి. 1999 ఎన్నికల్లో జెడియు నుంచి విడిపోయి జెడిఎస్‌గా అవతరించిన ఆ పార్టీ అతి తక్కువ స్థానాలను గెలుచుకున్నది కూడా ఈ ఎన్నికల్లోనే. 2004లో 58స్థానాలను గెలిచి, బిజెపితో కలిపి అధికారంలోకి వచ్చిన జెడిఎస్ అప్పటినుంచి కింగ్‌మేకర్ పాత్రనే పోషిస్తోంది. 2008లో 28, 2013లో 40, 2018లో 38సీట్లను గెలుచుకొని ఒక ప్రబలమైన రాజకీయ శక్తి గానే నిలబడింది. గత ఐదు ఎన్నికల్లోరెండుసార్లు ప్రభుత్వ ఏర్పాటులో చక్రంతిప్పిన పార్టీగా కింగ్‌మేకర్ అనిపించుకొంది.ఈసారి కూడా తనకు సీట్లు అధికంగానే వస్తాయనీ,ఫలితాల తర్వాత కాంగ్రెస్, బిజెపిలలో ఎవరికైనా తనమద్దతు అవసరం కావొచ్చనీ భావించింది.కానీ కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీరావడం, తనకు అతి తక్కువసీట్లు రావడంతో జెడిఎస్ డీలాపడిపోయింది.అందుకే లోక్‌సభ ఎన్నికలకైనా బిజెపితో చేతులు కలిపి ఒనాలుగు సీట్లు సంపాదించాలనే ఆలోచన చేస్తోంది. గతవారం జరిగిన ఒడిశా రైలు దుర్ఘటన అనంతరం అన్నివిపక్షాలు రైల్వేమంత్రి అశ్విన్ రాజీనామాను డిమాండ్ చేస్తే,ఆయన చాలాబాగా పనిచేస్తున్నారంటూ దేవెగౌడ, కుమారస్వామి కితాబునిచ్చారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవాన్ని ఇతర విపక్షాలు బహిష్కరించగా దేవెగౌడమాత్రం స్వయంగాహాజరయ్యారు.బలమైన ప్రభావంచూపినా, చూపకపోయినా దేవెగౌడ తీసుకొనేనిర్ణయం మాత్రం సంచలనమే కలిగిస్తుంది.ఆయన తాజావైఖరిఅందుకే అందరిలో అనుమానాలు కలిగిస్తోంది.కర్ణాటకలో చాలా బలమైన వర్గమైన వొక్కళిగల్లో జెడిఎస్‌కు ఇంకా మద్దతు బాగానే ఉన్నదిగనుక బిజెపి కూడా ఆపార్టీ పొత్తును కాదనకపోవచ్చు. గతంలో రెండుపార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనుభవం కూడా ఉంది. ఒకవేళ రెండుపార్టీల మధ్యపొత్తు ఏర్పడితే దానివల్ల బిజెపి కంటె జెడిఎస్‌కే ఎక్కువలాభం చేకూరుతుంది. దేవెగౌడ, కుమారస్వామి నుండి బిజెపికి ప్రతిపాదన వెళ్లిందనీ,వారి నుండి సమాధానం లభించవలసిఉన్నదనీ వినిపిస్తోంది.అదే జరిగితే జెడిఎస్‌తోకలిసి బిజెపి కొత్తవ్యూహం రూపొందించవచ్చు. ముందు ముందు సమీకరణాలు ఎలా మారుతాయో చూడాలి. ●



దేవెగౌడ

---

బ్రిటన్

# నైతిక విలువలకే పట్టం

**గన్ని మోహన్**

బ్రిటన్ కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడిగా ప్రధానిగా ఏడాదికంటే తక్కువ కాలమే పనిచేసి రాజీనామా చేసిన బోరిస్‌జాన్సన్ ఇపుడు ఎంపిగా కూడా రాజీనామా చేసారు. పాలనాపగ్గాలు చేపట్టినప్పటి నుంచి సవాళ్లు, సమస్యలతో ఎదురీదిన బోరిస్ తన కేబినెట్ లోని ఆర్థికమంత్రి ఇతర మంత్రులతో అభిప్రాయభేదాలు రావడం ఆయనకు తీవ్రస్థాయి ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇపుడు ప్రధానిగా తాను పనిచేసిన కాలంలో పార్టీగేట్ కుంభకోణం అంటూ ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తాయి. బ్రెగ్జిట్ అనంతర సమస్యలతోపాటు ప్రధానిగా యన ఉన్న కాలంలోనే కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారని, లాక్‌డౌన్ నిబంధనలు బేఖాతరుచేసి ఆయన నివాసం 10 డౌనింగ్‌స్ట్రీట్‌లో ఆయన సన్నిహితులకు పార్టీలు ఇచ్చారన్న దుమారం రేగింది. దీనితో తాను నిబంధనలు ఉల్లంఘించలేదని పార్లమెంటును సైతం తప్పుదారి పట్టించారని, ఆయన పార్టీతోపాటు ఎంపిలు కేబినెట్ సహచరుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. అంతటితో ఆగలేదు. ఈ ఆరోపణలు, కుంభకోణాలతోనే ఆయన కన్సర్వేటివ్ పార్టీప్రధానిగా పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చింది. అలాగే ఆర్థిక వ్యవస్థలో పన్నుల విధింపుపరంగా కూడా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. కొవిడ్ ప్యాకేజి అమలుపైనా ఆనాటి ఆర్థికమంత్రి రిషిసునక్‌తో బోరిస్‌కు విభేదాలు పొడసూపాయి. దీనితో అటు పార్టీపరంగాను ఇటు ప్రజల్లోను బోరిస్‌పై వ్యతిరేకత పెరిగింది. ప్రధానిగా రాజీనామా చేసిన బోరిస్ ఇపుడు ఏకంగా తన ఎంపి పదవికి సైతం రాజీనామా చేయాల్సి వచ్చింది. బ్రిటన్ పార్లమెంటు సభా హక్కుల కమిటీ ఆయనకు నోటీసు జారీచేసి సంజాయిషీ కోరింది. దీనిపై మనస్తాపానికి గురయిన బోరిస్ జాన్సన్ ముందస్తుగానే గౌరవప్రదంగా తప్పుకోవడం మంచిదని భావించి తక్షణమే అమలుకు వచ్చేవిధంగా రాజీనామా చేసారు. కేవలం అతికొద్ది మంది చేసిన కుట్రల కారణంగానే తాను వైదొలగాల్సి వస్తోందని, అందుకు తానేమీ బాధపడటంలేదని, తనదారిలో తాను వెళతానని చెప్పుకొచ్చారు. అయితే హక్కుల కమిటీ ఛైర్‌పర్సన్, సభ్యులు సైతం ఏకపక్షంగా సాక్ష్యాధారాలను పరిశీలించకుండానే పక్షపాతంతో తనపై వ్యాఖ్యలు చేయడం బాధించిందని బోరిస్ పేర్కొంటూ ఆయన రాజీనామా చేయడం బ్రిటన్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అలాగే ఈ హౌస్‌కమిటీ ఒక కంగారూ కోర్టు తరహాలోనే వ్యవహరించిందని కూడా విమర్శలు చేసారు. ఉక్స్‌బ్రిడ్స్ అండ్ సౌత్ రూయిస్లిప్ స్థానం నుంచి ఎన్నికైన బోరిస్‌జాన్సన్ 2015 నుంచి ఆ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2010లో ఏర్పాటైన ఈ నియోజక వర్గం నుంచి జాన్సన్ గత ఎన్నికల్లో అతి తక్కువ మెజార్టీ అంటే 5034 ఓట్లతోనే గెలిచారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో కూడా జాన్సన్ అదే స్థానం నుంచి ఎన్నికయ్యారు. 7210 ఓట్లతో ఈసారి గెలిచారు. కాగా ఆరోపణల నేపథ్యంలో ఇపుడు రాజీనామా చేయడంతో ఉక్స్‌బ్రిడ్స్ సౌత్ రూయిస్లిప్ స్థానానికి అనివార్యంగా ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. 58 ఏళ్ల జనాకర్షక నాయకుడిగా ఎంపి ఎన్నికల్లో గెలిచిన బోరిస్ ప్రధాని అయినప్పటి నుంచి విపక్ష లేబర్‌పార్టీ నుంచే కాకుండా సొంత పార్టీ నుంచే విమర్శలు ఎదుర్కొన్నారు. జాన్సన్ పార్టీ 2019లో నిర్వహించిన ఎన్నికల్లో గ్రేట్ బ్రెగ్జిట్ కొనసాగిస్తాం అన్న హామీతోనే 80 సీట్ల ఆధిక్యంతో అధికారంలోకి వచ్చింది. యూరోపియన్ యూనియన్ పార్లమెంటులో విడాకులు తీసుకున్న తర్వాత నుంచి రాజకీయంగా బ్రిటన్ అస్థిరంగానే ఉందని చెప్పాలి. సొంత ఆర్థికవ్యవస్థ, సొంత విధానాలు, సొంత వాణిజ్య దౌత్యబంధాలు ఏర్పాటు చేసుకోవడంలోనే నిమగ్నం అయింది. వర్సిటీ స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవరుచుకున్న అలెగ్జాండర్ బోరిస్ డి పెఫెల్ జాన్సన్ ఎటన్ కళాశాల తర్వాత ఆక్స్‌ఫర్డ్ వర్సిటీల్లో చదివి విద్యార్థి నేతగా కూడా కొనసాగారు. తర్వాత నుంచి టైమ్స్ పత్రికలో చేరి అక్కడ యాజమాన్య ఆగ్రహానికి గురయ్యారు. టైమ్స్ నుంచి వైదొలిగి టెలిగ్రాఫ్ పత్రికకు బ్రస్సెల్స్ ప్రతినిధిగా కూడా పనిచేసిన బోరిస్ అక్కడి నుంచి 1990లో యూరో సానుకూల వాదం బలపడుతున్న రోజుల్లోనే ఆయన కన్సర్వేటివ్ పార్టీ వైపు ఆసక్తి చూపించారు. అంతేకాకుండా బ్రిటన్ సార్వభౌమత్వానికి మచ్చతెచ్చే విధంగా యూరోపియన్ యూనియన్ ఫెడరల్ మెగా దేశంగా ప్లాన్‌చేస్తోందని తెలిసి కొంత వ్యతిరేకించారు. అనైతిక వైవాహిక బంధాలున్నాయన్న ఆరోపణలపై 2004లోనే ఎంపిగా ఎన్నికయిన బోరిస్‌ను ఆనాటి మైఖేల్ హోవార్డ్ తన షాడో కేబినెట్ నుంచి తొలగించారు. 2008నుంచి 2016వరకూ లండన్ మేయర్‌గా పనిచేసిన బోరిస్ జాన్సన్ యూరోపియన్ యూనియన్ సానుకూల నేతగా కొనసాగారు. అటు పిమ్మట బ్రిటన్‌లో నిర్వహించిన బ్రెగ్జిట్ రిఫరెండంలో సానుకూల మెజార్టీ ఎక్కువ రావడంతో అనివార్యంగా బ్రిటన్ యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలగాల్సి వచ్చింది. బ్రెగ్జిట్ వ్యవహారంతోనే అప్పటికి ఇద్దరు ప్రధానులు మారారు. డేవిడ్ కేమరూన్, ఆ తర్వాత థెరిస్సామే తర్వాత బ్రెగ్జిట్ తీర్మానం నెగ్గిస్తామన్న పట్టుదలతో బోరిస్ జాన్సన్ మూడో వ్యక్తిగా వచ్చారు. అయినా కూడా ఏడాది కంటే తక్కువ కాలంలోనే పార్టీగేట్ కుంభకోణం, ఇతరత్రా ఆరో పణలతో ఆయన పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. ఇపుడు పార్లమెంటు సభాహక్కుల కమిటీ ఏకంగా ఆయనపై విచారణ చేసేందుకు నోటీసులు జారీ చేయడంతో బోరిస్ ఎంపి పదవికి సైతం రాజీనామా చేయకతప్పలేదు. అప్రతిహతంగా ఎన్నికవుతూ వచ్చిన బోరిస్ ఇపుడు భవిష్యత్తు రాజకీయ వ్యూహం ఏమిటన్నది కన్సర్వేటివ్ లకు సైతం అంతుబట్టకుండా ఉంది. ●



బోరిస్ జాన్సన్


---

# జీవో 111 ఎత్తివేత ఎవరికి లాభం?



మన్నారం నాగరాజు

హైదరాబాద్ మహానగరం శివారు ప్రాంతాల్లో ఉన్న వందేళ్లనాటి రెండు పెద్ద చెరువులకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత కీలకమైన చర్య తీసుకోవడం సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆ పెద్ద చెరువుల చుట్టూ 10 కిలోమీటర్ల దూరంలో నిర్మాణాలను నియంత్రించే జీవో 111ను వెనక్కు తీసుకుంటామని గతంలో ఆయన అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో గండిపేటగా పిలిచే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువుల భవిష్యత్తు ఎలా మారబోతోంది? ఇక హైదరాబాదీలకు వాటి నీళ్లు అక్కర్లేదా? అన్న అంశంపై ప్రస్తుతం అందరి మెదళ్లని తొలచివేస్తున్న ప్రశ్నలు. ఆ విషయాలపై స్పష్టత రావాలంటే మనకు అసలు ఆ చెరువులు ఎందుకు అక్కడ నిర్మించాల్సి వచ్చిందో తెలుసుకోవాల్సిన అవసరం మనందరిపైన ఎంతగానో ఉన్నది. వాస్తవానికి జంట జలాశయాలుగా హైదరాబాదీలు పిలిచే ఈ రెండూమానవ నిర్మితాలే.1908 మూసీ వరదల తరువాత నిజాం రాజు అప్పటి ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి, మూసీ నదిపై సమగ్ర నీటి పారుదల వ్యవస్థను ఏర్పాటుచేశారు. అందులో భాగంగా ఈ జలాశయాలు నిర్మించి వరద నీటిని నిల్వ చేస్తూనే, హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే ఏర్పాటు చేశారు. దాదాపు వందేళ్ల నుంచి ఈ జలాశయాలు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీరుస్తూ వచ్చాయి. అయితే అసలు జీవో 111 ఎలా వచ్చింది? నిజానికి జీవో 111 ప్రభుత్వ సొంత ఆలోచన కాదు. దాని వెనుక ఒక కథ కూడా ఉంది. పరిశ్రమల ఏర్పాటుపై సరైన నిబంధనలు లేని, అమలు కాని రోజుల్లో 1990ల మధ్యలో ఇది జరిగింది. సురానా ఇండస్ట్రీస్ అనే సంస్థ హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) నుంచి కాస్ట్రాయిల్ కాంప్లెక్స్ అనే టెక్నాలజీని తీసుకుని దాని తయారీ పరిశ్రమను గండికోట దగ్గర ఏర్పాటు చేసింది. అక్కడ వారి సొంత స్థలం ఉండడంతో ఫ్యాక్టరీ కట్టారు. కానీ అది రసాయన పరిశ్రమ కావడంతో హైదరాబాద్‌కు తాగునీరిచ్చే గండిపేట దగ్గర రసాయన పరిశ్రమ నిర్మించకూడదంటూ ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ ఎంవి నాయుడు హైకోర్టుకు వెళ్లారు. కానీ హైకోర్టు తీర్పు పరిశ్రమకు అనుకూలంగా వచ్చింది. దీంతో వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. 'ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్' వాదనను సుప్రీంకోర్టు అంగీకరించింది. జంట జలాశయాల చుట్టూ నిర్మాణాలపై కఠిన ఆంక్షలు పెట్టాలని ఆదేశాలిచ్చింది. అప్పట్లో సిపిఎంబి కూడా అక్కడ ఒక ల్యాబ్‌ను నిర్మించింది. కానీ తర్వాత దాన్ని అక్కడ నుంచి మార్చేసింది. ఇలా సుప్రీం తీర్పుకు అనుకూలంగా జీవో 111 వచ్చింది. ముందుగా 1994లో జీవో 192 తెచ్చారు. దాన్ని 1996లో సవరించి జీవో 111గా మార్చారు. దీని ప్రకారం ఆ చెరువుల పరిధిలోని లే అవుట్లలో 60 శాతం ఖాళీ స్థలం వదలాలి. గ్రామ కంఠం మినహా మిగిలిన చోట్ల భూమిలో 10 శాతమే నిర్మాణాలు ఉండాలి. చుట్టుపక్కల క్రిమిసంహారక మందుల వినియోగంపై పరిశీలన ఉండాలి. జి+2 అంతస్తుల కంటే ఎక్కువ నిర్మాణాలు చేయకూడదు. ఇలా ఆ జీవోలో చాలా నిబంధనలు ఉన్నాయి. అయితే ఒకప్పుడు హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాలకు ఈ చెరువుల నీరు వెళ్లేది. కానీ కృష్ణా, గోదావరి నీరు అందుబాటులోకి వచ్చాక నీటి ప్రాధాన్యత కాస్త తగ్గింది. అయినప్పటికీ నీటి సరఫరా కొనసాగుతుంది. అలాగే వరద నీటి నిల్వ సామర్థ్యం కూడా ఉంది. ఇప్పటికీ ఈ చెరువులు పచ్చగా, కాలుష్యానికి దూరంగా ఉన్నాయి. మొత్తం 7 మండలాల్లోని 83 గ్రామాల్లో భూముల వినియోగంపై ఆంక్షలు ఉన్నాయి. శంషాబాద్ మండలంలోని 47 గ్రామాలు, మొయినాబాద్‌లోని 20 గ్రామాలు, చెవెళ్లలో ఆరు, శంకరపల్లిలో మూడు, రాజేంద్రనగర్‌లో మూడు, షాబాద్‌లో రెండు, కొత్తూరులో ఒక గ్రామంపై ఈ జీవో ప్రకారం ఆంక్షలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ భూములు చేతులు మారడం వంటి వాటిని పక్కనబెడితే పర్యావరణ పరంగా ఆ రెండు జలాశయాలు అత్యంత కీలకమైనవిగా చెబుతారు. మూసీ ప్రవాహం వరద నియంత్రణపరంగా, తాగునీటి సరఫరా పరంగా, భూగర్భ జలకాలుష్యం పరంగా అనేక రకాలుగా వీటి పరిరక్షణ అత్యంత ముఖ్యం అనేది పర్యావరణ వేత్తల మాట. కుండపోత వానలు, వరదల నుంచి కాపాడేవి ఇవే. వాటి చుట్టుపక్కల అక్రమ కట్టడాలను ఆపకుండా జీవోనే తీసేస్తే ఎలా? అంటూ ఎంతో మంది పర్యావరణ పరిరక్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మల్లన్నసాగర్ నీరు సరిపోతాయని ముఖ్యమంత్రి వాదిస్తున్నారు. అసలు హైదరాబాద్‌కు ఎంత నీరు కావాలి? రానున్న దశాబ్దాల్లో నీటి లభ్యత ఎలా మారుతుంది? నది నీరు ఎలా వస్తుంది? దానికి ఏర్పాట్లేంటి? ఈ లెక్కల అధ్యయనం లేకుండా కేవలం మల్లన్న సాగర్‌ను చూపించి ఈ రెండు చెరువులను నాశనం చేస్తారా?అంటూ సాగు, తాగు నీటి వనరుల రంగనిపుణులు హెచ్చరించారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పలుమార్లు ఈజీవో 111 ఎత్తివేతపై ఎంతగానో చర్చ సాగింది. అందుకే వైఎస్ఆర్ హయాంలో 2016లో దీనిపై కమిటీ వేశారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా ఈ జీవో ఎత్తేయాలని ప్రయత్నించారు. కానీ కుదరలేదు. అయితే పూర్తిగా జీవో ఎత్తేయకుండా మధ్యేమార్గంగా ఒక పరిష్కారం కనిపెట్టే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. మొత్తం నిర్మాణాలు అనుమతించకుండా గ్రీన్ జోన్ తరహా ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఈ జీవో పరిధిలో దాదాపు 538 చదరపు కిలోమీటర్ల భూమి ఉంది. ఇది హైదరాబాద్ నగర విస్తీర్ణం కంటే కాస్త తక్కువ. ఈ జీవో తీసేస్తే దాదాపు లక్షా 32వేల ఎకరాల భూమి అందుబాటులోకి వస్తుందని ఒక అంచనా. అంటే తెలుగుదేశం ప్రభుత్వం అమరావతి కోసం సేకరించిన భూమి కంటే ఇది నాలుగు రెట్లు ఎక్కువ. ఈ భూమిలో ప్రభుత్వానికి చెందినదే 18వేల ఎకరాలకుపైగా ఉంది. దీంతో హైదరాబాద్ విస్తరణ అవకాశం బాగా పెరుగుతుంది. దీన్ని జీవో సడలింపు వెనుక ఉన్న మరో కారణంగా చెబుతున్నారు. ఈ జీవో ఉన్నప్పటికీ వాస్తవానికి ఆ ప్రాంతంలో చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. అనేక రాజకీయ వివాదాలూ వచ్చాయి. అటు గ్రామస్తులు, వ్యాపారుల పోరాటం జాతీయ హరిత ట్రిబ్యునల్ వరకు వెళ్లింది. ఈ జీవోను సమీక్షించడానికి ఎన్జీటీ మూడేళ్ల కింద నిర్ణయం తీసుకుంది. జీవో విడుదల చేయడమే అశాస్త్రీయంగా జరిగిందని మరోవైపు స్థానికులు వాదిస్తున్నారు. చెరువులతో సంబంధం లేని దూరంగా ఉన్న ప్రాంతాలనూ జీవోలో కలిపారని, సరైన సర్వే జరగలేదనీ వారు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌తో సమానమైన పట్టణీకరణ తమ ప్రాంతంలో లేదని గ్రామస్తులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.అయితే ఎలాంటి పరిమితులులేకుండా జీవోను ఎత్తేస్తే ఈ రెండు చెరువులూ మరోహుస్సేన్‌సాగర్‌లా తయారవుతాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఈ జీవో వల్ల వ్యవసాయానికి సమస్యలేదు.కేవలం భూవ్యాపారం కోసమే ఈ జీవోను తొలిగిస్తున్నారని ప్రభుత్వపెద్దలు వాదిస్తున్నారు. ఇదికోర్టు కేసులతో ముడిపడిన అంశం.అంత తేలికగా తెగదు. ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. 111ఎత్తేయడంపై సుప్రీంకోర్టు 2001లో ఇచ్చిన తీర్పును అతిక్రమించడమేనని రాజేంద్రసింగ్ చెబుతున్నారు. హించ్ లాల్ వర్సెస్ కమలాదేవి కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సయిద్ షా ఖాద్రీ, జస్టిస్ ఎస్ఎస్ ఫుఖాన్‌ల బెంచ్ 2001లో హిమాయత్‌సాగర్,గండిపేటల క్యాచ్‌మెంట్ ఏరియాను పరిరక్షిస్తూ తీర్పునిచ్చారని ఆయన గుర్తు చేస్తున్నారు. కాళేశ్వరం నుంచి లిఫ్ట్ చేయడం ద్వారా రానున్న వందేళ్ల వరకు కూడా ప్రభుత్వం నీళ్ల ఇవ్వలేదని,అందుకోసం భారీగా ఖర్చుచేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. వర్షాలతో సహజ ప్రవాహం,గ్రావిటీ ద్వారా వచ్చేనీటిని వదులకొని భారీఖర్చుతో నీటిని ఎత్తిపోయడం అర్థరహితమని నిపుణులు సైతం వెల్లడిస్తున్నారు. సహజ వనరుల పరిరక్షణ రాష్ట్రప్రభుత్వాల రాజ్యాంగ బాధ్యత అని, తెలంగాణ ప్రభుత్వం ఈ బాధ్యత నుంచి తప్పించుకుంటోంది. రాష్ట్ర సర్కార్ నిర్ణయంపై తాము సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని పలువురు ఇప్పటికే బహిర్గతంగా ప్రకటిస్తున్నారు. 111ను రద్దు చేయడంపై కాంగ్రెస్ సైతం తీవ్రంగా మండిపడుతున్నది. ●




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 11 జూన్, 2023





# పదవుల్లో బీసీలకు పెద్దపీట

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో ఇటు ప్రభుత్వంలోనూ అటు పార్టీలోనూ బీసీలకు పెద్దపీట వేసి అత్యధిక పదవులు ఇచ్చారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఇటు కేబినెట్ నుంచి నామినేటెడ్ పోస్టుల వరకు బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు. అలాగే బీసీల్లో పేదరిక నిర్మూలన సీఎం జగన్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని అందుకు ఆయన ప్రవేశపెట్టిన సంక్షే మ పథకాలే పెద్ద ఉదాహరణ అని అన్నారు. బీసీ కుల గణనకు వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. నాలుగేళ్లుగా బీసీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాలని పార్టీ బీసీ నాయకులను పిలుపు నిచ్చారు.

### గుడ్లు వేయించుకొని గుడ్లు తేలేస్తే ఎలా

తనను ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు తనపై కార్యకర్తలతోనే గుడ్లు మిగతా 7లో

## విశాఖకు చేరుకున్న తెలంగాణ గవర్నర్ తమిళ సై



విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

విశాఖ ఎయిర్పోర్ట్‌కు శనివారం తెలంగాణ గవర్నర్ తమిళ సై చేరుకున్నారు. విశాఖ ఎయిర్పోర్ట్ నుంచి రోడ్డు మార్గాన బీచ్ రోడ్డులోని వున్న నవోటెల్ హోటల్‌కు చేరుకున్నారు. నవోటెల్ నుంచి ఆంధ్రా యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన జాతీయ సమ్మెట్లో పాల్గొంటారని తెలిపారు.

## నిరుపమాన సేవలు అందించేందుకే అభివృద్ధి భవనాలు ఏర్పాటు చేశాం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు






7లో

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం

## వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి విడదల రజిని, మేయర్ గొలగాని





విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న లక్ష్యమని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి విశాఖ జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. శనివారం ఆమె 5వ జోన్ ఉత్తర నియోజకవర్గం పరిధిలో 48వ ఆర్డు బాబూజీ నగర్‌లో సుమారు 1.07 కోట్ల రూపాయలతో నిర్మించిన డాక్టర్ వైయస్సార్ ప్రాథమిక సమన్వయకర్త కె కె రాజు, వార్డు కార్పొరేటర్ గంకల కవితతో కలిసి శంకుస్థాపన చేశారు. నేషనల్ హెల్త్ మిషన్, జీవిఎంసీ నిధులతో డాక్టర్ వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మిగతా 7లో

## బీసీలపై కక్ష కట్టిన వైసీపీ ప్రభుత్వం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

బీసీలపై కక్ష కట్టిన వైసీపీ ప్రభుత్వం టీడీపీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్‌రెడ్డి బీసీలపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. బీసీలపై కక్ష కట్టి దాడులు చేస్తున్నారు అని అన్నారు. అచ్చెన్నాయుడు కొల్లు రవీంద్రలను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ హయాంలోనే బిసిల అభివృద్ధి మిగతా 7లో

## తహాశీల్దార్ ఆదేశాలు విద్యుత్‌శాఖ ఖేఖాతర్

- అక్రమ చెరువులకు అండగా విద్యుత్‌శాఖ - చెరువుల విద్యుత్ కనెక్షన్ తొలగించిన ఒక్కరోజులోనే మళ్ళీ కనెక్షన్ ఇచ్చిన విద్యుత్‌శాఖ అధికారులు
- విద్యుత్ శాఖ తీరుపై వెంకటనగరం - రాజానగరం గ్రామస్థుల ఆగ్రహం



పాయకరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త

రెండు గ్రామాల ప్రజలను సర్వనాశనం చేస్తున్న రొయ్యల చెరువుల యాజమాన్యానికి విద్యుత్‌శాఖ అండగా నిలిచింది. గ్రామాల్లో ఉన్న ప్రజల ఆరోగ్యంకన్నా యాజమాన్యం ఇచ్చిన డబ్బులకు కక్కుర్తిపడి విద్యుత్‌శాఖ అధికారులు తొలగించిన విద్యుత్‌కనెక్షన్‌లను 24 గంటలు గడవక ముందే ఇచ్చేసారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మత్స్యశాఖ అనుమతులు లేకుండా సత్యనారాయణ అనే రొయ్యల వ్యాపారి చెరువులు సాగుచేస్తున్నారు. ఈ చెరువులపై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై తహాశీల్దార్ జయప్రకాష్ మత్స్యశాఖ ఏడి ప్రసాద్ విచారణ నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా సాగుచేస్తున్న చెరువులు మిగతా 7లో

# సుస్థిర పర్యావరణ కోసం ప్రత్యేక ప్రాజెక్ట్

## విశాఖలో 65 ఈ ఆటోలు ప్రారంభించిన వైద్య మంత్రి రజిని, నగర మేయర్






7లో

## డాల్ఫిన్‌నోస్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్ఎం అనూప్ సత్పతి



7లో

## ఆక్రమణలను అరికట్టండి

### జిల్లాస్థాయి అధికారులు ఆక్రమణలపై స్పందించాలి



యలమంచిలి, జూన్ 10 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మెయిన్‌రోడ్ పక్కన పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్న ఆక్రమణలను అరికట్టాలంటూ పలువురు కోరుతున్నారు. ఈ ఆక్రమణలను అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నట్లు అంటున్నారు. పట్టణంలో కొద్దిరోజుల కిందట మెయిన్‌రోడ్ ఇరువైపులా ఉన్న అక్రమణలను తొలగించే విధంగా అధికారులు చేపట్టిన చర్యలు ఒకేలా లేవన్నారు. పలుకుబడి అండదండలు ఉన్నవారికి అధికారులు కొమ్ముకాస్తున్నట్లుగా వారి చర్యలు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో షెడ్లువేసుకుని వ్యాపారాలు చేస్తున్న వారి పట్ల అధికారుల చర్యలు కొరవడ్డాయని అంటున్నారు. దినసరి చిరువ్యాపారులపై అధికారులు మిగతా 7లో



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇన్‌చార్జి చీఫ్ జస్టిస్ ఎ.వి.శేషసాయికు గవర్నర్ బంగ్లాలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాదర స్వాగతం పలుకుతున్న జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# అగ్నిగుండంలా భూగోళం



- ఉదయం నుంచే ఎండ ప్రచండం
- విశాఖలో 47 డిగ్రీలు
- రోడ్లపై కానరాని జనసంచారం

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

ఈ ఏడాది వేసవి తారెత్తిస్తోంది ఎండ దెబ్బకు ఉక్కపోతతో అంతా అల్లాడి పోతున్నారు. జూన్ రెండోవారం వచ్చినా వర్షం జాడలు కనిపించక, రోజు రోజుకు ఎండల ఉధృతం కావడంతో విల్లవిల్లాడుతున్నారు. ఉదయం 7 గంటలకే ఎండ ప్రభావం చూపుతోంది. సమయం గడిచే కొద్దీ క్రమేపి పెరుగుతూ పది గంటలు అయ్యేసరికి ఎండ భీకరంగా మారుతున్నది మునుపెన్నడూ ఇంతటి ఉష్ణతాపం చూడలేదని ప్రజలు అంటున్నారు. శనివారం భానుడి విశ్వరూపం చూపించాడు. ఉధృతంగా ఎండ కాయడంతో ఇళ్లనుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు వెనకడుగు వేసిన పరిస్థితి నెలకొంది. విశాఖ ఎయిర్‌పోర్టులో ఉష్ణోగ్రత 47 డిగ్రీలకు చేరింది. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర అంతటా ఎండ దడ పుట్టించింది. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చే వారు కాళ్ళు బైర్లు కమ్మేలా ఎండ ఉండడంతో హడలిపోయార. రోడ్డుపై వెళుతున్నప్పుడు మంటల మధ్య నుంచి వెళుతున్నంత ఇబ్బంది కలిగిందంటై వాపోయారు. ఉదయం కార్యాలయాలకు వెళ్ళే ఉద్యోగులు ఆసుపత్రులు వెళ్ళే రోగులు, సమాయకులు ఇతర ముఖ్యపనులై రాకపోకలు సాగించేవారు ఎండ దెబ్బకు ఆపసోపాలు పడ్డారు. ఎండ దెబ్బకు ఉదయం 11 గంటల నుంచి విశాఖ నగరంలోని పలు ముఖ్య కూడళ్ల ప్రాంతాలు జనం సంచారం లేకపోవడంతో నిర్మానుష్యంగా కనిపించాయి. నైరుతి రుతుపవనాలు వస్తున్నాయన్న సమాచారం కొంత ఉపశయనం కలిగించినా ఇప్పటికీ మరింత పెరుగుతోంది వర్షాలు వచ్చే ముందు ఇటువంటి వాతావరణం సాధారణమే అయినప్పటికీ ఇంతటి ఉధృత ఎండలు ఎప్పుడూ చూడలేదని పలువురు అంటున్నారు. వేసవి తాపంలో రోగులు, గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి తాపంతో రోగులు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, జిల్లాల్లో కూడా వేసవి ఎండలు మండిస్తున్నాయి కొన్ని చోట్ల చినుకులు పడి ఆగిపోతుండడంతో ఆ మరుసటి రోజు ఎండ వేడిమి ఎక్కువగా ఉంటోంది. పానీయాలు తాగుతూ సేద తీరుతున్నారు. అధిక శాతం మంది ఏసీలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. విద్యుత్‌కు డిమాండ్ పెరిగి దీంతో పలు ప్రాంతాల్లో అంతరాయం కలుగుతున్నది. ప్రయాణాలు చేసే వారు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు, ఇంత తీవ్రంగా ఎండలు ఉండడంతో పాఠశాలలు మరికొన్ని రోజులు తర్వాత పునర్ ప్రారంభించడంమంచిదని పలువురు కోరుతున్నారు.

### రాష్ట్రంలో మరో రెండు రోజులు వడగాల్పుల ప్రభావం

రాష్ట్రంలో మరో రెండు రోజులు వడగాల్పుల ప్రభావం చూపనున్నట్టు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి డా. బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఆదివారం 50 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 219 మండలాల్లో వడగాల్లులు, ఎల్లుండా 100 మండలాల్లో తీవ్రవడగాల్పులు,119 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. శనివారం విజయనగరం జిల్లా అక్కివరంలో 44.8 డిగ్రీల సెంటిగ్రేడ్, విశాఖ జిల్లా పద్మనాభం, ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 44.7 డిగ్రీల సెంటిగ్రేడ్, నెల్లూరు జిల్లా ఉదయగిరి, శ్రీకాకుళం జిల్లా పలాసలో 45.6 డిగ్రీల సెంటిగ్రేడ్, అనకాపల్లిలో 44.3 డిగ్రీల సెంటిగ్రేడ్ అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. 60 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 116 మండలాల్లో వడగాల్పులు వీచాయన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు అక్కడక్కడ ఈదురుగాలులతో కురిసే వర్షాలతో పాటుగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే కూలీలు, పశువులు, గొర్రె కాపరులు చెట్ల కింద ఉండరాదన్నారు.

### నేటినుంచి మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో వర్షాలు

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. నిన్న దక్షిణ ఛత్తీస్‌గడ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆవర్తనం బుధవారం బలహీనపడిందని పేర్కొంది. తెలంగాణలో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, కొత్తగూడెం జిల్లాల్లో ఆదివారం, సోమవారం అదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఏపీలో రానున్న మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది.

## ముఖ్యమంత్రి అసమర్ధత పాలనవల్లే ప్రజలకు కరెంట్ ధరల షాకులు

### చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు





చోడవరం, జూన్ 10, ప్రభాతవార్త

గృహాలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు దారుణమని దీనివలన రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులపై పదేళ్ల పాటు భారం పడుతుందని చోడవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి తాతయ్యబాబు ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వలన ఒక్కో కుటుంబంపై నెలకు 102రూపాయల భారం పడుతుందని అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి అసమర్ధపాలన వల్లే డిస్కంలు నష్టాల్లోకి కూరుకుపోతున్నాయన్నారు. గడిచిన నాలుగు ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎనిమిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వలన పేదలపై ఏటా వేల కోట్ల రూపాయల భారం పడుతుందని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు నియంత్రిస్తామని అన్నారు. విద్యుత్ చార్జీల సర్దుబాటు పేరుతో ప్రతి యూనిట్‌కు 40పైసలు అదనపు భారం పడుతుందని అన్నారు. ఈ రోజు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబునాయుడు ఒక విజన్ వున్న నాయకుడు అని అందుకే టీడీపీ హయాంలో పేదలపై ఎటువంటి విద్యుత్ చార్జీల భారం మోపలేదని అనా న్నారు. వైసీపీ ప్రభుత్వం విండ్‌పవర్ పీపీఏ లను రద్దు చేయడంతోనే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూరసినా కరెంట్ కోతలే అని ఆరోపించారు. జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఒక్క వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులూ తప్ప ఏ ఒక్కరూ సంతోషంగా లేరని ఆరోపించారు. డిస్కంలకు సర్దుబాటు పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని జగన్‌రెడ్డి దోచుకుంటున్నారని అన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలతో గ్రామాలలోని చిన్న మధ్య తరహా పరిశ్రమలు మూతబడి ప్రజలు ఉపాధి కోల్పోతున్నారని అనానరు. మరలా విద్యుత్ రంగం గాడిలో పడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, సాయం శేషు, అక్కిరెడ్డి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మురుకునీరు

### ఎల్‌టి కాలనీ జీరోలైన్లో రోడ్లమీద నడవలేని దమనీయ పరిస్థితుల్లో కాలనీవాసులు

### వార్డుమెంబర్ వీధిలో సైతం మురికికంపు - వార్డు మెంబర్ ఫిర్యాదుచేసినా పట్టించుకోని పంచాయితీ

### డ్రైనేజీల్లో నీరువెళ్ళేమార్గం లేక మురుకునీటితో కంపుకొడుతున్న ఎల్‌టి కాలనీ

పాయకరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త




పంచాయితీ అధికారులు ఏంచేస్తున్నారు, ప్రజాసమస్యలు వారికి అక్కర్లేదా, ప్రజాప్రతినిదులు ఎక్కడ,, పంచాయితీ పాలకవర్గం ఏమైపోయింది,, మీరు మీ ఆరోగ్యం మీ వీధులు శుభ్రంగా ఉంటే సరిపోతుందా మురికినీరు నీటితో డ్రైనేజీల్లో నీరు పొంగిరోడ్లపై ప్రవహిస్తుంటే అదిమీకు సమస్యగా కనిపించడంలేదా.. అంటూ ఆ ప్రాంతప్రజలు మురికికూపంలో నడుచుకుంటూ దోమలమధ్య నివసిస్తూ అనారోగ్యం పాలవుతున్నారు. జీరోలైన్లో 16వ వార్డు మెంబర్ దేవాదిమంగాదేవి నివసిస్తున్న వీదిలో అత్యంతదారుణంగా డ్రైనేజీల్లో మురికినీరు పొంగిపొర్లుతుంది. ఆకంపు భరించలేక ఆవీదిలో నడవలేక ఆ వీధి ప్రజలంతా వార్డుమెంబర్‌ను నిలదీస్తుంటే ఆ వార్డుమెంబర్ పంచాయితీ అధికారులకు సమస్యను తెలియచేసినప్పటికీ ఏమాత్రం స్పందించడంలేదు. వార్డుమెంబర్ అయిఉండి నావీదిలో మురికినీరు అరికట్టలేని ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నేను రోజూ పడుతున్న భాద అంతా ఇంతాకాదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీలోని సిబ్బంది అధికారులు తప్పటి అడుగులు వేస్తూ కాలక్షేపం చేస్తున్నారేతప్ప సమస్యను పరిష్కరించే మార్గం వెతకడంలేదు. చివరకు తమతోటి పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్తే అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించడం లేదని మంగాదేవి ఆరోపించారు. ఒకమేజర్ పంచాయితీలో ఇంతదారుణమైన సమస్య వల్ల ప్రజలు కుళ్ళిన కంపులో జీవనం సాగిస్తున్నారు. రోడ్డుమీదకు వస్తే అంతామురికినీరేనని ఇంకెలా జీవించాలని అధికారులు మమ్మల్ని ఈ మురికినీరులో ముంచి ఇలానే చంపేస్థారా అని ఈవీదిలో ప్రజలు అంటున్న మాటలు తన హృదయాన్ని



కలిచి వేస్తున్నాయని వార్డుమెంబర్ మంగాదేవి ఆవేదన చెందారు. వివరాలలోనికి వెళ్తే పాయకరావుపేటలో ఉన్న అతిపెద్దకాలనీలో ఎల్‌టి కాలనీలో డ్రైనేజీ సౌకర్యాలు ఉన్నప్పటికీ మెయింటినెన్స్ లేకపోవడంతో నీరు వెళ్ళేమార్గంలేక ఏఇంటినీరు ఆ ఇంటిముందు డ్రైనేజీలో నిల్వఉండిపోతుంది. దీంతో ప్రతివీదిలోనూ డ్రైనేజీలు నిండుకుని మురుకునీరు కంపుకొడుతూనే ఉంది. జీరోలైన్ కాస్తపల్లప్రాంతం కావడంతో ఎల్‌టికోలనీలోనే మిగిలిన డ్రైనేజీల్లో నిండిపోయిన నీరు జీరోలైన్ డ్రైనేజీలకు ప్రవహిస్తుంది. దీంతో జీరోలైన్ డ్రైనేజీలు పూర్తిగా మురికినీటితో నిండిపోయి రోడ్డుమీదకు పొంగిపొర్లుతున్నాయి. గతరెండు రోజులనుంచి తాత్కాలికంగా నీరు తోడిస్థామని పంచాయితీ చెపుతున్నప్పటికీ నీళ్లుతోడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని 17వ వార్డుమెంబర్ మంగాదేవి అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మురికినీరంతా బైటకు పోయేందుకు సుమారు 78 లక్షల వ్యయంతో సుమారు నాలుగేళ్లక్రితం ఒక మెయిన్‌రెయిన్ త్రవ్వేందుకు శంకుస్థాపన చేసారు. స్వయానా మన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఈ శంకుస్థాపన చేసారు. ఈ డ్రైనేజీ పనిపూర్తయితే ఎల్‌టికోలనీలో డ్రైనేజీలన్నీ ఈ మెయిన్ రెయిన్‌కు కలిపితే డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుంది. కానీ ఇప్పటివరకూ మెయిన్ డ్రైనేజీ పూర్తిచేయాలన్న ఆలోచన ఎమ్మెల్యేకు రాకపోవడంపై ఎల్‌టి కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఎన్నాళ్లు ఈ మురుకునీటి కంపులో బతకాలంటూ ఆవేదన చెందుతున్నారు. పంచాయితీ ఉన్నతస్థాయి అధికారులు డిపిఒ, డిఎల్‌పిఒ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించి ఈ మురుకునీటి కంపునుంచి ఎల్‌టికాలనీవాసులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. మేము అనుభవిస్తున్న కష్టాలు పగవాడికి కూడా రాకూడదని అంటున్నారు. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోనికి వచ్చిన ప్రజాప్రతినిదులు అధికారంలోనికి వచ్చిన తర్వాత సమస్యలు కనిపించడం లేదా లేక కనిపించనట్లు నటిస్తున్నారా అనే ప్రశ్నలు ప్రజలనుంచి వెల్లువెత్తుతున్నాయి.

## పాయకరావుపేట అసెంబ్లీటికెట్ జనసేనకే ఇవ్వాలి

### ఖచ్చితంగా గెలిపించుకుని తీరతాం - కార్యకర్తల సమావేశంలో గెడ్డం బుజ్జి



పాయకరావుపేట, జూన్ 10 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం అసెంబ్లీస్థానం జనసేనకు కేటాయించాలని పార్టీఅధినేత పవన్‌కళ్యాణ్ ఎవరికి టికెట్ ఇచ్చినా ఖచ్చితంగా గెలిపించుకుని తీరతాం అంటూ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆపార్టీ రధసారధి గెడ్డంబుజ్జి అన్నారు. ఈనెల 14వ తేదీన వారాహియాత్రలో భాగంగా కాకినాడజిల్లా కత్తిపూడిలో జరగనున్న భారీ బహిరంగసభకు వెళ్ళేందుకు గెడ్డంబుజ్జి పార్టీ జనసమీకరణ అలాగే కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం మండలంలో నామవరంగ్రామంలో నియోజకవర్గకార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గెడ్డంబుజ్జి మాట్లాడుతూ పేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలీయంగా ఉందన్నారు. జనసేన అభిమానులు ఎక్కువగా ఉన్నారని చాలామంది జనసేనపట్ల ఆసక్తితో ఉన్నారన్నారు. పేట నియోజకవర్గం అసెంబ్లీస్థానం జనసేన పార్టీకి కేటాయించాలన్న విషయాన్ని అధిష్టానందృష్టికి తీసుకువెళతామన్నారు. జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్ మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ ఆశయాలు ఆదర్శాల పట్ల ప్రజలు మొగ్గుచూపుతున్నట్లు చెప్పారు. నిస్వార్ధంగా ప్రజలకు సేవచేసే మనసున్న మారాజు గెడ్డం బుజ్జిగా చెప్పారు. వారాహియాత్ర అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు మూగిశ్రీనివాస్, గడసాల అప్పారావు వీరు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు తొలిఅడుగు ఇక్కడ ప్రాంతం నుంచే పడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాజీయాలలో కొత్తఒరవడిని తీసుకురావాలన్న కొత్త ఆశయంతో పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. అనంతరం సమన్వయకర్తలు మూగిశ్రీనివాస్, గడసాల అప్పారావు గెడ్డం బుజ్జిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గెడ్డం కన్నబాబు, గెడ్డం చైతన్య, కోదండ రంగనాథ్, పద్మ, అరట్లకోట సర్పంచ్ అప్పలనర్స, జగ్గన్నదొర, పల్లిదుర్గారావు, బిఎస్ఎన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం

చోడవరం, జూన్ 10, ప్రభాతవార్త



చోడవరం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ భిబిరంలో భాగంగా విద్యార్థులకు ఈ రోజు కధలు చెప్పి చూడకుండా వారికి నచ్చిన కథ రాయండని చెప్పారు. బాగా రాసిన వారికి బహుమతి ఇస్తారని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి జి.తిరుమల కుమారి పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వస్తున్న స్పందనే-జగన్మోహన్‌రెడ్డి పాలన నిదర్శనం



మాకవరపాలెం జూన్ 10 ప్రభాతవార్త

గ్రామాల్లో పర్యటిస్తుంటే ప్రజల నుంచి వచ్చే స్పంధన జగన్మోరెడ్డి పాలన అర్ధమౌతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. శెట్టిపాలెం వైసిపి సీనియర్ నాయకులు గొర్లివాసుదేవ నాయుడు రాష్ట్రఉమెన్ కార్పోరేషన్ డైరెక్టర్ గొర్లి వరలక్ష్మి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా శెట్టిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం పరంగా అందుతున్న సంక్షేమపధకాలు గూర్చి అగిడి



తెలుసుకున్నారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి అందవలసిన అన్ని సంక్షేమ పధకాలు పారదర్శికంగా అందించడంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడలన్న తపనతో పనిచేస్తున్న జగనో మ్హన్‌రెడ్డి వంటి నాయకుడుకి ప్రజలు అండగా నిలవాలని పిలునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు అధ్వర్యంలో మండల నాయకత్వం విజయవంతంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఈసందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులను ఈసందర్భంగా ఎమ్మెల్యే గణేష్ శాలువ సత్కరించారు. శెట్టిపాలెం వైసిపి సీనియర్ నాయకులు వర్రిపాత్రుడు మండల వైసిపి యూత్ అధ్యక్షులు పిల్లాశ్రీను వైసిపి నాయకులు పెట్ల బద్రాచలం మూలకల బాలకృష్ణ చిటికిల రమణ బొడ్డు గోవిందరావు అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## గతమెన్నడూలేదు.. ఇది వైసిపిప్రభుత్వ రికార్డు

### అగ్నిబాధితులకు ఇళ్లపట్టాలు, నగదు పంపిణీలో ఎమ్మెల్యే, ఎంపి



కొయ్యూరు, జూన్10, ప్రభాతవార్త

గతమెన్నడూలేని విధంగా అగ్నిబాధితులకు తక్షణసాయంగా ఆర్ధికచేయూత నందించడమేకాక సకాలంలో ఇళ్లపట్టాలు పంపిణీచేయడం నిజంగా అద్భుతమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, అరకుఎంపి గొడ్డేటిమాధవి అభిప్రాయపడ్డారు. ఇటీవల అగ్నిప్రమాదంలో ఇళ్లుకాపోయి సర్వస్వం కోల్పోయిన మండలంలోని అంతాడ పంచాయితీ, తాటిమానుపాలెం గ్రామానికిచెందిన ఏడుకుటుంబాలకు అప్పట్లో తక్షణసాయంగా రూ.25వేలు చొప్పున అందించిన ప్రభుత్వం మరలా ఒక్కోకుటుంబానికి రూ.58వేలు చొప్పున ఆర్ధికసాయం, ఇళ్లపట్టాలు మంజూరుచేయడంతో శనివారం బాధితకుటుంబాలకు అందజేసారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్‌బాబు మాట్లాడుతూ-అగ్నిబాధితులను ఆదుకోవడంలో జిల్లాకలెక్టర్ ప్రత్యేకచొరవతీసుకున్నారని, అతనికి అంతా రుణపడి ఉన్నారన్నారు. ఇక కొత్తపల్లి అగ్నిబాధితులకు కూడా సాయమందేలా చూస్తామన్నారు. అగ్నిబాధితులపట్ల స్పందించిన అందరికీ వందనాలని, ముఖ్యంగా అరకుఎంపిభర్త, నేనుసైతం శివప్రసాద్, కొయ్యూరు తహశీల్దార్ సీనియర్‌అసిస్టెంటు దుమంతిసత్యనారాయణ సేవాభావం పట్ల ఆయన కొనియాడారు. కార్యక్రమంలో అంతాడసర్పంచ్ సుర్లచంద్రరావు, తహశీల్దార్ తిరుమలరావు, సీనియర్‌అసిస్టెంటు దుమంతిసత్యనారాయణ, జెడ్పీటిసి వారానూకరాజు, చింతపల్లిజెడ్పీటిసి పోతురాజుబాలయ్య, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ పాల్గొన్నారు.

## హోరాహోరీ పోరులో..కిర్రాబు 'వీరులు'

### అల్లూరి క్రికెట్‌టోర్నీలో అత్యంత ఉత్కంఠగా సాగిన ఫైనల్‌మ్యాచ్

కొయ్యూరు, జూన్10, ప్రభాతవార్త



గతకొన్ని రోజులుగా సాగుతున్న అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి క్రికెట్‌టోర్నమెంటులో భాగంగా శనివారం రాజేంద్రపాలెం ఎవైసి, కిర్రాబు జట్లమధ్య జరిగిన ఫైనల్‌మ్యాచ్ అత్యంత ఉత్కంఠగా సాగింది. ఈ ఫైనల్‌పోరులో కిర్రాబు జట్టు విజయంసాధించడంతో జట్టుసభ్యులంతా గ్రౌండ్‌లో సంబరాలు జరుపుకున్నారు. అల్లూరి వర్ధంతి సంధర్భంగా సివిఎన్ (చిరంజీవి, వేణు, నూకరాజు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంటులో సుమారు 35జట్లు పాల్గొన్నాయి. ఎట్టకేలకు కిర్రాబు, రాజేంద్రపాలెం ఎవైసిజట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. దీనితో శనివారం ఈ ఫైనల్‌మ్యాచ్ రసవత్తరంగా సాగింది, చివరివరకు గెలుపు ఎవరిని వరిస్తుందో కూడా క్రీడాభిమానులు అంచనావేయలేకపోయారు. మొదట బ్యాటింగ్‌చేసిన కిర్రాబుజట్టు 20ఓవర్లలో 157పరుగులు సాధించి 158లక్ష్యాన్ని రాజేంద్రపాలెం జట్టుముందుంచగా, చివరివరకు పోరాడిన రాజేంద్రపాలెంజట్టు చివరికి లక్ష్యాన్ని సాధించలేకపోవడంతో కిర్రాబుజట్లు విజేతగా నిలిచింది. రన్నర్‌గా రాజేంద్రపాలెంజట్టు సరిపెట్టుకుంది. ఈ ఫైనల్‌మ్యాచ్ వీక్షించేందుకు క్రీడాభిమానులు పెద్దఎత్తున మైదానానికి చేరుకుని వీక్షించారు.

## దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రం



ఆరిలోవ, జూన్ 10, ప్రభాతవార్త

మండే ఎండాల్లో ఉద్యోగరిత్య సంచరించేవారికి, ప్రయాణికులకు, వాహానచోదకులకు చల్లటి మజ్జిగ అందిస్తూ దాహార్తిని తీరుస్తూ అందరి మన్ననలు కొత్త వెంకోజిపాలెం సమర్ధ సద్గురు సాయినాథ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పొందుతున్నారు. ఈ మేరకు శనివారం వెంకోజిపాలెం జాతీయ రహదారిలో మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎండతీవ్రత ఎక్కువ్వడంతో వారంలో రెండు రోజులు పాటు చల్లటి మజ్జిగ, మంచినీరునను ఏర్పాటు చేసి అందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మద్దల శివానందం, దాడి ఈశ్వరరావు, వేగి రమణ, ఎం.కోటి, డి నూకరాజు, అర్జున్ పాల్గొన్నారు.

## శబరి నదిలో మునిగి మృతిచెందిన ఆలయ పూజారి



చింతూరు జూన్ 10 ప్రభాతవార్త

చింతూరులోని శబరి నదిలో నీట మునిగి ఆలయ పూజారి కలగ ఉమా మహేశ్వరశర్మ (65) శనివారం ఉదయం మృతి చెందాడు. ఉదయం ప్రతి రోజులాగానే అమ్మవారి ఆలయంలో



పూజలు చేయటం కోసం నదిలో స్నానం ఆచరించే పూజారి శనివారం నదిలోకి స్నానాకి దిగి ప్రమాదవశాత్తు నీట మునిగి పోవటంతో స్దానికులు అది గమనించి మెట్ల రేవులో పూజారి బట్టలు ఉండటంతో ఆయనే అన్న అనుమానంతో చేపలు పట్టె పడవ,స్దానిక యువకులు వెంటనే స్మందించి నదిలో గాలింపు చేపట్టారు. గంటల వ్యవధిలో గాలిపు చేపట్టడంతో పూజారి మృతదేహం లభ్యమైంది. కుల మత, తార తమ్య భేదం లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించే పూజారి శబరినది నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోవటం స్దానికులను కలచివేసింది.ఆయన మృతదేహాన్ని చూసిన స్దానికులందరి కళ్ళు చమర్చాయి.

## కాంతి పుణ్యంగా కోదండరామస్వామి కళ్యాణం

### జానకిరామపురంలో ద్వితీయ వార్షిక మహోత్సవం



గొలుగొండ జూన్ 20, ప్రభాతవార్త

జానికిరామపురంలో కోలువై ఉన్న శ్రీ కోదండరామస్వామి వారి ద్వితియ వార్సిక కళ్యాణం కాంతి పుణ్యంగా అంగరంగ వైభంగా గ్రామస్తులు నిర్వహించారు. రెండవ వార్సిక కళ్యాణం కావడంలో అకాశ పదిలో భూదేవి ఒడిలో పెడ్లిపందిరిలో ఉత్సవ మూర్తులకు కళ్యాణం నిర్వహించారు. సూరిబాబు కుమారి దంపుతల ప్రోత్సాహంతో అలయ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో భారీఏర్పాట్లుతో జరిగిన కళ్యాణంలో విగ్రహదాతలు మంచాల సోమన్నదోర,సర్వలక్ష్మీ,బత్తుల తాతారావు,అదిలక్ష్మి దంపతులుచఉత్సవమూర్తుల దాతలు కోలా లక్ష్మీనారాయణ దంపతులు, అలయానికి పేంట్లు అందించిన దాతులు రావి ముత్యాల నాయుడు దంపతులు తుర్పుగోదావరి జిల్లా నుండి తరలివచ్చి కళ్యాణంలో పాల్గోన్నారు. హనుమ లక్ష్మణ సీతాసమేత కోదండ రాముడు కళ్యాణంలో 25మంది దంపతులు పాల్గోని కళ్యాణ మహోత్సవం జరిపించారు. కోదండ రాముడు కళ్యాణరాముడుగా దివ్వకాతులతో భక్తులకు దర్సినం ఇచ్చారు. భక్తులకు అభయహస్తం అందించే రాముడుగా విరాజిల్లుతున్న కోదండరాముడు వార్సిక కళ్యాణం చూసేందకు మండలాల నుండి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి కళ్యాణం తిలకించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా రాయపురెడ్డి నర్సిహమూర్తి,సంతోషి దంపతులు రెండులక్షలు విలువచేసే వెండి కిరీటాలు సీతా,లక్ష్మణ,హనులకు బహుకరించారు. ప్రత్యక పూజలతో స్వామివారికి అలంకరించారు. గ్రామస్తులు దాతులకు కృతజ్ఞుతలు తెలియజేస్తు సన్మానించారు. కళ్యాణం అనతరం భారీ అన్నసమారాదలో భక్తులకు ప్రసాదాలు అందజేసారు. జానకిరామ యూత్ సభ్యులు బి నాయుడు,అర్ అనంద్,నానిబాబులు,అర్ శ్రీను,శ్రీనివాసరావు,దివాకర్,లోవరాజు,రమణ,బి రమణ,సంతోష్,పి శ్రీనివాస్, శ్రీరామమూర్తి,భగీరధుడు,వార్డు మెంబర్ అర్ భగవానులు,అర్ గంగునాయుడు,గ్రామ పెద్దలు,మహిళలు భక్తులు పాల్గోన్నారు.

## ప్రతీక్షణం ప్రజాసేవకే అంకితం-ఎంపి గొడ్డేటిమాధవి

### తండ్రులవలె మా మార్క్ చూపిస్తాం - ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి

### మండలకేంద్రంలో గిరిజనభవన్‌కు శంకుస్థాపన, సిసిరోడ్ల ప్రారంభం

కొయ్యూరు, జూన్10, ప్రభాతవార్త



ప్రతీక్షణం ప్రజాసేవకే అంకితమై తనకు చేతనైనమేరకు ప్రతీగ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపించడానికి కృషిచేస్తానని అరకు పార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి తెలియజేయగా, తామిద్దరమూ తమ తండ్రులువలె ప్రజల్లోఉంటూ తమ మార్క్‌ను చూపించుకునేందుకు కృషిచేస్తామని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ఉద్ఘాటించారు. శనివారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో సుమారు రూ.26లక్షల ఎంపినిధులతో నిర్మించనున్న గిరిజన్‌భవన్ నిర్మాణానికి వారు శంఖుస్థాపనచేసారు. అలాగే రాజేంద్రపాలెంలోని పలుసిసిరోడ్లను, సోలార్‌ల్యాంప్స్‌ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపిగొడ్డేటిమాధవి మాట్లాడుతూ-గతంలో కరోనా కారణంగా ఎంపి నిధులను అభివృద్ధిపనులకు ఖర్చుచేసేందుకు కొంత ఆటంకం ఏర్పడిందన్నారు. కాని అటుపై సిసిరోడ్లనిర్మాణాలకు, సోలార్‌ల్యాంప్స్ ఏర్పాటుకు, ఆసుపత్రులలో ఆక్సిజన్‌కాన్సన్‌ట్రేటర్‌లకు వినియోగించడం జరుగుతుందన్నారు. మండలకేంద్రంలో



గిరిజనభవన్ నిర్మించాలన్నది తమ తండ్రి దివంగత మాజీఎమ్మెల్యే గొడ్డేటిదేముడు కలనీ, అది తనద్వారా సాకారంకావడం తన అదృష్టమన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ మండలకేంద్రంలో గిరిజన్‌భవన్‌ల నిర్మాణాలకు కృషిచేస్తున్నట్టు వివరించారు. ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-పాడేరు నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తున్నానని, దానికితోడు తనకు అన్నివిధాలా సహకరించే ఎంపి గొడ్డేటిమాధవి తనకు దొరకడం తన అదృష్టమన్నారు. తామిద్దరమూ తమతండ్రులకుగల పేరుతో రాజకీయ ఆరంగేట్రం చేసామని, ప్రజలకు మరింతసేవచేసి ప్రజల్లో తమ తండ్రులపేరును నిలబెడుతూనే, తమ మార్క్‌ను చూపించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు మాట్లాడుతూ-గిరిజన్‌భవన్ అందరు గిరిజనులదనీ, దీనిని అందరూ వినియోగించుకోవచ్చుననీ, దీనికి కృషిచేసిన ఎంపి,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నేనుసైతం ఛారిటబుల్‌ట్రస్టు అధ్యక్షుడు కె.శివప్రసాద్ మాట్లాడుతూ-ప్రజావసరాలు తీర్చడానికి ఎన్ని నిధులైనా వెచ్చించడానికి ఎంపిమాధవి సిద్ధంగా ఉన్నారని, తమకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సహకారం మెండుగా ఉందన్నారు. కాగా గిరిజన్‌భవన్ నిర్మాణంపట్ల గిరిజనులు, గిరినోద్యోగులు హర్షంవ్యక్తంచేసారు. కార్యక్రమంలో జెడ్పీటిసీ వారానూకరాజు, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, స్థానికసర్పంచ్ పీటాసింహాచలం, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, చింతపల్లి జెడ్పీటిసి పోతురాజుబాలయ్య, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, వైసిపినేతలు పొట్టికపోతురాజు, నర్సిక్రిష్ణ, నర్సికిరణ్, పాటిశేఖర్, లాలంశేఖర్, నర్సింహమూర్తి, ఎంపిటిసి బిడిజానఅప్పారావు, తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ మేరీరోజ్, ఎంఇఓ బోండనాయుడు, ఎస్ఎంఐ డిఇ,జెఇ రామకృష్ణ, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సరస్వతి, సచివాలయుద్యోగులు, వాలంటీర్లు, దౌనూరుసర్పంచ్ పొట్టికభవాని, వైసిపినేత గోకిరిచిన్నారావు, గిరిజనోద్యోగులసంఘనేతలు ఒ.సత్యనారాయణ, సత్యారావు, ఫణీంద్ర, నర్సిపాపారావు, దుమంతిసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అందులేరు, ఇందులేరు.. అని సందేహం వలదు..ఎందుచూసినా అందుకలరు..

### -ఎంపి భర్త శివప్రసాద్

కొయ్యూరు, జూన్10, ప్రభాతవార్త



ఇందులేరు అందులేరని సందేహం వలదు, ఎందెందు వెతికినా అతను అందందుకలరు..అతనే అరకు ఎంపి గొడ్డేటిమాధవి భర్త శివప్రసాద్ సారు. ఎంపిభర్తగా ఎంతో ఆర్భాటంగా, హంగామాగా ఉండేఅవకాశం, అధికారం తనకున్నా అది వదులుకుని ఏ కార్యక్రమంలోనైనా ప్రజలతో మమేకమైపోవడం అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త శివప్రసాద్ నైజం. నిత్యం తనవంతుగా ఏదోఒక సేవాకార్యక్రమంచేస్తూనే ప్రజల్లో నేనుసైతం ఉన్నానంటూ ప్రత్యేకగుర్తింపు తెచ్చుకున్న శివప్రసాద్, ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమం జరిగినా తన సతీమణి ఎంపిమాధవితో పాల్గొన్నప్పటికీ కార్యక్రమం విజయవంతానికి అతను పడేశ్రమ అంతాఇంతాకాదు. తను చెప్పితే చేసేవారు చాలామందే ఉన్నప్పటికీ ఎవరి మనసు నొప్పించకుండా ప్రతిపనిని తానే చేసుకుంటూ అన్నింటిలో ఉన్నాననిపించుకోవడం అతనికి అలవాటు. శనివారం మండలకేంద్రంలో జరిగిన ఒకకార్యక్రమం అనంతరం స్థానికవైసిపినేత నర్సిక్రిష్ణ ఇంట్లో జరిగిన అతిథులవిందులో శివప్రసాద్ స్వయంగా అందరికీ వడ్డనచేసి తననైజాన్ని మరోసారి చాటుకున్నారు..అందరి మనస్సూ దోచుకున్నారు.

## తెలుగు టాలన్స్ జోరు..

ఆరిలోవ, జూన్ 10, ప్రభాతవార్త

ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్‌ఎల్)లో తెలుగు టాలన్స్ జోరుసాగిస్తుంది. తొలి సీజన్లో తెలుగు టాలన్స్ వరుసగా రెండు విజయం నమెదు చేసుకుంది. రెండవ మ్యాచ్‌లో గోల్డెన్ ఈగల్స్ ఉత్తరప్రదేశ్ పై మెరుపు విజయం సాదించింది. ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ 40-38తో గెలుపొందింది. గోల్డెన్ ఈగల్స్ తొలి పది నిమిషాల ఆటలో ముందంజలో నిలవగా చివర్లో పుంజు కుంది. టాలన్స్ కీలక ఆటగాళ్లు దేవిందర్ సింగ్ భల్లార్, అనిల్, రాఘులకు తోడు విశాల్ హాదియ సైతం జోరందుకున్నాడు. దీంతో 18-18 వద్ద స్కోరు సమం చేసిన తెలుగు టాలన్స్ .. ఇక అక్కడ్నాంచి మ్యాచ్‌లో ఆధిపత్యం చెలాయించి దూకుడు కొనసాగించారు. పెనాల్టీల రూపంలో గోల్డెన్ ఈగల్స్ విలువైన గోల్స్ నమోదు చేసి 37-39 తో గట్టి పోటి ఇచ్చారు. చివరి నిమిషంలో కాస్త ఉత్కంఠ కనిపించినా అందివచ్చిన పెనాల్టీని గోల్‌గా మలిచిన టాలన్స్ 40-38 తో రెండు గోల్స్ తేడాతో గోల్డెన్ ఈగల్స్ ఉత్తరప్రదేశ్ పై ఘన విజయం సాధించింది. తెలుగు టాలన్స్ కీలక ఆటగాడు దేవిందర్ సింగ్ భుల్లార్ కుగోల్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.


**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం 100/2023/జెఎ/యుఎల్‌సి/ తేది 05-05-2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామకాపరస్తులు శ్రీ పడాల సునీత తండ్రి పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబర్లు | సర్వే నెం. | విస్తీరణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 214 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దారు, గాజువాక



**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం 101/2023/జెఎ/యుఎల్‌సి/ తేది 05-05-2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామకాపరస్తులు శ్రీ పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి తండ్రి లేటు శ్రీరామ రెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబర్లు | సర్వే నెం. | విస్తీరణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 212 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దారు, గాజువాక

## పదవుల్లో బీసీలకు పెద్దపీట

5వ పేజీ తరువాయి

వేయించుకొని గుడ్లు తేలేస్తే ఎలా అని అన్నారు. గుడ్లు వేయించుకున్నంత మాత్రాన గండరగండలు అవుతారా అని ప్రశ్నించారు.

**కృత్రిమ మేధ వినియోగానికి కేంద్రం నియమ నిబంధనలు పెట్టాలి**

కృత్రిమ మేధ సంబంధించి అనేక పుకార్లు, భయాలు ప్రజల్లో ఉన్నాయని విజయసాయి రెడ్డి అన్నారు. కృత్రిమ మేధ కారణంగా చాలా ఉద్యోగాలు ప్రైవేటు పరం కానున్నాయని కొందరు భావిస్తే ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఇంటర్నెట్ వినియోగదార్లు అనేకరకాల మోసాలకు గురవుతారని, బాధితులు అవుతారని మరికొందరు భావిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్రం కృత్రిమ మేధ వినియోగానికి సంబంధించి నియమ నిభంధనలు రూపొందించాలని సూచించారు. అప్పుడే అది సన్మార్గంలో ఉపయోగించబడుతుందని విజయసాయిరెడ్డి అన్నారు.

## నిరుపమాన సేవలు అందించేందుకే అభివృద్ధి భవనాలు ఏర్పాటు చేశాం

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అభివృద్ధి భవనలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. చిన్నారుల కోసం రూ. 9.50 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడీ భవన కేంద్రం-2ను చిన్నారులతోను రైతులకు గ్రామంలోనే వ్యవసాయం పట్ల సంపూర్ణ సేవల నిమిత్తం 21.80 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రాన్ని రైతుల చేత ప్రారంభం చేయించిన తదుపరి ప్రభుత్వ ఖరీఫ్ సీజన్‌లోని సబ్సిడీ వరి విత్తనాలను రైతులకు మంత్రి పంపిణీ చేశారు. రోగులకు మెరుగైన ఆరోగ్య సేవల కోసం గ్రామస్తులకు 17.50 లక్షల రూపాయలతో వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని గ్రామస్తులకు మెరుగైన పౌర సేవలు అందించే దిశగా 40 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభోత్సవం చేయించారు. అనంతరం యం అలమండ గ్రామంలోను నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ కర్రి సత్యం మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, మండల ఎంపిడిఓ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు పలువురు మండల గ్రామస్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై కక్ష కట్టిన వైసీపీ ప్రభుత్వం

5వ పేజీ తరువాయి

జరుగుతుంది. ఎంపీ అవినాష్‌రెడ్డి అరెస్ట్ విషయంలో బీజేపీ పాత్రపై ప్రజల్లో అనుమానాలున్నాయని అన్నారు. ఆదివారం విశాఖకు వస్తున్న అమిత్‌షా దీనిపై స్పష్టత ఇవ్వాలి అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై స్పష్టమైన ప్రకటన చేయ్యాలి రైల్వే జోన్ ఎంతవరకూ వచ్చిందో అమిత్‌షా చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలున్న 137 కులాల్లో ఇంకా 89 కులాలకు చెందిన బిసిలు అసెంబ్లీలో వెళ్లడం, బిసిల కోసం టీడీపీ కట్టుబడి ఉంది అందుకే చంద్రబాబు మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చారు. ట్రూ అప్ చార్జిల పేరుతో ప్రజలపై మళ్ళీ విద్యుత్ భారం మోపింది అన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేసింది వైసీపీ సర్కార్ పెట్టిన 54 బిసి కార్పొరేషన్‌లు ఉత్సవ విగ్రహాలుగా మారాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు 10 శాతం తగ్గించారు. బీసీల కోసం విజయవాడలో ఈనెల 12 నుంచి కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్‌లో టీడీపీ హయాంలో బీసిలకు ఓ ఊరట కలగనుంది. బీసీలకు టీడీపీ రక్షణగా ఉంటుందని చెప్పారు. శాసనసభ మాజీ సభ్యులు దక్షణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు గండి బాబ్జి మాట్లాడుతూ జగన్ బటన్ నొక్కినప్పుడల్లా చార్జీలు పెరుగుతున్నాయి. జగన్ బటన్ నొక్కినప్పుడుల్లా చార్జీలు పెరుగుతున్నాయి జగన్ బటన్ నొక్కుతుంటే ప్రజలు భయపడిపోతున్నారు. రివర్స్ టెండర్ పేరుతో కమిషన్‌లకు డోర్లు ఓపెన్ చేశారు అని అన్నారు. జగన్ స్మార్ట్ మీటరల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నాడు కమిషన్లు కొట్టడం కోసం షిర్డిసాయి కంపెనీ పుట్టింది అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అప్పులు పెరుగుతున్నా జగన్‌కు బాధలేదు హంతకుడు అవినాష్‌రెడ్డి కంపెనీకి దోచి పెడుతున్నారు అని అన్నారు. రాష్ట్రాన్ని విద్యుత్ పరంగా సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్‌లోనే 58వేల కోట్ల అప్పు అంటే పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. మీటర్లు చూడకుండా బిల్లులు వేసి ప్రజల్ని దోచేస్తున్నారని అన్నారు. జగన్ బటన్ నొక్కుతుంటే ప్రజలు భయపడిపోతున్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం

5వ పేజీ తరువాయి

నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇంటి వద్దకే వైద్యం అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని అందులో భాగంగా సుమారు 1కోటి 10 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి పేదవానికి కూడు గుడ్డ మంచి వైద్యం అందించడమే జగనన్న ప్రధమ కర్తవ్యమని తెలిపారు. అనంతరం నగర్ మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందుతుందని నగర పరిధిలో ప్రతి వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారని ఈ ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా కొన్ని వైద్య పరీక్షలతో పాటు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక పేదవాడు వైద్యం చేసుకోవాలంటే ఎంతో ఖర్చు అవుతుందని మన జగనన్న ప్రభుత్వంలో పైసా ఖర్చు లేకుండా ఇంటి వద్దకే వైద్యం అందుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పనతో పాటు సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ముఖ్యమంత్రి ఆహార్రాత్రులు కష్టపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రాజు, అల్లు శంకరరావు, సాడి పద్మారెడ్డి, వావిలపల్లి ప్రసాద్, సారిపిల్లి గోవింద్ ఆళ్ల లీలావతి ఉషాశ్రీ చల్లా రజిని వార్డు ఇంచార్జి నీలి రవి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్ధార్ ఆదేశాలు విద్యుత్‌శాఖ ఖేఖాతర్

5వ పేజీ తరువాయి

తక్షణమే ఆపివేయాలని ఆదేశాలు జారీచేయడంతో పాటు ఈ చెరువులు సాగుచేసే యాజమాన్యంపై సివిఇల్‌క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తహశీల్ధార్ నోటీసులు కూడా జారీ చేశారు. తక్షణమే విద్యుత్ కనెక్షన్‌లు తొలగించాలని విద్యుత్‌శాఖ అధికారులను తహశీల్దార్ జయప్రకాష్ ఆదేశించారు. ఈ ఆదేశాలమేరకు విద్యుత్‌కనెక్షన్‌లను గతరోజు శుక్రవారం విద్యుత్‌శాఖ అధికారులు తొలగించారు. ఎటువంటి అనుమతులు లేని చెరువులో అసలు సాగు చేయరాదని ఒకపక్క అధికారులు ఆదేశించినప్పటికీ చెరువుల యజమాని విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడుకుని మీరు తొలగించిన విద్యుత్ కనెక్షన్‌లలో రొయ్యలసాగు ఉందని విద్యుత్ లేకపోతే సాగు నాశనం అవుతుందని తనకు 15రోజులు గడువు ఇవ్వాలని ఈలోపు నేను చెరువుకు సంభందించిన అన్ని రికార్డులను సబ్మిట్ చేస్తానని విద్యుత్‌శాఖ అధికారులకు హామీ ఇవ్వడంతోవిద్యుత్‌శాఖ అధికారులు ఒక్కనిమిషం ఆలస్యం చేయకుండా తొలగించిన విద్యుత్ కనెక్షన్‌లను ఇచ్చేసారు. వాస్తవానికి ఈ చెరువుల యజమాని నిభంధనల ప్రకారం చెరువు ఉంటే రికార్డులు రెవెన్యూశాఖ అధికారులకు సబ్మిట్‌చేసి వారి అనుమతి పొందాలి. అప్పుడు అధికారులు విద్యుత్‌శాఖ అధికారులకు కనెక్షన్ ఇవ్వమంటే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. కానీ రూల్సుకు విరుద్దంగా విద్యుత్‌శాఖ వ్యవహరించిందని గ్రామసర్పంచ్ వంకావెంకటరమణ విద్యుత్‌శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు రొయ్యలచెరువు యాజమాన్యం ద్వారా అమ్యామ్యాలు మింగి విద్యుత్‌కనెక్షన్ ఇచ్చారని గ్రామస్తులు ఆరోపించారు. తక్షణమే విద్యుత్‌కనెక్షన్ తొలగించకపోతే ఆందోళన చేపడతామని రాజానగరం-వెంకటనగరం గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ఉప్పునీటితో రోజూ ఇబ్బందిపడుతున్న తమగ్రామస్థుల గోడు పట్టించుకోకుండా అధికారులు డబ్బులకు కక్కుర్తిపడి ఇంతదారుణంగా వ్యవహరిస్థారా అని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై విద్యుత్‌శాఖ ఏడిఈ లక్ష్మీనారాయణను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాజానగరంలో రొయ్యలచెరువు విద్యుత్‌కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. రొయ్యలచెరువులో రొయ్యలు సాగవుతున్నందున విద్యుత్ లేకపోతే రొయ్యలు చెరువు పాడైపోతుందని రొయ్యల యజమాని ఇచ్చిన లేఖ మేరకు ఉన్నతస్థాయి విద్యుత్‌శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారన్నారు. 15 రోజుల్లోగా రొయ్యల చెరువుకు సంభందించిన రికార్డులన్నీ విద్యుత్‌శాఖకు పొందుపరుస్తారని హామీ ఇచ్చారని అన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు చెపుతున్న కుంటిసాకులపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తహసిల్దార్ చెప్తే విద్యుత్ కనెక్షన్ తొలగించిన విద్యుత్‌శాఖ అధికారులు అదే తహసిల్దార్‌ను సంప్రదించకుండా విద్యుత్‌శాఖ అధికారులు ఎలా కనెక్షన్ ఇచ్చారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే రొయ్యలసాగు చేస్తున్న యజమానిపై తహసిల్దార్, మత్స్యశాఖ అధికారులు సాగునిలిపివేసి నోటీసులో పేర్కొన్న విధంగా సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా సర్పంచ్ వంకా వెంకటరమణ పేర్కొన్నారు.

## డాల్ఫిన్‌నోస్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్ఎం అనూప్ సత్పతి

జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త

స్థానిక దొండపర్తిలోని డాల్ఫిన్‌నోస్ కాలనీలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను డివిజనల్ రైల్వేమేనేజర్ అనూప్‌సత్పతీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా సమస్యలు, విద్యుత్ కోతలతో ప్రజలకు అసౌకర్యం కలగుతొంది. ఎలక్ట్రికల్ (జనరల్) అధికారులతో పాటు డిఆర్ఎం కాలనీ ప్రజలతో వారి మనోవేదనలను అర్థం చేసుకున్నారు. విద్యుత్ కోతలకు గల కారణాలను డిఆర్ఎం అనూప సత్పతి అడిగి తెల్సుకున్నారు. సాయంత్రంలోగా అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మరింత విశ్వసనీయమైన విద్యుత సరఫరా ఆవశ్యకతను గుర్తించి, అధిక శక్తిగల ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర ఎలక్ట్రికల్ పరికరాల సేకరణను కూడా ఆయన చూసి ఆదేశించారు. డిఆర్ఎం ఎలక్ట్రికల్ పరికరాలు, ఫీడర్‌లైన్ల నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఈ ప్రాంతాలపై తక్షణం దృష్టిపెట్టాలని ఆదేశించారు. రెండురోజుల్లో విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అనంతరం శ్రీలనూప్‌సత్పతి నివాసితులు ఇంధన సంరక్షణ పద్ధతులను అవలంబించాలని, ఎసి యూనిట్లకోసం అనుమతులు పొందేందుకు నియమాలు, నిబంధనలకు కట్టుబడి ఉండాలని సూచించారు. విద్యుత్ పరికరాలను ఓవర్‌లోడ్ చేయడం, వైఫల్యాలకు కారణమయ్యే అనధికార కనెక్షన్‌లను నివారించాలని ఆయన వారిని కోరారు. అనధికార కనెక్షన్‌లను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహిస్తామని, ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని డిఆర్ఎం నివాసితులకు తెలియజేశారు. డిఆర్ఎం అనూప్‌సత్పతి నుంచి ఆకస్మిక తనిఖీ మరియు తదుపరి ఆదేశాలు డాల్ఫిన్‌నోస్ కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించడం, భవిష్యత్‌కోసం మరింత విశ్వసనీమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

## ఆక్రమణలను అరికట్టండి

5వ పేజీ తరువాయి

తమ ప్రతాపాన్ని చూపిస్తూ వాటిని తొలగిస్తున్నట్లు చెపుతున్నారు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి షెడ్‌వేసి నెలకు రూ15 వేలు అద్దెవసూలు చేస్తున్న ఒక యజమాని పట్ల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తున్నట్లు అంటున్నారు. రోడ్డుకు అటూ ఇటూ అక్రమించి వ్యాపారాలు సాగించేవారిపై అధికారుల చర్యలు లోపించాయంటున్నారు. మున్సిఫల్, ఎంఆర్ఓ కార్యాలయం, రిజిష్టర్ కార్యాలయం వద్దే షెడ్‌లు నిర్మించుకుని యధేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్న వారిపట్ల అధికారులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపిస్తున్నారు. రోడ్డుస్థలం విశాలంగా ఉండాలని అలాకాకుండా ఆక్రమణలతో ఇరుగ్గా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు కడు వర్ణణాతీతంగా నెలకొంటు న్నట్లు తెలియచేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు సమగ్ర దృష్టిసారించి నిభంద నలకు విరుద్ధంగా ఉన్న ఆక్రమణలు తొలగించాలంటూ వీరంతా కోరుతున్నారు.

## సుస్థిర పర్యావరణ కోసం ప్రత్యేక ప్రాజెక్ట్

విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

సుస్థిర పర్యావరణ కోసమే ఓ ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టామని అందుకోసమే ఈ ఆటోల వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి విశాఖ జిల్లా ఇన్చార్జి విడదల రజిని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణకు నగరంలోని బీచ్‌రొడ్డులో శనివారం ఈ ఆటోల్ని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి ఎమ్మెల్యేలు అవంతి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి ఆదీప్‌రాజ్ వియంఆర్‌ఇడిఏ చైర్మపర్సన్ అక్రమాని విజయనిర్మల నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కలెక్టర్ డా. ఏమల్లికార్జున జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మతో కలిసి ప్రారంభించారు. ఆసియాకు చెందిన అర్బన్ క్లయిమేట్ చేంజ్ రెసిలెన్స్ ట్రస్ట్ ఫండ్ విశాఖ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధి కింద డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడిబీ) నిధులతో ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. వీసీఐసీడీపీ పథకంలో భాగంగా నాలుగు స్వైపింగ్ కమ్ సర్వీస్ స్టేసన్లను ముడసర్లోవ శాంతిఆశ్రమం, టౌన్‌కోత్తరోడ్డు ప్రాంతాల్లో నిరి ్మంచినట్టు తెలిపారు. అంతేకాకుండా 180 లిధియంఅయాన్ స్మార్ట బ్యాటరీలను సిద్ధం చేశామన్నారు. ఏడీపీ డీజీ మనీలా సమా జీ 20 ప్రతినిధులు ఇప్పటికే ఆయా కేంద్రాల్ని సందర్శించారని గుర్తు చేశారు. సాలిడ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం స్వైపింగ్ స్టేషన్లను ఈ ఆటోల్నీ ప్రారంభించామన్నారు. అంతేకాకుండా ఆటోల ప్రతే ్యకతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు అదనపు కమిషనర్ డా.వై శ్రీనివాసరావు పర్యవేక్షణ ఇంజనీర్ రవి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కమిటీ సభ్యులు



అగనంపూడి , జూన్ 10, ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆ నలుగురు పథకం కింద 15వేల రూపాయులు ఆర్థిక సహాయంగా ఇటీవల మృతి చెందిన యూఈ ఆర్ ఎస డిపార్ట్మెంట్ ఉద్యోగి సిటూ నాయకుడు ఉప్పల కన్నారావు కుటుంబ సభ్యులకు చెక్కును శనివారం అగనంపూడి నిర్వాసిత కాలనీ దిబ్బపాలెంలో కమిటీ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు కోశాధికారి ఉండవల్లి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఉక్కు కార్మాగారంలో ఓబి సి ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఆపత్కాలంలో అన్ని విధాలుగా ఉద్యోగులను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రామ పెద్దలు యలమంచిలి అప్పారావు మాట్లాడుతూ ఓబిసీ అసోసియేషన్ సభ్యులకు చేస్తున్న సేవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉప్పలి దిలీప్‌కుమార్, మాడిస వెంకటరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె గౌరీ శంకర్రావు, సంఘం సభ్యులు కె కృష్ణమూర్తి జి బిసత్యనారాయణ, పూర్ణచంద్రరావు, మరిడయ్య వై కృష్ణారావు, యలమంచిలి వెంకటరావు కొయ్యి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి తోడపెద్దు సంబరం

అగనంపూడి , జూన్ 10, ప్రభాతవార్త



అగనంపూడి పెనమడక గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి తొడపెద్ద సంబంరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగలలో తోడపెద్ద విశిష్టత గురించి వివరించారు. గాజువాక వైఎస్ఆర్సిపీ యూత్ ప్రెసిడెంట్ ఏదురు రాజేష్, స్థానిక నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 69వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



గాజువాక, జూన్10, ప్రభాతవార్త.

జీవీఎంసీ 69వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపనలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. నాతయ్యపాలెంలో పాత పంచాయితీ ఆఫీసు వద్ద కమ్యూనిటీ హాల్‌కు 20లక్షలు, హరిజనజగ్గయ్యపాలెం శ్మశానవాటికలో వెయిటింగ్ హాల్‌కు 50లక్షలు, షీలానగర్ గ్రంధాలయం వద్ద మహిళలకు కమ్యూనిటీ హాలుకి 20లక్షలు, కాపు తుంగ్లాం వద్ద కమ్యూనిటీ హాల్‌కు 20లక్షలు, చుక్కవానిపాలెం స్కూల్ వద్ద కమ్యూనిటీ హాల్‌కు 20లక్షలు, తుంగ్లాం దోభిఖానా వద్ద రజకులకు కమ్యూనిటీ హాల్‌కు 20లక్షలు, తుంగ్లాంలో సిమ్మెంట్ రోడ్డుకు 20లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయిని ఎమ్మెల్యే తెలిపారు. వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవం

గాజువాక, జూన్10, ప్రభాతవార్త



పెదగంట్యాడ నెల్లిముక్కు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాలయంలో ధ్వజస్తంభమును శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి వెంకటరమణారెడ్డి పాల్గొని ధ్వజస్తంభన చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పులి వెంకటరమణారెడ్డి గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, గొందేశి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



గాజువాక, జూన్10, ప్రభాతవార్త

గాజువాక స్టీల్ సిటీ నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు నమ్మి గౌరీశ్వరరావు ఆధ్వర్యంలో 59వ వార్డు హిమాచల్‌నగర్ శ్రీ పెంటమాంబ అమ్మవారి ఆలయం పక్కన గ్లోబల్ లయన్, యుగాస్టార్ నందమూరి బాలకృష్ణ 63వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడకల్లో ముందుగా భారీ కేక్ కటింగ్ చేసి అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుర్రె సురేష్‌యాదవ్, ముంగర నరేంద్ర, రామ్మోహన్, పల్లా యుగంధర్, పల్లా శ్రీనివాస్, పొట్టి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 67వ వార్డులో బోర్ ప్రారంభం

గాజువాక, జూన్10, ప్రభాతవార్త



జీవీఎంసీ 67వ వార్డు కృష్ణానగర్ కొండ వాలు ప్రాంతం కావడంతో ప్రజలు మంచినీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి దృష్టికి తీసుకెళ్లగా ఆమె ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి చెప్పి నిధులు మంజూరు చేయించి బోర్ వేయించారు. ఈ బోర్‌ను శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పల్లా పెంటారావు, కె.భీమరాజు, వెంకటేశ్, వై.అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్డంగి విద్యుత్ లైన్‌ఇన్‌స్పెక్టర్ బదిలీ

రాజవొమ్మంగి, జూన్ 10, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జామి వెంకట్రావు విలీన మండలంలో గల నెల్లిపాక సెక్షన్‌కు బదిలీపై వెళ్ళారని రాజవొమ్మంగి ఏపిఇపిడిసిఎల్ ఇన్‌చార్జి ఏఇ గంటి సురేష్‌కుమార్ తెలిపారు. ఆప్రాంతంలో నుండి వచ్చిన లైన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ విదుల్లోకి చేరారని శనివారం సురేష్‌కుమార్ వెల్లడించారు.

## అనితకు టికెట్ ఇస్తే మేం చెయ్యం

పాయకరావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త



గతంలో టిడిపి జనసేన బిజెపి పొత్తులో వంగలపూడిఅనితను అసెంబ్లీ అభ్యర్థిగా నిలబెట్టారని

అయితే తీరా గెలిచాక తనమీదే ఆత్యాచారం కేసు పెట్టడం జరిగిందని ఎట్టకేలకు అప్పటి మంత్రి గంటాశ్రీనువాసరావు వాస్తవాలు గుర్తెరిగి తనను కాపాడటం జరిగిందని అటువంటి అనితకు ఇక్కడ టికెట్ ఇస్తే మేం ఎలాచెయ్యగలమని జనసేన సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి అన్నారు. శనివారం నామవరంలో వారాహియాత్ర జయప్రదం చేసే క్రమంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసారు. ఈసందర్భంగా గెడ్డంబుజ్జి మాట్లాడుతూ గతంలో అప్పట్లో పొత్తులో అధిష్టానం అదేశాలమేరకు ఏపార్టీకి ఇచ్చినా చేయాలని అనడంతో ఆమె గెలుపులో కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. గెలిచిన అనంతరం తనపై అత్యాచారం కేసుపడితే అప్పటి మంత్రి గంటాశ్రీనువాసరావు ఆదుకోవడంతో కేసునుంచి గట్టెక్కానని లేకపోతే ఆకేసులో ఇరుక్కోవడం జరిగేదన్నారు. పిఎల్‌పురంలో 250ఎకరాలపై సిట్‌కు కంప్లెంటుచేయడం అలాగే మాఆస్తులపైకి కూడా రావడం జరిగిందన్నారు. ఈ నేపధ్యంలో పొత్తులో భాగంగా అనితకు అసెంబ్లీటికెట్ ఇస్తే ఏవిధంగా చేయగలమన్నారు. ఇంతగా ఇబ్బందిపెట్టిన అనితకు టికెట్ ఇస్తే చేద్దామా అంటూ గెడ్డంబుజ్జి కార్యకర్తలను అడగడంతో వద్దంటూ జనసేన కార్యకర్తలు నినాదాలతో తమ అభిప్రాయాలు తెలియచేసారు. అనితకు తప్ప ఎవరికి టికెట్ ఇచ్చానా అధిష్టానం నిర్ణయంనకు కట్టుబడి ఆఅభ్యర్థి గెలుపుకు కృషిచేస్తామని గెడ్డంబుజ్జి తెలియచేసారు.

## అధిక ఉష్ణోగ్రతల కారణంగా వేసవిసెలవులు పొడిగించండి

### ఎపిఎస్సీఆర్‌సిపి సభ్యుడు సీతారాం

జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఈనెల 12 నుండి అన్ని పాఠశాలలు వేసవిశెలవుల అనంతరం పున:ప్రారంభంకానున్న నేపథ్యంలో వేసవి ఉష్ణోగ్రతలు అధికస్థాయిలో నమోదౌతున్నకారణంగా సెలవులను ఈనెలాఖరువరకు పొడిగించాలనికోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు బొత్ససత్యనారాయణ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, విద్యాశాఖ కమిషనర్‌లకు లేఖరాసినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌సభ్యులు డా.గొందుసీతారాం తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని బాలల సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతనిధులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి తన కమిషన్‌కు వేసవి తీవ్రత, అధిక ఉష్ణోగ్రతల నమోదు దృష్ట్యా వేసవి శెలవులును పొడిగించేల ప్రభుత్వానికి కమిషన్ తరుపునసిఫార్సులు చేయాలని కోరుతూ అధిక సంఖ్యలో లేఖలు అందుతున్న విషయాన్ని గుర్తుచేసారు. దీన్ని దృష్టిలోపెట్టుకుని ప్రభుత్వం పాఠశాలలు ఈనెల 12 నుంచి పున:ప్రారంభించనున్న దృష్ట్యా సెలవులు ఈనెలాఖరువరకు పొడిగించాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రభుత్వాన్ని కోరినట్టు తెలిపారు.

## 12వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ముఖ్యఅతిధులుగా మేయర్, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్



ఆరిలోవ, జూన్ 10, ప్రభాతవార్త

జీవీయంసీ 12వ వార్డు పరిధిలోగల కనకదుర్గనగర్, రాజేంద్రనగర్, దుర్గానగర్‌లో శనివారం వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో సీసీ రోడ్లుకు, డ్రైన్లుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరై పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ ప్రతి వార్డును మౌలిక వసతుల కల్పనలో జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ఇప్పటికే కనకదుర్గనగర్‌లో 5.86 లక్షలు, రాజేంద్రనగర్‌లో 5.91 లక్షలు, దుర్గానగర్‌లో 8.22 లక్షలు వ్యయంతో సీసీ రోడ్లుకు, డ్రైన్లుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయం ఇంజనీర్ అప్పాజీ, సచివాలయం సెక్రటరీల, వైసీపీ సీనియర్ నాయకలు సత్తిమందారెడ్డి, బాలరాజు, బొట్ట కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త



ప్రముఖ సినీ నటుడు, టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకుని శనివారం సాయంత్రం 55వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి హాజరైన అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలకృష్ణ మరిన్ని జన్మదినాలుచేసుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా రాజకీయంగా మరింతగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో 55వ వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబు, ఈ.ఈశ్వరరావు, ఎం.దేవి, ఎం.చలపతి, బి.శ్రీకాంత్, జి.లక్ష్మి, పి.చింతల్లమ్మ, ఎం.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడంలోనే మనసుకు తృప్తి

జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త



పేదల ఆకలి తీర్చడంలోనే మనసుకు తృప్తి, ఆనందం కల్గుతాయని దళితసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు అన్నారు. కంచరపాలెం రాంజీ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పేదలకు అన్నదానం చేసారు. అన్నార్దుతలకు నేరుగా వడ్డించి తృప్తిచెందానని గొల్లమాల అప్పారావు పేర్కొన్నారు. రాంజీ అభ్యుదయ సేవా సంఘం అనేక సేవాకార్యక్రమాలతోపాటు ప్రతి శనివారం పేదలకు అన్నదానంచేయడం ఆదర్శనీయమన్నారు. దళితుల అభ్యున్నతితోపాటు, అనేక సేవాకార్యక్రమాలు చేపడుతున్నామని గొల్లమాల అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంజీ అభ్యుదయ సేవాసంఘం ప్రతినిధులు, దళిత సేన సెక్రటరీ పట్నాల ఝూన్సీ, నగర అధ్యక్షుడు పుచ్చాకామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తాటిపూడిసీతారాం, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యులు బుద్దనాగజగదీశ్వరరావు ఆద్వర్యంలో నటసింహం హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను బాలకృష్ణ అభిమానులు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించి కేక్‌కట్‌చేసి డాక్టర్ నారాయణరావు పొలిమేర నాయుడు తినిపించారు. ఈ సందర్భంగా పేదవాళ్ళకు చీరల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ తెలుగుసినిమా ఇండస్ట్రీలో ఎన్టీరామారావు తర్వాత అంత గొప్ప నటుడు నందమూరి బాలకృష్ణ తప్పమరి ఎవరూ లేరని అంతేకాకుండా ప్రజలకు సేవచేయడంలో కూడా ఆయన ముందుంటాడని వారితల్లిగారి పేరుమీద బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా పేదప్రజలకు ఎంతో సేవచేస్తున్నారని తనని నమ్మి ఓటేసిన హిందూరురం నియోజకవర్గం ప్రజలకు తన సొంత నిధుల ద్వారా రెండు రూపాయలకే అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారని జగదీష్ అన్నారు.


## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం 102/2023/జెఏ/యుఎల్‌సి/ తేది 05-05-2023

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామకాపరస్తులు శ్రీ పడాల శ్రీకాంత్ రెడ్డి తండ్రి పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబర్లు | సర్వే నెం. | విస్తీరణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 213 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్ధారు, గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం 103/2023/జెఏ/యుఎల్‌సి/ తేది 05-05-2023

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామకాపరస్తులు శ్రీ పడాల సునీత తండ్రి పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబర్లు | సర్వే నెం. | విస్తీరణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 215 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్ధారు, గాజువాక



## బుద్ధ జ్యోతికిరణ్‌ని అభినందించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

పాడేరు, జూన్ 10,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరి లో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన బుద్ధ జ్యోతి కిరణ్‌ని అభినందిస్తూ జ్ఞాపికతో పాటు ప్రసంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ సభ్యత్వ, హౌస్ మ్యాపింగ్‌ని వేగవంతంగా పూర్తి చేయాలని చంద్రబాబు సూచించారని బుద్ధ జ్యోతి కిరణ్ పేర్కొన్నారు.

## ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కింది

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ధ్వజం

పాడేరు, జూన్ 10, ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం పెదబయలు మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజక వర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఇబ్బంది తప్ప ఒరిగిందేమి లేదని గ్రామాలలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసారని ఎక్కడ చూసిన సమస్యలే దర్శనం ఇస్తున్నాయని రాష్టంలో కరెంటు కోతలు అధికామయ్యని రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు ఏపీలో లోటు విద్యుత్ నుండి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు నాయుడు మార్చారని కానీ 2022 నుంచి విద్యుత్ లోటు కనిపిస్తుందని కరెంటు కోతలతో ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారని జగన్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 2022లో పవర్ హాలిడే ప్రకటించారని విద్యుత్ కోతాలతో రైతులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్కువ ఓల్టేజి కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని పాదయాత్రలో రైతులకు 9గంటలకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి గెలిచినా తరవాత హామీని మరిచారాని గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాలలో విద్యుత్ కోతాలు అధికంగా ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం డిస్కమ్‌లు ఎదురుకుంటూ లోటును పుడ్చడానికి జగన్ సర్కార్ ప్రజలపై భారం మోపుతున్నారని ఎప్పుడు లేని విధంగా విద్యుత్ చార్జీలు పెంచుతూనే ఉన్నారని గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఎస్సి, ఎస్టీ కుటుంబానికి 200 యూనిట్ విద్యుత్ ఉచితంగా ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదని జగన్ ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పరని టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు ఒక్క రూపాయి పెంచింది లేదని వైసీపీ ప్రభుత్వం అధికారం వచ్చిన నాటి నుండి ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని వైసీపీ అధికారంలో వచ్చి నాలుగు యేళ్లు గడిచిన అభివృద్ధి సంక్షేమం ఎక్కడలేదని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని ప్రజలందరూ చంద్రబాబు నాయిడు ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ త్రినాథ్, అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు కూడా భూషణం రావు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు స్వీకరి వెంక టేష్ నారంజి ప్రసాద్, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ కర్ణ అచ్చిబాబు, మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరి, మాజీ ఎంపీటీసీ కటారి బాలం నాయుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, బత్తిరి రామారావు, లకే రాజారావు, లకే రామన్న దొర, కిముడు తిరుపతిరావు, సింహాచలం, నాగేంద్ర, నర్సింగరావు, కోన రాజారావు మేగిరాజు చందర్రావు, లైకోన్, పైసాబు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

బోయవాల్మీకి, బొంతి ఒరియా బీసీ కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చవద్దు

## రాష్ట్రపతికి, కేంద్ర ప్రభుత్వం, గిరిజన ఎంపీలకు విజ్ఞప్తి

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, జూన్ 10,ప్రభాతవార్త

ఢిల్లీ ఇందిరాగాంధీ ఎయిర్ పోర్ట్‌లో మన దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి బీజేపీ జాతీయ గిరిజన మోర్చా స్వాగత కార్యక్రమంలో జాతీయ గిరిజన మోర్చా పదాధికారులు, ఎస్టీ పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు సమక్షంలో పుష్పాలతో స్వాగతించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర గిరిజన అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు కెకెవివివి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ద్రౌపది ముర్ము కలిసి బీసీ కులాలకు చెందిన బోయి వాల్మీకి, బొంతి ఒరియాను ఎస్ట జాబితాలోకి చేర్చవద్దనీ, ఎస్టీపై పిఓ ఆక్ట్ కేసులు, జీఓ నెం.3, 1/70 ఆక్ట్ చట్టపై భద్రత కల్పించాలని వినతిపత్రం సమర్పించామన్నారు. ఆమె వెంటనే స్పందించి పరిశీలన చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు కురుశా తెలిపారు. బీజేపీ జాతీయ గిరిజన మోర్చా అధ్యక్షులు సెమిర్ ఒరన్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు కెకెవివివి సత్యనారాయణ రెడ్డి, జాతీయ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కలిమ్ రాం, జాతీయ గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు రామచందర్ నాయక్, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమహేశ్వరరావు, గిరిజన ఎంపీ, రాజ్యసభ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు వాసవి యూత్ ఆధ్వర్యంలో వాగ్దేవి పూజ

చోడవరం, జూన్ 10, ప్రభాతవార్త



జూన్ 12 నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో చోడవరం వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాగ్దేవి పూజ (సరస్వతి పూజ) కార్యక్రమం నిర్వహించనున్నట్లు క్లబ్ శనివారం తెలిపింది. ఈ పూజ కార్యక్రమంలో నర్సరీ నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన వచ్చున్నారు. అయితే పూజకు వచ్చిన విద్యార్థులు అందరూ పుస్తకాలు తెచ్చుకోవాలని సూచించారు. పూజ అనంతరం అమ్మవారి ప్రసాదంగా విద్యార్థులకు పెన్సిల్లు, రబ్బర్లు, షార్పులు, స్కేల్స్ మిఠాయిలు పంపిణీ చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి విన్నకోట రాజేష్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కాబట్టి చోడవరంలో గల విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## శివాలయానికి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మాడుగుల, జూన్ 10, ప్రభాతవార్త



మాడుగుల గ్రామంలో జవ్వాది గెడ్డ నుంచి శ్రీకృష్ణ భోపాలేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణానికి శనివారం ఎంపీపీ రామ ధర్మజ పనులు ప్రారంభించారు. ఇప్పటికే మాడుగుల గ్రామంలో లక్షల రూపాయలతో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవతో వివిధ రోడ్డు నిర్మాణం చేపట్టారు. తాజాగా రూ.15 లక్షలతో నిర్మిస్తున్న ఈ రోడ్డు నిర్మాణం వలన జవాదిగెడ్డ పరిసర ప్రాంత ప్రజలకు, శివాలయానికి వెళ్లే భక్తులకు రహదారి సౌకర్యం కల్పించినట్లయింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా మాడుగుల నియోజకవర్గంలో మంత్రి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవ మూలంగా అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం, గ్రామాల్లో లింకు రోడ్లకు మహార్దశ కలిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, వార్డు మెంబర్ వి.గణేష్, వైసిపి నాయకులు బి.శ్రీనివాసరావు, వై.హేమంత్ పాల్గొన్నారు.

## అమిత్‌షా సభను జయప్రదం చేయండి



మాడుగుల, జూన్ 10, ప్రభాతవార్త

బిజెపి అగ్రనేత కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈనెల 11న విశాఖ వస్తున్న సందర్భంగా ఆయన సభను విజయవంతం చేయాలని బిజెపి విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి పుక్కా గంగయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే విశాఖ రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆదివారం సా.4.30గం.కు సభ ప్రారంభం అవుతున్నాయి. కాబట్టి ఉమ్మడి విశాఖ జిల్లాలో గల పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు ఈ సభకు హాజరై విజయవంతం చేస్తారని పిలుపు. దేశవ్యాప్తంగా బిజెపి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇస్తూ ప్రధాని మోదీ పాలనకు సంఘీభావం తెలపాలని కోరుతున్నారు.



సినీ నటుడు బాలకృష్ణ జన్మదినం సందర్భంగా అభిమానులు నాగోతి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో మరికవలస శారదా నగర్ స్నేహ నేత్ర బ్లైండ్ వాళ్లకి స్వీట్లు, పళ్ళు, ఇచ్చి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు, బందరు, గణపతి, ఆర్.సురేష్, డి.శ్రీను, డి.ఉమ శంకర్, జేపీ రాజు తదితరులు పాల్గొన్నారు. (పీఎం పాలెం, ప్రభాతవార్త)

## విద్యుత్ వినియోగదారులను లూటీ చేస్తున్న ప్రభుత్వం

### పెంచిన విద్యుత్ చార్జీలపై మండిపడ్డ తెలుగుదేశం



మాడుగుల, జూన్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై తెలుగు దేశం పార్టీ తీవ్రంగా మండిపడింది. చార్జీలను పెంచుతూ ప్రభుత్వం విద్యుత్ వినియోగ దారులను లూటీ చేస్తుందని ఆ పార్టీ మాడుగుల నియోజవర్గ ఇన్‌చార్జి పివిజి కుమార్ మండపడ్డారు. శనివారం మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీలను పెంపును నిరసిస్తూ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కుమార్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి లూటీ అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారన్నారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ శిరిడి సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60 వేలు ధర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు 1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లలో రూ.18వేలు విలువగల దాన్ని రూ.30 వేలకు కొనుగోలు చేస్తూ ఖర్చు చేయబోయే 31 వేల కోట్లలో రూ.12 వేల కోట్లు కమిషన్ కొట్టేస్తున్నారు. వారాలు విద్యుత్ వినియోగదారులపై వేస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలు, అప్పుల బాదుడు, రూ.57,188 కోట్లకు పెరిగింది. ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంపుతో వినియోగదారులపై పాడిన భారాలు రూ.17.093 కోట్లు. 2014లో 22.5మి. యూనిట్ల లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలైంది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 10వేల మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచారు. విద్యుత్ ఇతర రాష్ట్రాలకు అమ్మేస్తాయికి ఎదిగామని నాడు కరెంటు కోతలు లేవు ధరలు కూడా పెంచలేదని చెప్పి అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక యూనిట్ అదనపు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదన్నారు. గోత్ర బాగా పెరిగిపోయాయి, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారు. పట్టణాల్లో ఎనిమిది గంటలు గ్రామాల్లో 12గం.లు కరెంటు కోత ఉండేది. ఈ స్థితిలో చంద్రన్న తను అనుభవం, కఠోర కష్టంతో మూడు నెలల్లోనే కరెంటు కోతల్ని నివారించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లోటును అధికమించి కోతలలేని 24గం.ల నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో జగన్ చేసింది సున్నా అని పీపీఏలు రద్దుచేసి సోలార్ పార్కులపై దాడులు చేయించారాన్నారు. చంద్రన్న జగన్ చేతిలో పెట్టిన విద్యుత్ ప్లాంట్లను సక్రమంగా నడుపుకుంటే ఈ సంక్షోభం ఉండేది కాదని ఇన్‌చార్జ్ పివిజి కుమార్ అన్నారు. ఇప్పటికైనా ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం కోతలు లేని కరెంటు ఇవ్వాలి, విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపైన ఒప్పందాల పైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలి, పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి, అవినీతి కోసం పెడుతున్న మోటార్లకు మీటర్లను ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివిజి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి కశిరెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ సబ్బవరపు రామునాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్ మెంట్ ఇన్‌చార్జి జూరెడ్డి రాము, క్లస్టర్ ఇన్‌చార్జెస్ కన్నూరు సూర్యనారాయణ, లెక్కల మల్లేశ్వరావు గ్రామ కమిటీ అధ్యక్షులు పైల నారాయణ మూర్తి, యూనిట్ ఇన్‌చార్జి రెడ్డి ప్రభాకర్ రావు, వాకాడ చిన్నా, దేముడుబాబు, సూరిబాబు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

యలమంచిలి, జూన్ 10, ప్రభాతవార్త

యలమంచిలి జాతీయ రహదారి పోతిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం రాత్రి తుని నుండి అనకాపల్లి వెళ్లే రోడ్డులో జరిగిన ప్రమాదంలో చిటికెల వరహాలుబాబు(46) మృతి చెందినట్లు రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపారు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం పోతిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద ట్రాక్టర్ను అతివేగంతో ఐచర్ వాహనం ఢీ కొనడంతో వరహాలు బాబు మృతి చెందినట్లు తెలిపారు. వరహాలు బాబు కొడుకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు : ఎస్ఐ

యలమంచిలి, జూన్ 10, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా యువతను మార్గంలో నిలిపేందుకు ఒక కమిటీని నియమించడం జరిగిందని ఆ కమిటీతో శనివారం యువకులతో సమా వేశమై మత్తు పదార్థాల వల్ల జీవితం ఎంతో వృధా అయి పోతుందని తల్లిదండ్రులు ఎంతో మనోవేదన గురవుతారని వారికి తెలిసే విధంగా కమిటీ సభ్యులు తెలియజేశారని టౌన్ ఎస్ఐ పాపినాయుడు తెలిపారు. విశ్రాంతి ఉపాధ్యాయుడు ఆడారి పూరి జగన్నాధ రావు, వెంకట్రావు, మహిళా పోలీస్ కుమారి పాల్గొన్నారు.

## వారాహి యాత్ర ప్రారంభ సందర్భంగా జనసేన నాయకుల సమావేశం

యలమంచిలి, జూన్ 10, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం వెంకటాపురం జంక్షన్ జనసేన పార్టీ కార్యాలయంలో నేడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాష్ట్ర జనసేన అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ సమన్వయకర్తలు రామకృష్ణ విజయ్ శేఖర్ ఆధ్వర్యంలో వారాహి యాత్ర ప్రారంభ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వీర మహిళలు వార్డ్ కమిటీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు యలమంచిలి టౌన్ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశానికి అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

## భానుడి విశ్వరూపం... అల్లాడుతున్న ప్రజలు



యలమంచిలి, జూన్ 10, ప్రభాతవార్త

రెండు రోజుల నుంచి భానుడి విశ్వరూపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. యలమంచిలి పట్టణంలో ఎండలు తీవ్రత కొద్దిరోజుల నుండి ఎక్కువగా ఉండడం వాటికి తోడు వేడి గాలులు వీయడంతో ప్రజలు, ద్విచక్ర వాహన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. దీనికి తోడు విద్యుత్ శాఖ అధికారులు లోడ్ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సబ్‌స్టేషన్‌లో సమస్యలు ఏర్పడడంతో విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎండవేడికి తాళలేక ఇంటి వద్ద ఉన్న ఇంటి దగ్గర విద్యుత్ లేకపోవడంతో వేడి గాలుల్లోనే ఉండవలసిన పరిస్థితి నెలకొంది. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

## మండుతున్న ఎండల్లో పాఠశాలలా

### వాయిదా వేయాలని విద్యాశాఖకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి


భీమునిపట్నం, జూన్ 10, ప్రభాతవార్త



ఎండలు తీవ్రమైన దృష్ట్యా, పిల్లల ఆరోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకొని పాఠశాలల పునఃప్రారంభాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు జిల్లా విద్యాశాఖకు విజ్ఞప్తి చేశారు. పాఠాశాలల పునఃప్రారంబాన్ని దృష్టిలో పెట్టుకొని గంటా నూకరాజు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రతీ సంవత్సరం వేసవి సెలవులు అనంతరం జూన్ 12వ తారీకున పాఠశాలలు పునఃప్రారంభం చేయాలన్నది ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అయితే ప్రస్తుతం జూన్ రెండవ వారం గడుస్తున్నా ఎండల తీవ్రత తగ్గలేదని, రోజురోజుకు ఎండలు పెరగడం పెద్దల్లో కూడా ఆందోళన కలిగిస్తుందని అన్నారు. పాఠశాలలో విద్యుత్ సౌకర్యం ఉన్నప్పటికీ కరెంటు పవర్ కట్ ఎక్కువగా ఉండటం వలన తరగతి గదిలో ఎండ తీవ్రతకు, ఉక్కపోతకు పిల్లలు ఉక్కిరిబిక్కిరి అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. తెల్లవారు ఏడు గంటలకే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఒకపక్క నైరుతి ఋతుపవనాలు వస్తేనే గాని వాతావరణం చల్లబడదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, ఆవిధంగా అనుకున్నా ఋతుపవనాలు వచ్చే సరికి ఇంకా 10-15 దినాలు పట్టొచని శాస్త్రవేత్తలు చెబుతున్నారని అన్నారు. అందు కోసం పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, పిల్లలకు ఎండదెబ్బ తగలకుండా ఉండాలంటే పాఠశాలలను తాత్కాలికంగా వాయిదా వేయాలని, రాష్ట్ర విద్యాశాఖ తక్షణమే స్పందించి జిల్లా విద్యా శాఖాధికారులకు సర్క్యులర్ ఇచ్చి పాఠశాలలను వాయిదా వేసేవిధంగా చర్యలు తీసుకుంటారని గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.

## పెద్ద అగ్రహారం గ్రామంలో తాత్కాలిక పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు

### ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చొరవతో పాఠశాల నిర్మాణానికి 5లక్షల మంజూరు చేసిన కలెక్టర్ సుమిత్ కుమార్



గూడెంకొత్తవీధి, జూన్ 10, ప్రభాతవార్త

మండలంలో మారుమూల ప్రాంతం మావోయిస్టు కంచుకోటాలుగా పేరుగాంచిన పెద్దా అగ్రహారం గ్రామానికి తాత్కాలిక పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. పెద్ద అగ్రహారం గ్రామ సమస్యను దృష్టిలో పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడంతో, పలు పత్రికలలో పలుమార్లు ప్రచురితమైన కథనాలను స్పందించిన అధికారులు పెద్ద అగ్రహారం పాఠశాల సమస్యను ప్రజా ప్రతినిధుల ద్వారా సేకరించి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చొరవతో రూ.5 లక్షలు నిధులు మంజూరుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆమోదం తెలిపినట్లు ఎంపీపీ బోయిన కుమారి మీడియాకు తెలిపారు. అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పుగడ్డ ఆనంద్, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, వైసీపీ సీనియర్ నాయకులు కంకిపాటి గిరిప్రసాద్, వంతల అరుణ్ కుమార్, పిండి రామకృష్ణ పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలకు కరెంటు కోతలు బిల్లుల వాతలు

### భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటికీ ఏడు సార్లు కరెంటు బిల్లులను పెంచి నాణ్యమైన కరెంటును ప్రజలకు అందించకుండా వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వాన్ని పత్రికా, మీడియా ముఖంగా భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ టిడిపి హయాంలో రాష్ట్రం లోటు విద్యుత్ నుండి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు నాయుడు మార్చారన్నారు. ఇప్పుడు ఈ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు సంవత్సరాల్లో 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం జరిగిందని గత టిడిపి ప్రభుత్వ హయాంలో 50 యూనిట్లకు 1.45 పైసలు ఉండగా వైసీపీ ప్రభుత్వంలో 75 యూనిట్లకు రూ.3 వసూలు చేస్తున్నారని 2022-23 ఏడాదిగాను దేశవ్యాప్తంగా 300 యూనిట్ల వరకు విద్యుత్ టారిఫ్ సగటు 5.91 పైసలు ఉంటే సైకో పాలనలో మాత్రం అత్యధికంగా విద్యుత్ టారిఫ్ రూ.8.75 పైసలు చేశారని రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల్లో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రభుత్వం 3669కోట్లు భారాన్ని 1.47 కోట్లు కుటుంబాలపై 14.65 లక్షల వాణిజ్య 1.63 లక్షల పారి శ్రామిక విద్యుత్ కనెక్షన్ పై మోపింది అంతేకాకుండా అదనపు లోడు చార్జీల పేరుతో వినియోగ దారు లపై రూ.2-5వేలు భారాన్ని వసూలు చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం అలాగే రైతన్నలకు మోటర్లకు మీటర్లు బిగించి కస్టమర్ ఛార్జీలు పేరుతో ప్రభుత్వం రైతుల నుంచి నెలకు రూ.30 దోచుకుంటుందని ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం డిస్కంలో సగటు విద్యుత్ ధర యూనిట్కు 4.75 పైసలు ఉండగా జగన్ ప్రభుత్వం మాత్రం బహిరంగ మార్కెట్లో రూ.8.7 వెచ్చించి విద్యుత్ను కొనుగోలు చేసిందని దీంతో 2019- 2022 ఏడాదిగాను దాదాపు రూ.6వేల కోట్లు ప్రజలపై భారం మోపిందని ఈ వైసీపీ ప్రభుత్వం అలాగే ప్రజల డబ్బును దుర్వినియోగంలో చేయడం కూడా మొదటి స్థానంలో నిలిచిన ఈ వైసీపీ ప్రభుత్వం హిందూజా గ్రూప్ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ జిఐఎస్ సమిట్ ఇలా క్విడ్ ప్రోకో కింద వేలకోట్ల రూపాయలు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తుందని ఇదే గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం పునరుత్పాదక శక్తిగా ఎదిగి రాష్ట్రంలో ఉన్న 4400 మెగావాట్ల సోలార్ పవర్‌లో టిడిపి ప్రభుత్వం 12,800 కోట్లు పెట్టుబడులు పెట్టి 3200 మెగావాట్లు సోలార్ పవర్‌ని అందుబాటులోకి తీసుకొని వచ్చిందని టిడిపి ప్రభుత్వం పునరుత్పాదక ఇంధనాన్ని కలపడానికి సరైన ప్రణాళికతో పది సంవత్సరాలు కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మొత్తం రూ.76 వేల కోట్లు ఆదా చేయవచ్చని ఈ దిశగా తగిన చర్యలు తీసుకోవడంలో తెలుగుదేశం పార్టీకి మంచి ఘన చరిత్ర ఉందని ఇప్పుడు టిడిపి ప్రభుత్వం మాత్రమే ఇటువంటి పాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందించగలరని కాబట్టి ప్రజలు ఇప్పటికైనా తెలుసుకొని తెలుగుదేశం పార్టీ అధినాయకుడిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే తప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విముక్తి కలగదని తెలిపారు.

## పాదయాత్రలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచారు


### టీడీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు పెద్దపీట మినీ మేనిఫెస్టో : అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు

ముంచంగిపుట్టు, జూన్ 10, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయితీ గుర్రాలబయలు గ్రామంలో మండల మాజీ అధ్యక్షులు నీలకంఠ పాత్రో ఆధ్వర్యంలో జరిగిన మహానాడు మినీ మేనిపెస్టో అవగాహనా కార్యక్రమం జరిగింది. చంద్ర బాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మినీ మేనిఫెస్టో అవగాహనా కల్పించడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ మినీ మేనిపెస్టో మహిళలకు పెద్దపీట వేశారని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఇబ్బంది తప్ప ఒరిగిందేమి లేదని గ్రామాలలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేశారని ఎక్కడ చూసిన సమస్యలే దర్శనం ఇస్తున్నాయని పెంచుతూనే ఉన్నారని గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఎస్సి ఎస్టీ కుటుంబానికి 200 యూనిట్ విద్యుత్ ఉచితంగా ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదని జగన్ ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పరని టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు ఒక్క రూపాయి పెంచింది లేదని వైసీపీ ప్రభుత్వం అధికారం వచ్చిన నాటి నుండి ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారాని వైసీపీ అధికారంలో వచ్చి నాలుగు యేళ్లు గడిచిన అభివృద్ధి సంక్షేమం ఎక్కడలేదని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని ప్రజలందరూ చంద్రబాబు నాయిడు ముఖ్య మంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని పాంగి శాస్త్రిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మం డల అధ్యక్షులు నీలకంఠం పాత్రో టిఎన్ఎస్ఎఫ్ మండల నాయకులు చిరంజీవి సిబిఎన్ యువ నాయ కులు సుభాష్ కూడా సుబ్రహ్మణ్యం రామదాసు సదానందం మండల సీనియర్ నాయకులు గురుమూర్తి ధనుంజయ చోందోర్ తోయులు మహాదేవ్ జయరాం భాస్కర్‌రావు, రాము కృష్ణారావు, మహిళ నాయకులు నూకలమ్మ, దల్లిమ్మ, అంబిక ధనలక్ష్మి, రాజేశ్వరి, రోయిలా విమల, పద్మ, జానకమ్మ, లచ్చుమ బొత్తి మండల యువగళం నాయకులు బొగడ ఎత్తు గోపాలరావు, చెండా గోపాల్‌రావు, మన్మధ మధు, ఈశ్వరరావు, బాబురావు, కామేష్, లోకేష్ బాబు, నరేష్ కృప తదితరులు పాల్గొన్నారు.

## సలంబ శిరసకోనాసనలో పెదిరెడ్ల కనకారావు రికార్డ్




పీఎం పాలెం, జూన్ 10, ప్రభాతవార్త

సలంబ శిరసా కోణాసనంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే వన్నె తెచ్చిన ఘనత ఆయన సొంతం. గత 20 ఏళ్లుగా మార్షల్ ఆర్ట్స్‌తో పాటు యోగాలో తన ప్రతిభను కనబరిస్తూ అరుదైన అవార్డులు, రికార్డులు కొల్లగొడుతూ తన సత్తా చాటుతూ మార్షల్ ఆర్ట్స్ రంగంలోనే పలువురికి ఆదర్శంగా నిలిచారు పెదిరెడ్ల కనకారావు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి మహావిశాఖ 6వ వార్డు పరిధి ఆర్.హెచ్ కాలనీలో నివాసం ఉంటూ డ్రాగన్ ఫిట్నెస్ సెంటర్లో ప్రధాన శిక్షకుడిగా పనిచేస్తూన్న కనకారావు పలు రికార్డులను సొంతం చేసుకున్నారు. అదేవిధంగా గత నెల మార్చ్ 2023లో యోగా ఫీట్ ప్రదర్శనలో సుమారు 4నిమిషాల 25 సెకండ్ల పాటు చేసిన సలంబ శిరసకోనాసన వీడియో క్లిప్పులను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి పంపించగా, వారు వాటి వివరాలు తెలుసుకుని ఇండియాలో ఆ యోగ ఫీట్స్‌లో ఆ విధమైన భంగిమలో 4నిమిషాల 25 సెకన్ల పాటు ఇప్పటివరకు ఎవ్వరూ చెయ్యలేదని నిర్ధారించి గత నెలలో ఏప్రిల్ 22న ధృవీకరించగా శనివారం కొరియర్ ద్వారా బంగారు పతకాన్ని, ధృవీకరణ పత్రంతో పాటు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ పుస్తకాన్ని పంపించినట్లు ప్రకటన ద్వారా తెలిపారు. అరుదైన ఈ పతకం సాధించిన పెదిరెడ్ల కనకారావును కుటుంబ సభ్యులు, స్థానికులు, విద్యార్థులు అభినందించారు. రానున్న రోజుల్లో భారత తరపున గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించడమే తన లక్ష్యమని తెలిపారు.

## పసుపు కొనుగోలుకు చర్యలు చేపట్టిన అధికారులు

### ఫెడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా క్వింటాకు రూ.6850కు పసుపు కొనుగోలు : ఏవో మధుసూదన్ రావు



గూడెంకొత్తవీధి, జూన్ 10, ప్రభాతవార్త

మన్యంలో పసుపు పంట కొనుగోలుకు చర్యలు చేపడుతున్నామని జీకేవీధి మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. పసుపుకొనే నాథుడు లేక గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జూన్ 6న వార్తాపత్రికలో ప్రచురితమైన గిట్టుబాటు ధర లేక గిరిజన పసుపు రైతులు దిగులు శీర్షిక స్పందించిన అధికారులు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా క్వింటా పసుపుకు రూ.6850కు కొనుగోలు చేయుటకు అధికారి యంత్రం ముందుకు కదలడంతో గిరిజన రైతుల్లో ఆనందం నెలకొంది. పలు పత్రికలలో గిరిజన రైతుల సమస్యలను గుర్తించి ప్రచురించడంతోనే అధికార యంత్రంగా ముందుకు కదిలిందని మా సమస్యలను ప్రపంచానికి తెలియజేస్తున్న పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారు ముఖ్యమంత్రి జగనన్న

### ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి

వి.ఆర్.పురం, జూన్ 10, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చారని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రుల్లో జగనన్న ముందు వరసలో ఉంటారని, రంపచోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి స్పష్టం చేశారు. శనివారం ఎంఎల్ఏ ధనలక్ష్మి మండలంలోని చినమట్టపల్లి సచివాలయం పరిధిలోని దర్భలంక, వెంకంపాలెం గ్రామాలలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లిన ఎంఎల్ఏ గడిచిన నాలుగేళ్ళలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించబోయే ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లోను మళ్ళీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనీ ఆదరించి, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్థానికంగా ఉండే సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఎల్ఏ వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ కమీషన్ సభ్యులు, చింతూరు జడ్‌పిటిసి చిచ్చడి మురళి, స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, ఒడ్డిగూడెం ఎంపిటిసి ముత్యాల భవాని, వైసిపి నాయకులు చిక్కాల బాలు, ముత్యాలశ్రీనివాస్ రావు, మాచర్ల గంగయ్య, బొడ్డు సత్యనారాయణ, ముత్యాల మురళి, మాదిరెడ్డి సత్తిబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
ఆదివారం, 11 జూన్ 2023

## జగన్నాథుని రథం కోసం నిరసన దీక్ష



**పార్వతీపురం, జూన్ 10 ప్రభాతవార్త :** గత మూడేళ్లుగా పట్టణంలో ఏటా జరిగే జగన్నాథస్వామి రథయాత్రను రథం లేకుండా నిర్వహిస్తున్న దేవా దాయ శాఖ అధికారుల తీరుపై నిరసిస్తూ జగన్నాధుని రథం కోసం హిందూ పరిరక్షణ సమితి పార్వతీపురం పట్టణం లోని జగన్నాథస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం నిరసన దీక్షలు చేపట్టింది. ఈ సందర్భంగా ఆ సమితి సభ్యులు మాట్లాడుతూ గతం లాగే పట్టణంలో ఏటా జరిగే జగన్నాథస్వామి రథ యాత్రకు రథం లేకుండా నిర్వహిస్తూ హిందూ మనోభావాలు దెబ్బతీసేలా దేవాదాయశాఖ అధికారులు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిశా తర్వాత ఘనంగా నిర్వహించే పార్వతీపురం జగన్నాధుని రథయాత్రకు రథం లేకపోవడం పార్వతీపురం పట్టణానికి వినాశనం దాపురిస్తుందని భయాందోళనలు వ్యక్తం చేశారు. గత ఏడాది రథం కోసం నిరసన చేపడితే వచ్చే ఏడాదికి సిద్ధం చేస్తామని అప్పట్లో అధికారులు హామీ ఇచ్చి తప్పించుకున్నారన్నారు. ఏడాది గడిచినా ఇప్పుడు మళ్లీ సమయం చా లదంటూ దాటవేత మాటలు ఆడుతున్నారన్నారు. హిందూ పండగల ఆచార సాంప్రదాయాలను మంట గొలిపేలా అధికారులు ప్రవర్తించడం బాధాకరమన్నారు. ఆలయానికి ఆస్తులు ఉన్నప్పటికీ ఆదరణ లేదన్నారు. ఆలయానికి కరెంటు లేకపోవడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా దర్శన మిస్తున్నాయన్నారు. కనీస ఆదరణ లేక జగన్నాథ స్వామి దేవాలయం కూనరిల్లుతొందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న అన్ని దేవాలయాలకు కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు. ఆలయాలకు ఉన్న ఆస్తులు బహిర్గతం చేయాలన్నారు. ఓపెన్ ఆక్షన్ లో వచ్చే ఆదాయం, ఆస్తుల వివరాలు ఏటా ప్రజలకు చెప్పాలన్నారు. జగన్నాథ స్వామి ఆలయానికి రథం తయారీ గురించి పూర్తి రాతపూర్వక ప్రభుత్వ చర్యలకు సంబంధించి హామీలు వచ్చినంత వరకు నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు ఈ నిరసన దీక్షలకు హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు తాళాబత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు . జనసేన పార్టీ నాయకులు చందక అనిల్ కుమార్, వంగల నాయుడు తదితరులు సంఘీభావం తెలిపారు.

## సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శంబంగి



**రామభద్రపురం, జూన్ 10 ప్రభాతవార్త :** రామభద్రపురం సాలూరు హైవే రోడ్డు నుంచి మండలంలోని జన్నివలస గ్రామం వరకు ఇటీవల నూతనంగా నిర్మించిన 2 కిలోమీటర్ల బీటీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఈ నెల 13న టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, పార్ల మెంట్ సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విచ్చేస్తున్న సందర్భంగా శనివారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గ్రామ సమీపంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ సమావేశ స్థలాన్ని పరిశీలించారు. ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు,మండల జేసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం, వైసీపీ నాయకులు డర్రు పైడిరాజు, పత్తిగుళ్ల సత్యన్నారాయణ, ఏకనాథ్, చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులకు వేసవి శెలవులను పొడిగించాలి



**దత్తిరాజేరు, జూన్ 10 ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పునః ప్రారంభాన్ని మరో వారం రోజులు సెలవులు పొడిగించాలని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎండలు ఉక్క పోతలు అధికంగా ఉండడంతో విద్యార్థులు అనారోగ్యం గురయ్యే ప్రమాదం ఉందని పిల్లల్లో డిహైడ్రేసన్ సమస్య ఏర్పడే ప్రమాదం ఉంది.కాబట్టి ప్రభుత్వం ఆలోచించి శెలవు పొడిగించాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా శెలవులు పొడిగించాలని కోరుతున్నారు.

### ఐటీడీపీ అద్యక్షుడు నాగులపల్లిని

## అభినందించిన పార్టీ అధినేత చంద్రబాబు



**గుర్ల, జూన్ 10 ప్రభాతవార్త :** చీపురుపల్లి నియోజకవర్గం ఐటిడిపి అధ్యక్షడు నాగులపల్లి నారాయణరావును మంగళగిరి కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర ఐటీడీపి (సోషల్ మీడియా) అభినందనసభలో విజయనగరం జిల్లాలో అత్యధికంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన దైన శైలిలో ఎండగడుతూ సోషల్ మీడియాలో ముందు వరసలో వున్న సందర్భంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు నారాయణరావు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు గుర్తించి ప్రశంస పత్రంతో పాటు చిరు కానుకను అందజేశారు.2024లో జరగబోయే శాసన సభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపునకు మీ వంతుగా సోషల్ మీడియాలో కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



**మెంటాడ, జూన్ 10 ప్రభాతవార్త :** మండలం ఆగూరు గ్రామంలో సీతా రాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ స్తులందరూ సమిష్టి కృషితో కార్యక్రమము నిర్వహించడం జరిగింది. గ్రామస్తులందరూ సహాయ సహకారాలతో గ్రామ మందిరం నిర్మాణం చేపట్టి విగ్రహాలను తీసుకుని వచ్చి ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. గ్రామపురవీధులలో సీతారాముల విగ్రహాలను ఊరేగింపు చేపట్టి అనంతరం రామ మందిరంలో ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివ, మాజీ పిఎసిఎస్అధ్యక్షులు గొర్ల ముసలినాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు పాశల ప్రసాద్,తిరుపతి, భక్తజన బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంవిజిఆర్‌లో ముగిసిన వర్క్‌షాప్



**విజయనగరం, జూన్10 (ప్రభాత వార్త) :** స్థానిక మహారాజా సాంకేతిక కళాశాలలో డిఎస్టీసెర్బ్ సహకారంతో ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో 'డిజైన్ అండ్ సిములేషన్ ఆఫ్ మినియేచర్ యాంటెనా యూజింగ్ మెషీన్ లెర్నింగ్ ఫర్ ఐఓటి అప్లికేషన్స్' అనే అంశంపై ఈనెల 5 నుంచి ఆరు రోజులు పాటు కొనసాగిన శిక్షణా తరగతుల ముగిసాయి. ఈ ముగింపు వేడుకకు ముఖ్య అతిధిగా విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.పి. రాజేష్ కుమార్ విచ్చేశారు. అలాగే సైంటిస్ట్ ఇ, రాడార్ అంటెన్నాస్ అండ్ కంపోనెంట్స్ డివిజన్, డిఆర్డిఓ కె.సాంబశివరావు మరో అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు 'మెటామెటీరియల్ ఫర్ ఏరోస్పేస్ అంటేన్నా అప్లికేషన్స్' అనే అంశంపై అవగాహన కల్పించారు. డా. రాజేష్ కుమార్, ఐఈఓటిఈ చైర్మన్‌గా ఉన్నందున, ఇలాంటి శిక్షణా తరగతులు ప్రొఫెషనల్ బాడీ ఆక్టివిటీస్ అనుసందంనంగా జరిగితే బాగుంటుందని వివరించారు. డీన్ ప్లేస్మెంట్స్ డా.సునీల్ ప్రకాష్ మాట్లాడుతూ ఆరు రోజుల పాటు జరిగిన శిక్షణా తరగతుల ప్రాముఖ్యత వివరించారు. భాగస్వాము లైన ప్రతి ఒక్క అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్, ఈసిఈ, వర్క్షాప్ కోఆర్డినేటర్ డా. ఎం.సత్యనారాయణ శిక్షణా తరగతులు నిర్వహించిన విధానంపై, శిక్షణ కల్పించిన పలు అంశాలపై వివరంగా రిపోర్టును చదివి అభ్యర్థులకు వివరించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇరువురు అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సీ శేఖర్, డా. ఆర్.రమేష్, డీన్ (ఆర్ అండ్ డి), ఈ.సీ.ఈ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డా. షేక్ మస్తాన్ వలి, ఇతర విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి

### – ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



**శృంగవరపుకోట, జూన్ 10 ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగు తుందని విశాఖ పార్లమెంటు సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ తెలిపారు. శని వారం మండలంలోని సీతంపేట గ్రామంలో ఎంపీ ల్యాండ్స్ నిధులతో ఏర్పాటు చేయనున్న కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ సత్యనారాయణ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలనను నేరుగా ప్రజల వద్దకే అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీపార్టీ మళ్లి అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు మాట్లాడుతూ గడపగడపకు కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు.అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయం ఆలయానికి ఎంపీ సత్యనారాయణ ఎమ్మెల్యే కడుబండి వెళ్లి స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు,స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎఎంసి డైరెక్టర్ పార్వతీ, వైస్ఎంపీపీ వెంకటరమణ, వైస్.సర్పంచ్ మొపాడ కుమార్, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు పశువుల శాలలు దగ్ధం



**గజపతినగరం, జూన్ 10 ప్రభాతవార్త :** మండలంలోని కెంగువ గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో 4 పశువుల శాలలు దగ్ధమ య్యాయి. అలాగే పశువులశాల వద్ద పోగు చేసిన గడ్డివాములు కూడా కాలి బూడిదయ్యాయి. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే స్థానిక అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలకు చేరుకుని మంటలను అదుపు అందజేశారు. దీంతో కొంత నష్టాన్ని తగ్గించగలిగారు. ఈ ప్రమాదంలో సుమారు ఒక లక్ష ఇరవై వేలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఒక ఆసామి గడ్డివాములు వద్ద పొగ తాగడం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక అధికారి తెలిపారు. ఈ ప్రమాదంలో గుడివాడ అప్పల నాయుడు, గుడివాడ రమణ, సుంకరి సురినాయుడు, బైరెడ్డి అప్పలనాయుడులకు చెందిన పశువుల శాలలు దగ్ధమైనట్లు తెలిపారు.

## నేటి యువతకు శ్రీరాముడే ఆదర్శం కావాలి : కిమిడి



**గరివిడి, జూన్ 10 ప్రభాతవార్త :** గుణ సంపన్నుడైన శ్రీరాముడుని నేటి యువత ఆదర్శంగా భావించి ఉన్నత విలువలు, ఉత్తమ వ్యక్తిత్వంతో పురోగ మించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. శ్రీరాముని దివ్యాశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మండలం లోని అర్తమూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామమందిరంని నాగార్జున సందర్శించారు. మందిర నిర్మాణం చూసి ఆయన భక్తితత్వంతో పరితపించారు. గ్రామ పెద్దలు రామ మందిరాన్ని సంయుక్తంగా నిర్మించడం శుభపరిణామన్నారు. ఆలయాలు ప్రజల్లో ఆద్యాత్మికతను, భక్తి తత్వాన్ని పెంచేందుకు దోహదికారిగా నిలుస్తాయన్నారు. ఉన్నత సమాజం, ఉత్తమ ఆలోచనలు కలిగిన సంఘం ఆవిష్కృతికి ఆలయాలు మూలస్తంభాలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ సంద ర్భంగా ఆలయ నిర్మాణ సభ్యులు పొన్నాడ కుమార్, మహంతి రమణ, మూర్తి ఇతర గ్రామ పెద్దల నుంచి నాగార్జున సీతారాముల చిత్రపటాన్ని స్వీకరించారు. గ్రామపెద్దలు దుశ్శాలువతో నాగార్జునకు సత్కరించారు. గ్రామస్తులు సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆయన కాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాడ కుమార్, మాజీ సర్పంచ్ మహంతి రమణమూర్తి, మాజీ ఎంపిపి పైలబలరాం, మండల టిడిపి అద్యక్షుడు సారేపాక సురేష్‌కుమార్, దన్నాన రామచంద్రుడు, రౌతు కాము నాయుడు, రెడ్డి గోవింద్, నాగరాజు, జి.సత్యం, ఆర్.వాసు పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధిపదంలో నడిపింది బీజేపీ



**కురుపాం, జూన్ 10 (ప్రభాత వార్త) :** దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిం చింది భారతీయ జనతాపార్టీ అని రాష్ట్ర బీజేపీ ఉప అధ్యక్షులు, బీజేపీ కురుపాం నియోజకవర్గ ఇంచార్జి నిమ్మక జయరాజ్ అన్నారు. శనివారం కురుపాం 9 ఏళ్ల బీజేపీ పాలనలో సేవ,సుపరిపాలన, పేదల సంక్షేమంపై భారతీయ జనతా పార్టీ కురుపాం నియోజకవర్గ మోర్చాల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రపంచంలో నే భారతదేశానికి మంచి గుర్తింపు పొందిన ఘనత ప్రదానిదేనన్నారు. దేశంలో పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు పెట్టింది బీజేపీ ప్రభుత్వం నాని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కురుపాం ఎంపీపీ హిమరిక నీలకంఠ స్వరరావు, లేవిడి మాజీ సర్పంచ్ ,బీజేపీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నడుకురు దులేకేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ బోటు అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కడుబండికి ధన్యవాదాలు తెలియజేసిన

## కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బంది



**కొత్తవలస, జూన్ 10 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి మండలం లోని శనివారం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నివాసంలో ఆయనను కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులు, ఎస్.కోట నియోజకవర్గంలో కొత్తవలస, ఎల్.కోట, వేపాడ, కొట్టాం, జామి మండలాల్లో కాంట్రాక్టు ఉద్యోగులు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు. గత 20 ఏళ్లుగా కాంట్రాక్టు ద్ధతిలో పని చేసి, చాలీచాలని జీతాలతో జీవితాలను నెట్టుకుని వచ్చి వయస్సు మీరీ చాలా మంది ఉద్యోగులు విధి నిర్వహణలో అశువులు బాసారని ప్రజా సంకల్పయాత్రలో అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారు. మాట తప్పని, మడమ తిప్పని జగన్మోహన్‌రెడ్డి హామీని నిలబెట్టుకున్నారని ఉద్యో గులు హర్షం వ్యకం చేశారు. తమ జీవితాల్లో వెలుగులు నింపారని, సిఎం జగన్ చిత్రపటానికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వి.వి.చిన రామునాయుడు, కాంట్రాక్టు ఉద్యోగులు, నాయకులు ఏపి ఎస్‌జిఒ కొత్తవలస జాయింట్ సెక్రటరీ ఈశ్వరరావు, జి.వి.ప్రసాద్, ఎల్.సత్యారావు, సూర్యారావు, రామకృష్ణ, సాయి, శేఖర్, వెంకట రావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన గోపాలపురం రైతులు



**మక్కువ, జూన్10 (ప్రభాత వార్త) :** మక్కువ మండలంలో గోముఖినదీ జంతిగెడ్డ ప్రవాహం ఎక్కువైన సమ యాల్లో గోపాలపురం గ్రామానికి చెందిన కొంత మంది రైతుల భూములు నీట మునుగుతున్నాయి. దీంతో ఏటా పంట నష్టం ఏర్పడడంతో పాటు దిగుబడి కూడా తగ్గిపోవడం జరుగుతుంది. ఈ సమస్యను మక్కువ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పెంట తిరుపతిరావు దృష్టికి స్థానిక రైతులు తీసుకువెళ్లగా వెంటనే స్పందించి వరద నీటిని మల్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని సర్పంచి ప్రతినిధి బొత్స కన్నంనాయుడు సమక్షంలో అందించారు. ఈ మేరకు వెంటనే పనులను స్థానిక సర్పంచ్ ప్రతినిధి ప్రారంభించారు. సమస్య తీర్చేందుకు ముందుకు వచ్చిన తిరుపతిరావుకి ఈ సందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

### వైసిపి ప్రభుత్వం

## తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు

### – టిడిపి నియోజక ఇన్‌ఛార్జ్ బంగార్రాజు



**నెల్లిమర్ల, జూన్ 10 ప్రభాతవార్త :** విద్యుత్ చార్జీల పెంపుదల ఫలితంగా వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు విమర్శిం చారు. పూసపాటిరేగ మండలం చల్లవాని తోటలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు స్వగృహం వద్ద శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. అధికారంలోనికి వచ్చిన తర్వాత ఇప్పటికే పది సార్లు విద్యుత్ చార్జీల పెంపుదల చేశారని ఆయన ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో ఛార్జీల పెంపుదల తప్ప, అభివృద్ధి శూన్యమని ఆయన విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీల మూలంగా పేద ప్రజల ఆర్థిక స్థితిగతులు అతలాకుతలమయ్యాయన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు,భోగాపురం, పూసపాటిరేగ మండల కమిటిల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు,డెంకాడ మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాదరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ నాయకుడు అవనాపు సత్యనారాయణ, ఇజ్జురోతు ఈశ్వరరావు, పిన్నింటి సన్యాసినాయుడు, పడాల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాలు సాగు.. నేలతల్లికి బాగు



**పాచిపెంట, జూన్ 10 ప్రభాతవార్త :** ప్రధాన పంటకు ముందుగా భూమిని ఖాళీగా ఉంచకుండా నవధాన్యాలు సాగు చేసి కలియ దున్ని నట్లయితే నేల తల్లికి మేలు జరుగుతుందని ఏపీ సి ఎన్ ఎఫ్ రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ కె ప్రకాష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన పంటకు కావలసిన పోషకాలు అన్ని భూమిలో లభ్యమవుతాయని అన్నారు. మండలంలో అమ్మవలస, పి.కోనవలస, కోటికపెంట రైతు భరోసా కేంద్రాల పరిధిలో ప్రకృతి సేద్య కార్యక్రమా లను పరిరక్షించిన అనంతరం రైతులకు నవధాన్యాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆ రైతులతో మాట్లాడుతూ నవధాన్యాలు కలియ దున్నడం వల్ల భూమిలో జీవ వైవిధ్యం పెరుగు తుందని తద్వారా పంటకు అందుబాటులో లేని అనేక రకాల మూలకాలు అందుబాటులోకి వస్తా యని రైతుకి మిత్రుడుగా పిలవబడే వానపాముల వృద్ధి జరుగుతుందని నేలలో మట్టి కణాలు అభివృద్ధి చెంది భూ భౌతిక స్థితి మెరుగుపడడం వలన నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగు తుందని భూమి వేసవిలో కూడా కప్పి ఉంచడం వలన చల్లగా ఉండి పోషకాలు నష్టపరచకుండా ఉంటుందని తద్వారా నెలలో కర్బ శాతం పెరిగి తద్వారా భూసారం అభివృద్ధి చెందుతుందని అంతేకాకుండా నవధాన్యాలలో 20 నుండి 30 రకాల విత్తనాలు కలిగి ఉండడం వలన వేరు వ్యవస్థ చుట్టూ వివిధ రకాల జీవ ద్రవ్యం ఉత్పత్తిని చెందడం వలన భూసారం పెరిగి రసాయన ఎరువులపై ఖర్చు గణనీయంగా తగ్గడమే కాకుండా చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందన్నారు. అనంతరం అమ్మవలసలో ఘన జీవామృతం తయారీని పరిశీలించి ఎకరానికి దుక్కిలో 200 కిలోల ఘనజీవామృతం వేయడం వల్ల అనంతరం 15 రోజుల వ్యవధిలో మూడు నుండి నాలుగు సార్లు ద్రవ జీవామృతం వేయడం ద్వారా రసాయన ఎరువులపై ఖర్చు పూర్తి స్థాయిలో తగ్గిపోతుందని కాబట్టి రైతులు ఆరోగ్యవంతమైన పంటను అతి తక్కువ ఖర్చుతో పండించాలంటే ప్రకృతి సేద్యం వైపు మల్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోదమ్మ, రమణమ్మ, బాలకృష్ణ, తిరుపతినాయుడు, ఐసిఆర్పిలు రైతులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన రజక వృత్తిదారులు



**గుర్ల, జూన్ 10 ప్రభాతవార్త :** మండలంలో పాలవలస గ్రామంలో రజక వృత్తిదారులు వైసీపీపార్టీని వీడి దేశం పార్టీలో శనివారం చేరారు. చేరిన వారిలో పంచాయతీ ఏడవ వార్డు నెంబరు గుమ్మడి సూర్యనారాయణ, గుమ్మడి చిరంజీవితి పాటు 15 కుటుం బాలను రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి కిరణ్ కుమార్, మండల టీడీపీ అధ్యక్షులు చనమళ్ల మహేశ్వరరావులు వారికీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి చేర్చికున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్య మవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇవే కాకుండా రానున్న రోజుల్లో పార్టీలో చేరికలు అధికంగా ఉంటాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడ్డి శ్రీనివాస రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిళ్ల అప్పలనాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కిలారి సూర్యనారాయణ, కెల్ల గ్రామ మాజీ సర్పంచ్ కర్రోతు గోవింద్, పాలవలస గ్రామ పార్టీ అధ్యక్షులు గేదల అప్పలనాయుడు, మండల నాయకులు పాల్గొన్నారు.

## అంతేనంటారా..! మారుతారా..!

### – టీడీపీ నాయకుల తీరుపై విమర్శలు



**విజయనగరం, జూన్10 (ప్రభాత వార్త) :** నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఎలా ఉందో.. నాయకుల పరిస్థితి కూడా అలాగే ఉంది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ప్రెస్ మీట్ ఇరవై నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. బంగ్లాలో కబుర్లు చెప్పుకుంటున్న నాయకులు ప్రెస్ మీట్ గురించి పట్టించుకోలేదు. ఒకవైపు మండుటెండలో ఉక్కపోతతో విలేఖరులు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే.. మరోవైపు కూల్‌గా కబుర్లు చెప్పుకుంటూ బంగ్లా నుంచి బయటకు వచ్చారు. పెరిగిన కరెంట్ ఛార్జీలు, కోతలు గురించి చెప్పిందే చెప్పారు. పార్టీ సమావేశాల్లోనే కాదు ప్రెస్ మీట్‌లలో కూడా నాయకుల మధ్య సమన్వయం లేదనడానికి ఇదొక చక్కని ఉదాహరణ. బంగ్లాలో ఎప్పుడు ప్రెస్ మీట్ పెట్టినా ఇదే పరిస్థితి. సమయపాలనకు అశోక్ గజపతిరాజు అత్యంత ప్రాధాన్యత ఇస్తే, ఆ పార్టీ నాయకులు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదు. ఇప్పటికే నియోజక వర్గంలో నాయకుల తీరుపై కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మరో తొమ్మిది నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో నాయకులు ఇలాగే కొనసాగితే ఇబ్బందులు పడే అవకాశం ఉందని వారు వాపోతున్నారు. మారకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు. శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, నగర పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ పెరిగిన కరెంట్ ఛార్జీలు, కోతలపై మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఆల్తి బంగారుబాబు, బొద్దుల నరసింగరావు, కర్రోతు నరసింగరావు, గంటా పోలినాయుడు, కనకల మురళీ మోహన్, మైలపిల్లి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిమ్మిడివలసలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



పార్వతీపురం రూరల్, జూన్ 10 ప్రభాతవార్త : మండలంలో జిమ్మిడివలస గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో శనివారం డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా నెలకి రెండుసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో మంచన పడి ఉన్న వృద్ధులకు రోగులకు ఇంటి వద్దనే వైద్య పరీక్షలు అందించమన్నారు వారికి కావలసిన మందులు అందించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు గాని రోగులు గానే నిరంతరం మీ గ్రామంలో 62 రకాలు మందులు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు మీ గ్రామంలో నిరంతరం ఫ్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటారని ఎప్పుడు ఏ అవసరం ఉన్న ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ఏఎన్ఎంలు అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రాభివృద్ధి

### – యువనేత గొంప క్రిష్ణ



శృంగవరపుకోట, జూన్ 10 ప్రభాతవార్త : టీడీపీ అధినేత చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రాభివృద్ధి,ప్రజల సంక్షేమం పూర్తి స్థాయిలో జరుగుతుందని ఎస్.కోట టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు.శనివారం రాష్ట్ర టీడీపీపార్టీ అధ్యక్షుడు కింజరపు అచ్చెంనాయుడు ఆహ్వానం మేరకు శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో ఏర్పాటు చేసిన అన్నా కేంటీన్,నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో యువనేత గొంపక్రిష్ణ పాల్గొన్నారు. ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీపార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పార్టీ అధ్యక్షుడు అచ్చంనాయుడు యువనేత గొంపక్రిష్ణకు సూచించినట్లు సమాచారం. ఈకార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎన్నారై టీడీపీ నార్త్ అమెరికా విభాగం కోఆర్డినేటర్ జయరాం కోమటి,పాతపట్నం ఇంచార్జ్ కలమట వెంకటరమణ,జామి టీడీపీపార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్,కొత్తవలస టీడీపీ పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము,టీడీపీ నేతలు రెడ్డి పైడిబాబు,బండారు పెదబాబు పాల్గొన్నారు.

### డిఎంహెచ్ఓకు

## అభినందనలు తెలిపిన పారామెడికల్ ఉద్యోగులు




విజయనగరంటౌన్, జూన్10 (ప్రభాత వార్త) : జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావును పారామెడికల్ ఉద్యోగులు అభినందించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా వివిధ క్యాడర్స్ కు చెందిన పారామెడికల్ ఉద్యోగులు కలిసి దుస్సాలువతో సత్కరించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి కేబినెట్ ఆమోద ముద్ర వేయడంతో జిల్లాలోనూ వైద్యశాఖలో ఎక్కువ మంది రెగ్యులర్ అవుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. తన చేతుల మీదుగా రెగ్యులర్ అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చే అవకాశం రావడం కూడా తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాలు మేరకు ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు వి.వి.ఎస్.ఆర్.ప్రసాద్, సీతరాజు, జె.వి.ప్రసాద్, బంగారుబాబు, చంద్రరావు, పద్మావతి, ఏపిఎన్ జిఓ రాష్ట్ర నాయకులు డి.వి.రమణ పాల్గొన్నారు.

## కొట్యాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ




ఎల్.కోట, జూన్10 (ప్రభాత వార్త) : మండలంలోని కొట్యాడ గ్రామంలో జగనన్న కాలనీని అనుకోని ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహా విష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత బహుజన్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పెద్ద సూరిదేముడు, గిరడ వెంకటరావు, గంట్యాడ అప్పారావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసి రాజ్యాంగంలో అనేక చట్టాలు పొందుపర్చడం జరిగిందన్నారు. అయితే ఆ చట్టాలకు తూట్లు పొడుస్తూ రాజకీయా నాయకులు వారికీ తొత్తులుగా కొందరు అధికారులు వ్యవహరిస్తూ పేదలకు న్యాయంగా అందవలసిన ఫలాలను అందకుండా చేస్తున్నారన్నారు. ముఖ్యంగా దళితుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారని గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఇక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టకుండా అనేక అడ్డంకులు సృష్టిస్తున్నాడని, ఇది ఖాళీగా వున్న ప్రభుత్వ భూమి అని, ఇప్పటికే ఈ భూమిని గ్రామంలోని ఒకరికి డబ్బులు తీసుకుని వైసీపీ నాయకుడు అమ్మేశాడని ఆరోపించారు. అందుకే ఇక్కడ ఎదో ప్రభుత్వ భవనం కోసం స్థలం ఉంచినట్లు అధికారులకు చెబుతూ ఇక్కడ అంబేద్కర్ విగ్రహం, కమ్యూనిటీ హాల్ నిర్మించకుండా అడ్డుకుంటున్నారని, దీనిని దళిత సంఘాల తరపున వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇకనైనా ఈ వైసీపీ నాయకుని ఆగడాలు ఆగకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దళితుల ఆధీనంలో సెంటు ప్రభుత్వ భూమి వున్నా, దానిని ఈ నాయకులు, అధికారులు ఎదోలా లాగేసుకునేందుకు చూస్తున్నార ఆరోపించారు. బిసిలు, ఓసిల వద్ద నాయకుల వద్ద వున్నా ప్రభుత్వ భూముల జోలికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. ఇది దళితుల పట్ల చూపుతున్న వివక్ష కాదా అని ప్రశ్నించారు. ఎమన్నా అంటే దళితులు దౌర్జన్యం చేస్తారని అంటున్నారని, ఏ దళితుడు దౌర్జన్యం చేసి అక్రమాలు చేసి ఎక్కడ వేల ఎకరాలు లక్షల కోట్లు సంపాదించిన దాఖలాలు సాక్ష్యాలు లేవన్నారు. ఇప్పటికి దళితులు కొందరి దాష్టికం వలన ఇబ్బందులు పడుతూ పోరాటాలు చేస్తూ బ్రతుకీడుస్తున్నారని, ఇంకా పేదరికంలోనే మగ్గిపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళితుల పట్ల అధికారుల నాయకుల తీరు మారాలన్నారు. లేదంటే హక్కుల కోసం పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దళిత యువత, మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు : శంబంగి



రామభద్రపురం, జూన్10 (ప్రభాత వార్త) : నిరుపేదలందరికీ సంక్షేమ పథకాల మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు అన్నారు. రామభద్రపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించారు. ఇళ్ల స్థలాలు, రహదారులు, తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజల ఎమ్మెల్యేకు విన్నవించారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మణ రావు, జడ్పిటిసి సరస్వతి, వైకాపా నాయకుడు వేణుగోపాలనాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, జూన్ 10 ప్రభాతవార్త : మండలంలోని సీతంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అన్న పూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి స్థిరమూర్తి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలోశనివారం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్సీ రఘురాజుకు ఘనంగా స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## మల్యాడలో ఘనంగా ముగిసిన ప్రతిష్టా మహోత్సవాలు

### – ప్రముఖులు, వందలాది మంది భక్తులు హాజరు



నెల్లిమర్ల, జూన్ 10 ప్రభాతవార్త : మండలంలోని మల్యాడ గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీరామ ఆలయంలో గత మూడు రోజుల పాటు జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. అర్చకులు, వేద పండితులు పూజా కార్యక్ర మాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వందలాది మంది భక్తుల సాక్షిగా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమయాల్లో భాగంగా విశ్వక్షేనారాదన, పుణ్యాహవచనం, అగ్ని ధ్యానములు, రత్నన్యాసం, పూర్ణాహుతి, ధాతున్యాసం,బీజా న్యాసం,యంత్రస్థాపన,విగ్రహ స్థాపన,కళావాహనం,ప్రథమ అర్చనం,గోదర్శనం,మహిదాశీర్వచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వందలాది బక్తులు, పలువురు రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, సీతారాములను దర్శించుకున్నారు. ఆలయ పూజా కార్యక్రమాలకు హాజరైన వారిలో ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు వైసిపి నాయకులు చనమల్లు వెంకటరమణ, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, శ్రీరాములునాయుడు,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్,మహంతి చిన్నంనాయుడు,డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు,మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ, పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, అట్టాడ శ్రీధర్ (బుజ్జి),గేదెల రాజారావు,అవనాపు సత్యనారాయణ,మహంతి శంకరరావు, నల్లం శ్రీనివాసరావు,జనసేన నియోజక వర్గ నాయకులు లోకం ప్రసాద్, లోకం మాధవి తదితరులతో పాటు ఆలయ కమిటి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : కడుబండి



వేపాడ, జూన్10 (ప్రభాతవార్త) : ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న వై.ఎస్.జగన్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలిపించాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. 206వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వేపాడ మండలం దబ్బిరాజుపేట సచివాలయం పరిధిలోని చామలాపల్లి గ్రామ పంచాయతీ శివారు పోతుబందివానిపాలెం గ్రామంలో శనివారం రాత్రి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నాలుగేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రభుత్వం వచ్చాక ప్రజలకు కలిగే మేలును వివరించారు. ఆనాడు ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన నాలుగేళ్ల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వేపాడ ఎంపీపీ డి.సత్యవంతుడు, ఉపాధ్యక్షులు ఎ.ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరు జగ్గుబాబు, సర్పంచ్ కోలా సతీష్, వైకాపా నేతలు పాల్గొన్నారు.

## విజయ బ్లడ్ బ్యాంకులో రక్తదానం శిబిరం ఏర్పాటు



విజయనగరం, జూన్10 (ప్రభాత వార్త) : విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం విజయబ్లడ్ బ్యాంకులో రక్తదానం శిబిరం నిర్వహించారు. వేసవి కాలం దృష్ట్యా రక్త నిలవలు కోరత కారణంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు షేక్ ఇల్తమాష్ తెలిపారు, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని, రక్తదానం మహాదానమని ఆపదలో ఉన్న వారికి ప్రాణాలు నిలబెడుతుందన్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సుమారు 18 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి కుమార్, రాయల్ క్యాబ్స్ శరత్, విజయ్, రఘు, వినయ్, వికాస్, విజయ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ, విజయం హెల్ప్ ఆర్గనైజేషన్ రాము తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొబ్బిలి, జూన్10 (ప్రభాత వార్త) : డివిజన్ పరిధిలో 132/33 సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు, సబ్ స్టేషన నుండి వచ్చే 33 కెవి లైన్స్‌లో ఇంటర్మీడియెట్ పోల్స్ వేసి 33 కెవి లైన్స్ పటిష్టం చేయుటకు, లైన్‌కు ఇరువైపులా ఉన్న చెట్లు కొమ్మలు తొలగించడం కోసం సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంట వరకు 33/11 కెవి కలవరాయి, బలిజిపేట ఫీడర్స్ విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని బొబ్బిలి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పూడి హరి ఒక ప్రకటనలో తెలియజేశారు. అందువలన కలవరాయి, పిరిడి, బలిజిపేట, జగన్నాధపురం, పెంట, పినపెంకి, బలిజిపేట, వంతరాం సబ్ స్టేషన్లు పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని, అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడునని తెలియజేశారు. అందుకు ఆ ప్రాంతంలోని వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## 39వ డివిజన్‌లో రోడ్లకు మరమ్మతులు



విజయనగరం కార్పొరేషన్, జూన్10 (ప్రభాత వార్త) : నగరంలోని 39వ డివిజన్ పరిధిలో శనివారం రోడ్ల మరమ్మతు పనులు చేపట్టారు. వార్డు కార్పొరేటర్ వింత ప్రభాకర్ రెడ్డి రోడ్ల మరమ్మతు పనులను పరిశీలించారు. సాలిపేట, ఆదిత్య నగర్‌లో పాడైన రోడ్లకు మరమ్మతులు చేశారు.

### విద్యుత్ ఛార్జీలు ఇష్టం వచ్చినట్లు పెంచి

## ప్రజల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



ఎల్.కోట, జూన్10 (ప్రభాత వార్త) : రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం, విద్యుత్ ఛార్జీల ఇష్టం వచ్చినట్లు పెంచుతూ ప్రజలపై భారం మోపి నడ్డి విరుస్తున్నారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ధ్వజమెత్తారు. శనివారం ఎల్.కోటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జి పెంచింది లేదన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటికీ ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని ఆరోపించారు. టీడీపీ హయాంలో ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు మార్చారన్నారు. కానీ 2022 నుండి విద్యుత్ లోటు కనిపిస్తుందన్నారు. కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత 2022లో మొదటిసారిగా పవర్ హాలిడే ప్రకటించారని, 2022 ఏప్రిల్‌లో రోజుకు 4050 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఏర్పడిందన్నారు. ఈ కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), క్లస్టర్ ఇన్‌ఛార్జ్, రామయ్యపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, ఎల్.కోట మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి, మాజీ ఎంపీటీసీ మళ్ళా రామకృష్ణ, ఎస్.కోట మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్. నాయుడు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రామ మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



ఎల్.కోట, జూన్10 (ప్రభాత వార్త) : మండలంలోని దాసుళ్లపాలెం గ్రామంలో నూతనంగా దేవాదాయ శాఖ ఆర్థిక సహకారంతో నిర్మించనున్న రామాలయ నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గ్రామస్థుల పిలుపు మేరకు పాల్గొని శంకుస్థాపన చేసారు. ఇక్కడ వున్న పురాతన రామాలయాన్ని కూల్చివేసి ఎమ్మెల్యే సహకారంతో ఎండోమెంట్ వారు అందిస్తున్న 50 లక్షల నిధులతో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ముమ్మన ధనలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జడ్పిటిసి తూర్పాటి వరలక్ష్మి, స్థానిక సర్పంచ్ ముమ్మన ధనలక్ష్మి, ముమ్మన ప్రసాద్, సతీష్, గేదెల శ్రీను, త్రిమూర్తులు, రమణ, ఏఎంసీ డైరెక్టర్స్ ఎర్ర శ్రీనివాసరావు, కొట్యాడ శ్రీనివాసరావు, కిత్తన్నపేట దుక్కా రమణమ్మ, చలుమూరి మాధవరావు, జమ్మాదేవి పేట బెహరా వరహాలబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



విజయనగరం కార్పొరేషన్, జూన్10 (ప్రభాత వార్త) : నగరంలోని 27వ డివిజన్‌లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. జొన్న గుడ్డి, ఉప్పర వీధి ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల వివరాలను తెలియపరుస్తూ బుక్ లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇప్పటి వరకు 27 సచివాలయాల పరిధిలో పూర్తయిందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూడా వెనువెంటనే పరిష్కరిస్తూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత,నాయకులు దుప్పాడ అప్పారావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విద్రోహ పాలనపై 11న జిల్లా వ్యాప్తంగా నిరసనలు

### – సిపిఎం, సీపీఐ నాయకులు పిలుపు



విజయనగరం జూన్ 10, (ప్రభాత వార్త) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తొమ్మిదేళ్ల విద్రోహ పాలనను నిరసిస్తూ ఈ నెల 11న జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని సిపిఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు తమ్మినేని సూర్యనారాయణ, ఒమ్మి రమణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎల్‌బిజి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి అందునా ఉత్తరాంధ్రకు, విశాఖపట్నానికి తీవ్ర ద్రోహం చేసిందన్నారు. పోర్టు, రక్షణ రంగం, రైల్వే, విద్యుత్, ఆయిల్ పరిశ్రమలు, బ్యాంకులు, ఎలసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరిస్తోందని తెలిపారు. ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేసే విధంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు రెడ్డి శంకరరావు, టి.వి.రమణ పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు





విజయనగరం, జూన్10 (ప్రభాత వార్త) : నట సింహం నందమూరి బాలకృష్ణ 63వ జన్మదిన సందర్భంగా ఎన్‌సిఎస్ థియేటర్‌లో కేక్ కటింగ్ చేసి, స్టాఫ్‌కి స్వీట్స్ పంపిణీ చేసి బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రేమ సమాజంలో వృద్ధులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, గౌరవ అధ్యక్షులు కనకల మురళి, ముచ్చు రామలింగం, ఉపాధ్యక్షులు బంటుపల్లి రమేష్ ఎన్‌బికె స్టేట్ మెంబర్ భాస్కరరావు, ప్రెసిడెంట్ కాగితం శ్రీనివాస్, సెక్రటరీ మన్మథ, శ్రీను, నెల్లిమర్ల సూరిబాబు, ఈశ్వర్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుకాదేవి విగ్రహ ప్రతిష్ట



కురుపాం, జూన్10 (ప్రభాత వార్త) : గత మూడు రోజులుగా స్థానిక షిర్డీ సాయి ద్వారకామయి ఆలయంలో నిర్వహిస్తున్న ప్రతిష్టా మహోత్సవం శనివారంతో ఘనంగా ముగిసాయి. వేదపండితులు విశ్వనాథ్ శర్మ ఆధ్వర్యంలో ఋత్వికులు ప్రతిష్టా పూజలు, హోమాలు, సూర్య నమస్కారాలు, పూర్ణాహుతీ చేపట్టారు. శనివారం ఉదయం శ్రీ రేణుకాదేవి యంత్ర, విగ్రహ ప్రతిష్టను వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం వందలాది మంది భక్తులు శ్రీ రేణుకాదేవిని దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు, ఎంపీపీ శెట్టి పద్మావతి, నాయకులు అంధవరపు కోటేశ్వర రావు, శెట్టి నాగేశ్వరరావు, నిర్వహకులు నెల్లి శ్రీనివాస్, కొత్తకోట రమేష్, రవీంద్ర కుమార్, ప్రహ్లాద రెడ్డి, బరాటం గుంప సోమేశ్వరరావు, భక్తులు భారీగా పాల్గొన్నారు.


Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్థి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) / 6(2) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి/ చరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్థులు **ఋణగ్రహీత: (1) మెసర్స్ Arar స్టీల్స్, ప్రొప్రయిటర్ : శ్రీ కొల్లి రాజేష్, కుమారి చిన్నారి శ్రీరమ్య, శ్రీ వట్టికూటి పార్ధసారధి,** డి.నెం. 45-58-18-1/10, ఫ్లాట్ నెం.302, రాజేశ్వరి ప్లాజా, నరసింహనగర్, విశాఖపట్నం-530016, **పార్టనర్ : శ్రీ కొల్లి రాజేష్,** డి.నెం.8-3-8, ఫ్లాట్ నెం.4, సాయిరామకృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017, **పార్టనర్ : కుమారి శ్రీరమ్య,** డి.నెం.8-3-8, ఫ్లాట్ నెం.4, సాయిరామకృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017, **పార్టనర్ : శ్రీ వట్టికూటి పార్ధసారధి,** డి.నెం. 10-58/5, జి-5, డిఎస్ఆర్ మెరైన్, విశాలాక్షినగర్, విశాఖపట్నం-530040 నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు **తేది.31-05-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 3,93,73,918.41/-(అక్షరములా మూడు కోట్ల తొంబై మూడు లక్షల డెబ్బై మూడు వేల తొమ్మిది వందల పద్దెనిమిది రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిలో **తేది.27.06.2023న** ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

సెక్యూర్డ్ అస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

**స్థిరాస్తి వివరములు : గిఫ్టు డీడ్ దస్తావేజు నెం. 2896/2014, తేది. 18-06-2014 & సవరించిన దస్తావేజు నెం. 3219/2014, తేది. 02-07-2014,** విజయగరం-535001, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, ఎమ్‌సి వార్డు నెం.8, సంతపేట సౌత్ వార్డు భాగం, ఎస్ నెం. 1044, పి.డబ్లూ మార్కెట్ (ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మార్కెట్) డి.నెం.8-2-33సి-సిఎమ్ఆర్-అనియన్స్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో 875 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి కమర్షియల్ భవనం శ్రీమతి చిన్నారి శ్రీరమ్య గారికి చెందినది. దస్తావేజు & భౌతిక పరిశీలన ప్రకారం భూమి విస్తీర్ణం 107.76 చ॥గ॥లు.

**రిజర్వుధర : రూ॥ 54,00,000/- (అక్షరములా యాభై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు : రూ॥ 5,40,000/- (అక్షరములా ఐదు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)**

**బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 54,000/- (అక్షరములా యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)**

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.

1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com

2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.

3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 06-06-2023

ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

# శ్రీ గణపతి సహిత శ్రీసీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ షిర్డిసాయినాథ విగ్రహ ధ్వజ స్థంబ శిఖర ప్రతిష్టా మహోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి



విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

దేవరా పల్లి మండలంలోని యం. అలమండ గ్రామంలోని శ్రీ గణపతి సహిత శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ శ్రీ షిర్డి సాయినాథ విగ్రహా, ధ్వజ స్థంబ శిఖర ప్రతిష్టా మహోత్సవ వేడుకకు రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ వేడుకను అతి వైభవంగా ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన జీవన్యాసం కళాన్యాసం శిఖర పూజ గోదృష్టి దివ్య దర్శనం మహా పూర్ణాహుతి భష్మధారణ, ఆచార్య పూజ అగ్నిప్రదక్షణ అగ్ని ఉద్వాసన అవబృతం, శాంతి కళ్యాణం ఆశీర్వచనం విగ్రహా ప్రతిష్టాపన భారీ అన్న సమారాధన ఆలయకమిటీ వారు నిర్వహించనున్నారు. భక్తులకు అందరూ రామ నామ స్మరణతో తన్మయం చెందారు. జై శ్రీరామ్ జై శ్రీరామ్ నామస్మరణ చేస్తూ మంత్రి వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతల లక్ష్మీశంకరరావు, సర్పంచ్ దాడి జగన్ పోతల నానాజీ, బొడ్డు రాధకృష్ణ జెడ్పిటీసీ కర్రి సత్యం, మాజి ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 8రోజుల ట్రైనింగ్ ఆఫ్ టీచర్స్



విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో 6రోజుల ట్రైనింగ్ ఆఫ్ టీచర్స్ ఆన్ఆంగ్ల మాధ్యమంలో విద్యాభోధన అనే కార్యక్రమం నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1, డా.ఎస్ శోభారాణి తెలిపారు. 6రోజుల శిక్షణా కార ్యక్రమంలో సెల్ఫ్ అవగాహన వాకబ్లరీ, ప్రొఫెసెన్సీ , స్పీకింగ్ సిల్క్స్,ఎఫ్ట్ వి కమ్యూనికేషన్, లెరనింగ్ అనే అంశాలపై ఎన్ఆర్సి పరిధిలోని కళాశాల అధ్యపకులకు ఆన్లైన్ ఆఫ్లైన్ శిక్షణా తరగతులు నిర్వహించడ్డాయి. కమిషనర్ ఆఫ్ కాలేటియేట్ ఎడ్యుకేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 40మంది అధా ్యపకులు శిక్షణ అందించడం జరిగింది. కళాశాల ఏజీఓ డా.సుధా, ఎన్ఆర్సి కోఆర్డినేటర్ డాక్టర్ కె ఎల్ శిరీష, మాస్టర్ ట్రైనర్స్ డి అరుణపద్మ, డాజ జి నాగశాంతి డా.ఏహెచ్డి పుష్పలత, సంతోషి అనూష, డాక్టర్ జివివి ప్రసాద్బాబు, రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2018/యుఎల్సి ఎన్ఓసి - 19014**

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ మారెడ్డి సింగారెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 136 & 143 | 71/2డి2బి | 534 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2018/యుఎల్సి ఎన్ఓసి - 19009**

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీమతి మారెడ్డి అంజని గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 111 | 71/2డి2బి | 485 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2018/యుఎల్సి ఎన్ఓసి - 19006**

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ మారెడ్డి సింగారెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 108 | 71/2డి2బి | 484 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

# డా.వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

## -వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి



విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు ఇందిరానగర్-1, బర్మా క్యాంప్ లో నూనంగా నిరి ్మంచిన డా.వై.యస్.ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపిహెచ్సి) విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 48వ వార్డ ఇంచార్జి నీలి రవి అధ్వర్యంలో ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత ్యనారాయణ, నగరమేయర్ గొలగాని హరివెంకటకుమారి జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రాష్ట్ర పార్లమెంట్ సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు రాష్ట్ర , బిసి కార్పొరేషన్ చైర్మన్ డైరెక ్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతం 14వ స్నాతకోత్సవం

## -భారత ప్రభుత్వ శాస్త్రసాంకేతిక విభాగం కార్యదర్శి చంద్రశేఖర్ హాజరు

## -కోట హరినారాయణ, వాణీశ్రీలకు గౌరవ డాక్టరేట్లు



రుషికొండ, జూన్ 10, ప్రభాతవార్త

గీతండీమ్డ్ విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గీతం ఛాన్సలర్ డాక ్టర్ వీరేంద్ర సింగ్ చౌహాన్ అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవంలో తేజ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట స్రృష్టికర్త , పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక ్టర్ కోటా హరినారాయణకు విశ్వవిద్యాలయం గౌరవ డాక ్టరేట్ (డాక ్టర్ అఫ్ సైన్స్) ప్రముఖ తెలుగు చలనచిత్ర నటి వాణిశ్రీ కి గౌరవ డాక ్టరేట్ డిలిట్ లను అందజేశారు. స్నాతకోత్సవానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్టి) కార్యదర్శి డాక ్టర్ ఎస్ చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా హాజరైపట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. శాస్త్ర విజ్ఞాన రంగంలో భారత దేశం గణనీయ ప్రగతిని సాధిస్తోందని పరిశోధనలలో శాస్త్ర ప్రచురణలలో పేటెంట్ల నమోదులో ప్రపంచంలో 3వ స్థానంలో భారతదేశం నిలిచిందని ఆయన పేర్కొన్నారు.దేశంలో పిహెచ్డి డాక ్టరేట్ లు అందుకుంటున్నారని వీటిని ప్రయోజనకరంగా మార్చడానికి నాణ్యత ప్రమాణాలపై దృష్టినిలపాలన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం సంప్రదేయేతర ఇందన వనరుల అవసరాలు, డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్న పోటీపై దేశ యువత బాధ్యతగా సరికొత్త ఆలోచనలతో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు దేశంలో వ్యవసాయ రంగం కుంటుపడి ఆహార భద్రతకు ముప్పు రాకుండా చూసుకోవాలని మనుషులతో పాటు చుట్టూ ఉండే జంతువుల ఆరోగ్య పరిరక్షణ కైడా అవసరం అన్నారు. సాంకేతిక ప్రగతితో పాటు దాని వల్ల కలిగే దుష్పరిణామాలు సహితం పరిశోధకులు అధ్యయనం చేయాలన్నారు. కృత్రిమ మేధ, ఛాట్ జిపిటి వంటివి మానవ మేధస్సును పక్కదారి పట్టించేవిగా ఉండకూడదన్నారు. గీతం ఛాన్సలర్ డాక ్టర్ వీరేంద్ర సింగ్ చౌహాన్ అధ్యక్షతను జరిగిన స్నాతకోత్సవంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం విశ్వవిద్యాలయం వార్షిక నివేధిక సమర్పించారు. గీతంలో ని వివిధ కోర్సుల సిలబస్లను బోధన విధానాలను నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) కు అనుగుణంగా మార్పుచేశామని తెలిపారు. విశ్వవిద్యాలయం అధ్యపకుడలు గడిచిన ఏడాదిలో 1900పరిశోధన పత్రాలను వెలువరించారని 18పేటెంట్లను నయోదు చేసారని 19కన్సల్టెన్సి ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం గీతంలో 43 పరిశోధన ప్రాజెక్టులు నిర్వహనలో ఉన్నాయని వెల్లడించారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రొత్సహించే దిశగా 2022-23విదాయ సంవత్సరంలో 4328మంది విద్యార్థులకు రూ. 28.15కోట్ల రూపాయల ప్రతిభా స్కాలర్షిప్లను అందజేశామన్నారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ ఉపాధ్యక్షుడు ఎమ్ గంగాధరరావు, కార్యదర్శి ఎమ్ భరద్వాజ, రిజిస్ట్రార్ డాక్టర్ డి గుణశేఖరన్ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు, డాక ్టర్ బి గీతాంజలి ప్రొఫెసర్ జయశంకర్వారియర్ విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్లు స్నాతకోత్సవం లో పాల్గొన్నారు.విశాఖ ప్రాంగణం నంచి 2022-23 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార ్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్ ఎంబిఎ బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 2769మంది పట్టభద్రులకు స్నాతకోత ్తర డిగ్రీలను, 84మంది పరిశోధక విద్యార్థులకు డాక ్టరేట్ లను (పిహెచ్డి), అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు 72మంది విద్యార్థులకు బంగారు పతకాలను స్నాతకోత్సవంలో అందజేశారు. ఉత్తమ పరిశోధకునిగా మేనేజ్మెంట్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సాయి సుధాకర్ అవార్డు అందుకోగా ఉత్తమ సిద్దాంత వ్యాసంగా (పిహెచ్డి) గీతం ఫార ్మశీనుంచి పరిశోధన జరిపిన డాక ్టర్ కె అరుణ్ అవార్డు అందుకున్నారు.



### ఆకట్టుకున్న వాణిశ్రీ ప్రసంగం:

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవంలో ప్రముఖ తెలుగు చలనచిత్ర నటి వాణిశ్రీ, కి గౌరవ డాక ్టరేట్ డిలిట్ లను అందజేశారు. ఈసందర్భంగా ఆమె చేసిన ప్రసంగం విశేషంగా ఆకుట్టుకుంది తమ కుటుంబ ఆర్ధిక పరిస్థితుల వల్ల పెద్ద చదువులు చదవాలని ఉన్నా చదవలేక పోయానని అయితే ఆలోటు పూర్తి చేసుకోవడానికి ఇప్పటికి ఏదో ఒక పుస్తకాన్ని చదవడం అలవాటు చేసుకున్నానని ఆమె తెలిపారు. ఎవరు ఎన్ని డిగ్రీలు పిహెచ్డిలు చేసిన జీవితాంతం నిరంతర విద్యార్థిగా ఉండాలని అన్నారు. తన భర్తతో సమ అందరు తమ ఇంటిలో డాక ్టరేలే అని ప్రస్తుత గౌరవ డాక ్టరేట్తో పెద్ద చదవులు చదవక పోయినా తాను వారి సరసన డాక ్టర్గాపేరు ముందు జోడించుకునే భాగ్యం దక్కిందన్నారు. దేశం ప్రజలు చల్లగా పచ్చగా ఉండాలంటే ప్రతి ఒక్కరు నెలకు ఒకట చొప్పున యొక్క నాటాలని తన జీవితంలో తాను స్వయంగా పాటించిన వృక్షోరక్షిత రక్షత: ధర్మం అదేనని తెలిపారు. తనకు మొక్కలపై ఉన్న ఆసక్తితో వాటి శాస్త్రీయ నామాలను 250కి పైగా గుర్తు పెట్టుకున్నానని దానికి వృక్షశాస్త్ర గ్రంధాలను చదివానని వెల్లడించారు.తనకు మామిడి పండ్లు అంటే బాగా ఇష్టం కావడంతో తమ ఇంటి ఆవరణలో వివిధ రకాల మామిడి మొక్కలతో పాటు నేరేడు, జామ , బొప్పాయి తదితర మొక్కలను పెంచుతున్నానని తెలిపారు. భారతీయ సంస్కృ ్కతిలో, సంప్రాదాయాలలో ఉన్న విలువైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఉమ్మడి కుటుంబంగా కలిసి జీవిచడం మంచి ఆహారపు అలవాట్లు పక్కవారికి సహాయ పడే గుణం నేటి తరానికి అవసరం అన్నారు. 40సంవత్సరాలు క్రిందట అప్పటి మంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు సూచనతో తెలంగాణాలోని బయన్నగూడెంలో 30పడకల ఆసుపత్రి 300మంది చదువుకునే విధంగా పాఠశాల నిరి ్మంచి ఇచ్చినటుల ఆమె తెలిపారు. ఇప్పటికి వాణిశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్లో పేరుతో నడుస్తున్న ఆ పాఠశాల నుంచి ఎందరో వైదు ్యలు, లాయర్లుగా ఎదిగారని ఆనందం వ్యక్తం చేశారు. తాను చేసిన మంచి పనులే తనకు నేడు గౌరవ డాక ్టరేట్ అందుకునే అదృష్టం కల్పించాయన్నారు.

# పాఠశాలల ప్రారంభం వాయిదా వేయాలని మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు విజ్ఞప్తి



జగదాంబ, జూన్ 10, ప్రభాతవార్త

గతంలో మనం ఇప్పుడు అనుభవిస్తున్న హీట్వేవ్/క్లైమాటిక్ పరిస్థితులను వైజాగ్చూడలేదని తెలియచేయడం, ఎయిర్కండిషనింగ్ రూమ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారని, చాలా మందిప్రజలు హీట్స్ట్రోక్తో భాధపడుతున్నారు. దురదృష్టవశాత్తు పాఠశాలలు జూన్ 12 నుండి తెరవబడతాయి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడం సరికాదు.చాలా ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలు సరైన , శుభ్రమైన మరుగుదొడ్లను నిర్వహించనందున, పిల్లలు ముఖ్యంగా ఆడపిల్లలు మరుగుదొడ్లను ఉపయోగించకుండా ఉండటానికి తగినంత నీరు తీసుకోవడం లేదు. ప్రస్తుతం ఉన్న వేడి పరిస్థితులతో పిల్లలు పగటిపూట ఈ వాతావరణానికి గురైతే ప్రాణనష్టం కూడా జరిగే అవకాశం ఉంది. అందువల్ల అన్ని ప్రైవేట్ అండ్ ప్రభుత్వ పాఠశాలల ప్రారంభాన్ని కనీసం 7 నుండి 10 రోజులు వాయిదా వేసేలా చూడాల్సిందిగా జిల్లా పరిపాలన, గౌరవ మంత్రిని కోరుతున్నానని మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్రాజు పేర్కొన్నారు. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల నుండి అమాయక పిల్లలను రక్షించడం మన కర్తవ్యం.నిర్ణేతలు ఎసి గదులు కార్యాలయాలు మాత్రమేకాబట్టి వాస్తవాలు తెలియకపోవచ్చు. నిర్ణయాధికారులు కూడా ప్రస్తుత పరిస్థితులను అనుభవించాలని నేను అభ్యర్థిస్తున్నానని, పి.విష్ణుకుమార్రాజు బిజెపి మాజీ ఎమ్మెల్యే అండ్ ఫ్లోర్లీడర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోరారు.

# క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

## రామచందర్ వంటి శిక్షకులు ఈ తరం అదృష్టం -బాస్కెట్ బాల్ క్రీడా రాణింపు భవితరకు ఉత్తమ మార్గం

## -ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రభుత్వ సలహాదారు శ్రీధర్రెడ్డి



విశాఖపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని ఏపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రభుత్వ సలహాదారు జి శ్రీధర్రెడ్డి భావించారు. అన్నెపు రామచందర్ వంటి శిక్షకులు ఈ తరం క్రీడాకారులకు అదృష్టం అని అన్నారు. బాస్కెట్ బాల్ క్రీడా రాణింపు భవితకు ఉత్తమ మార్గం అని పేర్కొన్న శ్రీధర్రెడ్డి రామచందర్ సుశిక్షణలో ఏపికి భారతదేశంలో ప్రాతినిద్యం వహించే క్రీడకారులుగా ఎదగా ఆశించారు. ఏపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రభుత్వ సలహాదారు శ్రీధర్రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని శ్రీ పుట్టమన్మధరావు మెమోరియల్ క్లబ్ ఆధ్వర్యంలో ఏయు ఫిజికల్ ఎడ్యుకేషన్ సౌజన్యంతో ఏర్పాటైన బాస్కెట్ బాల్ టోర్నమెంట్ చాంపియన్షిప్ 2023 లో ముఖ ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచందర్ శిక్షణలో ఇప్పటికే ఎందరో జాతీయ స్థాయి క్రీడాకారులుగ ఎదగడం అభినందనీయం అనా ్నరు. ఇక్కడ శిక్షణ పొందిన మంచి స్థాయిలో ఉద్యోగాల్లో స్థిరపడ్డ ప్రశంసనీయం అని అభినందించారు. ప్రధాన శిక్షకులు రామచందర్ మాట్లాడుతూ కమర్షియల్ శిక్షణలో మాత్రమే నడుస్తున్న ప్రస్తుత కాలంలో 3దశాబ్దాలుగా ఉచితం బాస్కెట్ బాల్ శిఓణ ఇస్తున్న తనకు విద్య నేర్పిన గురువులు స్ఫూర్తి అన్నారు. ఇదే కార్యక్రమంలో విశాఖ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్రావు, యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ జి అప్పారావు, ఇంపీరియల్ డిజైనర్ మహేశ్వరరావు సిఎసిస డిస్టర్బ్ కోట్ల మేనేజర్ కె చంద్రశేఖర్బాబు, సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు జాన్ సోమశేఖర్ తదితరులు అతిధులుగా పాల్గొన్నారు అక్షరసారిధి, సీనియర్ జర్నలిస్టు బిఎస్ చంద్రశేఖర్ సాంధాయకుడు వ్యవహరించారు.


# CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I, TONDAPU SURESH KUMAR S/O TONDAPU RAMIREDDY R/O 8-55, VOOLAPALLI, BICCAVOLE, EAST GODAVARI, changing my name from TONDAPU SURESH KUMAR to TONDAPU SURESH KUMAR REDDY S/O TONDAPU RAMIREDDY henceforth being called as TONDAPU SURESH KUMAR REDDY for all purposes.

(Ro.No. 11342)

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2018/యుఎల్సి ఎన్ఓసి - 19010**

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీమతి మారెడ్డి అంజని గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 116 | 71/2డి2బి | 503 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2018/యుఎల్సి ఎన్ఓసి - 19011**

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ మారెడ్డి సింగారెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 117 | 71/2డి2బి | 513 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2018/యుఎల్సి ఎన్ఓసి - 19005**

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీమతి చప్పిడి ప్రభావతి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 118 | 71/2డి2బి | 515 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2018/యుఎల్సి ఎన్ఓసి - 19004**

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ మారెడ్డి సింగారెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 137 & 142 | 71/2డి2బి | 533.33 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## 14, 15న ఐటిఐలలో మొదటి విడత ప్రవేశాల కొరకు కౌన్సెలింగ్



చింతపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

అల్లూరి సీతరామరాజు జిల్లాలో గల ప్రభుత్వ, ప్రయివేట్ ఐటిఐలలో మొదటి విడత ప్రవేశాల కొరకు ఈ నెల 14,15 తేదీలలో అరకు ప్రభుత్వ ఐటిఐలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఐటిఐ ప్రిన్సిపాల్ కె.రాజారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదివరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకొని అసలైన ధృవపత్రాలు తనిఖీ చేయించుకున్న వారు వారి 10వ తరగతి జిపిఎస్ ఆధారంగా 14 ఉ.9గం.లకు 1 నుంచి 250 ర్యాంక్ వారికి(జిపిఎస్ 10 నుండి 8.3) అలాగే మ.2గం.లకు 251 నుండి 500 ర్యాంకు వరకు (జిపిఎస్ 8.3 నుండి 6.8)15 ఉ.9గం.లకు 501 నుండి 750 ర్యాంక్ వరకు(జిపిఎస్ 6.8 నుండి 5.5)మధ్యాహ్నం 2గం.లకు 751 నుండి 1005 ర్యాంక్ వరకు (జిపిఎస్ 5.5 నుండి 2.2)వరకు కౌన్సిలింగ్ నిర్వహించబడునని ఆయన తెలిపారు. కౌన్సిలింగ్‌నకు హాజరవు ప్రతి ఒక్క అభ్యర్థి అసలైన ధృవ పత్రాలతో ఒరిజనల్ హజరు కావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 98661 08607, 94943 77833 నెం.లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## గురుకుల కళాశాలలో సీట్లు పెంచాలి

### టీడీపీ రాష్ట్ర ఎస్.టి.సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం డిమాండ్



పాడేరు, జూన్10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్‌లో ఆంధ్రప్రదేశ్ గురుకుల రెసిడెన్షియల్‌లో చదువుకోవటానికి సీట్లు విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం పేర్కొన్నారు. ఈనెల 9, 10వ తేదీల్లో పాడేరులో గిరిజన గురుకుల కళాశాల జరిగిన కౌన్సిలింగ్‌లో బాలురు బాలికలకు సీట్లు దొరకక నిరాశ చెంది వెనుదిరి గారని దీనికి కారణం ప్రస్తుత ప్రభుత్వం చర్య అని ఆయన ఆరోపించారు. ఎంతో మంది విద్యార్థులు గురుకుల కాలేజీల్లో ప్రవేశానికి సుదూర ప్రాంతం నుంచి వచ్చి ఏదైతే గవర్నమెంట్ ఇచ్చిన ఆదేశాల మేరకు అప్లై చేసిన ఉపయోగం లేకపోయిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు సీట్లు అధికంగా తీసుకువచ్చి వారి భవిష్యత్తుని నిలబెట్టలేకపోతున్నారని రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేరుటకు సీట్లు పెంచి అందర్నీ ఆదుకుందని ఆయన చెప్పారు అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ గిరిజన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని చెప్పేసి కొనియాడారు. అయితే ప్రతి గ్రూపులో 40 సీట్లు మాత్రమే ఇచ్చి అందులో అన్ని కమ్యూనిటీస్‌కి సర్దుబాటు చేయడం అనేది సబబు కాదని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సమస్యలను తెలుసుకొని ప్రజాపతి నిధులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుని పాడు చేయకుండా ప్రతి గ్రూప్‌కి 40 కాకుండా మినిమం 80 సీట్లు పెంచాలని గబ్బాడ సింహాచలం డిమాండ్ చేశారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 14న మహా రక్తదాన శిబిరం : ప్రిన్సిపాల్ డా.చిట్టిఅబ్బాయి



పాడేరు, జూన్ 10,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, రెడ్‌క్రాస్ చైర్మన్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీ బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుము చిట్టి అబ్బాయి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ ) జిల్లా ఆసుపత్రి రెడ్ క్రాస్ జిల్లా శాఖ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం బుధవారం 9గం.ల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు కళాశాల నూతన బిల్డింగ్‌లో నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి తెలిపారు. వేసవి కాలం రక్తనిధి కేంద్రాలలో రక్తం కొరత అధికంగా ఉందని కావున ప్రజలందరూ యువకులు రక్తదాతలు స్వచ్ఛంద సంస్థలు రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ ఐసిడిఎస్ శాఖ సచివాలయ సిబ్బంది సిఆర్పిఎఫ్ మీడియా మిత్రులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తరలివచ్చి మా ఈ మహా రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ చిట్టి అబ్బాయి సూచించారు.

## యువత సన్మార్గంలో నడవాలి : పాడేరు సిఐ సుధాకర్

పాడేరు, జూన్ 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాడేరు సీఐ సుధాకర్, పాడేరు ఎస్సైలు లక్ష్మణ రావు, రంజిత్ గుట్టులుపుట్టు పంచాయతీ గ్రామాలైన సంతబయలు, డబ్బపుట్టు, వంతలగుమ్మి పర్యటించి గ్రామాల్లో శాంతి భద్రతల విషయమే అనేక విషయాలు గ్రామస్తులతో చర్చించి గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకున్నారు. గ్రామాల్లో జరిగిన కేసులు గురించి చెప్తూ మరల అటువంటి కేసులు గ్రామాల్లో జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించారు. యువత వాహనాలు జాగ్రత్తగా నడపాలని, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని లేకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. యువత మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని తెలిపారు. సైబర్ నేరాల, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రోగ్రాంలో గుత్తులుపుట్టు సర్పంచ్ అలాగే ఇతర పెద్దలు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పోలీసులు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పలు శాఖల అధికారుల బాధ్యత స్వీకరణ



కోటవురట్ల, జూన్ 10, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బదిలీల్లో భాగంగా పలు శాఖల అధికారులు బాధ్యతలు స్వీకరించారు. కోటవురట్ల మండలంలో ఎంపీడీవోగా వి.కాశీ విశ్వనాథం బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలంలో ఈఓ ఆర్డీగా పని చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా సరోజిని బాధ్యతలు స్వీకరించారు. హుకుంపేట మండలంలో వ్యవసాయ శాఖ అధికారులుగా పనిచేసే బదిలీపై కోటవురట్ల వచ్చారు. ఇంతకాలం నక్కపల్లి మండలం వ్యవసాయ అధికారిగా ప్రసాద్ ఇక్కడ విధులు నిర్వహించేవారు. ఈ సందర్భంగా బదిలీపై వచ్చిన అధికారులకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసీపీ సీనియర్ నేత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



కోటవురట్ల, జూన్ 10, ప్రభాతవార్త

ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజా సాగి చిరంజీవి బాబు (రామ్ భద్రరాజు) ఇటీవల స్వర్గస్తులు అయిన విషయం అందరికీ తెలిసిందే. శనివారం మాజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు గ్రామంలో ఇంటికి వచ్చి ఆయన కుమారుడు రాజా సాగి సతీష్ బాబుని పరామర్శించారు. అనంతరం చిరంజీవి బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభలో తీర్మానాలు




అరకులోయ, జూన్ 10, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని శారద నికేతన్ స్కూల్ (సున్నం రామయ్య నగర్)లో జరిగిన గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభలో తీర్మానించిన ముఖ్యమైన తీర్మానాల వివరాలను ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లోత రాంబాబు, కిల్లో సురేంద్ర శనివారం స్థానిక ఆదివాసీ గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం పేరును ఆదివాసీ గిరిజన సంఘం పేరుగా మార్చాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, ఎర్రవరం, అనంతగిరి మండలం, పెదకోట, ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం ఏజెన్సీ ప్రాంతంలో అదాని ప్రైవేట్ సంస్థలకు హైడ్రోపవర్ ప్రాజెక్ట్, తుపాకీ తయారీ ప్రాజెక్టు నిర్మాణం తక్షణమే ఆపాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్ట్ నిర్మాణాలకు నిచ్చిన అనుమతి వెంటనే ఆపాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అటవీ పర్యావరణ చట్ట నియమాలు సవరించడాన్ని వ్యతిరేకించాలని, 5,6వ షెడ్యూల్లో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన అడవి, భూమి, సహజ వనరులు, గ్రామ సభ అధికారాలను రక్షించాలని తీర్మానించినట్లు తెలిపారు. అటవీభూమిలో అటవీ హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ఆదివాసీ ప్రాంతంలో ప్రైవేట్ సంస్థలకు ప్రవేశం కల్పించడాన్ని వ్యతిరేకించాలన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గిరిజనేతరులకు ఆదివాసీ జాబితాలో చేర్చి ఆదివాసీ హక్కులను రిజర్వేషన్లను కాలరాయడాన్ని గిరిజన సంఘం వ్యతిరేకిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించి, గిరిజన ప్రజలకు ఇల్లుకు ఇల్లు భూమికి భూమి నివ్వాలని, 1/70చట్టం పటిష్టంగా అమలు చేయాలని, 1/70 చట్టం రద్దు చేయాలని కొంత మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లను వ్యతిరేకించాలని, జీఓ నెం.3 చట్టబద్ధత కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆదివాసీ ప్రాంతంలో గిరిజన సంస్కృతి, ఆచారాలు కాపాడాలని, గిరిజనుల సంక్షేమంపై దాడిని వ్యతిరేకించాలని, గిరిజన స్వయం ప్రతిపత్తి జిల్లా కౌన్సిల్ ఏర్పాటు చెయ్యాలని, ఆదివాసీ ప్రాంతంలో మాతృ భాష విద్యావాలంటీర్లను రెన్యూవల్ చెయ్యాలని, నాన్ షెడ్యూల్ గ్రామాలను 5వ షెడ్యూల్ ఏరియాలో కలపాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని, పాడేరు ఏజెన్సీలో 60 కోట్లు కాఫీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జీడి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను చేసినట్లు వారు చెప్పారు, ఇదిలా ఉండగా అరకులో ఈనెల 6,7,8 తేదీల్లో నిర్వహించిన ఆదివాసీ ఆటాపాటా మాట కార్యక్రమం మరియు గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభలను అన్నివిధాలుగా సహకారం అందించి విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.బాలదేవ్, రామన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న వాలంటీర్లు

### వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి

కూనవరం, జూన్ 10, ప్రభాతవార్త

వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారని, మరింత బాధ్యతాయుతంగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని రంపచోడవరం శాసనసభ్యురాలు ధన లక్ష్మి అన్నారు. కూనవరం మండలం కోతుల గుట్ట వద్ద నున్న వెలుగు కార్యక్రమంలో శనివారం గ్రామ వాలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని జగనన్న ప్రభుత్వంలో ప్రతి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. అనంతరం మండలంలో సేవారత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు కాలువతో సత్కరించి మెడల్స్‌తో సర్టిఫికెట్లు అందజేసి సన్మానించారు. అనంతరం స్థానిక జడ్పిటిసి గ్రాంట్ నుండి మంజూరైన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

## చూచిరేవులగూడెం రోడ్డుకు నిధులు మంజూరు



కూనవరం, జూన్ 10, ప్రభాతవార్త

చూచిరేవులగూడెం రోడ్డుకు 10 లక్షలు, జగ్గ వరం రోడ్డుకు 5 లక్షల నిధులతో ఈ పనులు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జెడ్పిటిసి సభ్యురాలు గుజ్జా విజయ, ఎంపీపీ అధ్యక్షురాలు పాయం రంగమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ పార్వతి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు ఆవుల మరి యాదాస్, మేరు కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధరరావు, అరవా వెంకట రామారావు, గుజ్జా బాబు, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, మండల నాయకులు ఇంటి పూర్ణయ్య, చిలకం హరినాథ్, కొండల రావు, మహిళా నాయకురాలు కొమ్మాని సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### పద్మనాభం మండల వైసిపి పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ ఆధ్వర్యంలో

## భీమిలి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



పద్మనాభం, జూన్ 10, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో భీమిలి ఎమ్మెల్యే ముత్యం శెట్టి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలకు సోమవారం ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని పద్మనాభ మండల వైసీపీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకుని సోమవారం పద్మనాభం మండలపరిషత్ ఆవరణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని అభిమాన నాయకుని జన్మదిన వేడుకలు ఘనంగా జరగనున్నాయి. కావున పద్మనాభం మండలంలో అన్ని గ్రామాల నాయకులు అవంతి అభిమానులు సోమవారం జరగబోయే కార్యక్రమాల్లో పాల్గొని నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం, జూన్ 10, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం, టి.నగరపాలెం గ్రామంలో నందమూరి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నటసింహ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తమ్మిన రాము, పోట్నూరు చిట్టిబాబు, పోట్నూరు రామలక్ష్మణులు, టిడిపి కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## వారాహి యాత్రను జయప్రదం చేయండి..

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ అరుకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ వి.గొంగులయ్య



నర్సీపట్నం, జూన్10, ప్రభాతవార్త

ఈ నెల 14 నుంచి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహించే వారాహి యాత్ర వేలాదిగా జన సేన శ్రేణులు తరలివచ్చి ఈ యాత్రను విజయ వంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సీపట్నం వారాహి రథయాత్ర సమ న్వయకర్త బొలిశెట్టి సత్యనారాయణ అరుక్కు పార్ల మెంట్ ఇన్‌చార్జ్ వి.గొంగులయ్య పిలుపునిచ్చారు. శనివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎన్జీఒ హోమ్‌లో వారాహి యాత్రకు సంబంధించి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారాహి రథయాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లా డుతూ పవన్ వారాహి యాత్రపై రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. ఈ యాత్రలో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం నుంచి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు సంఘీభావం. తెలపాలన్నారు. వారాహి యాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు సంక్షేమం పేరుతో సంక్షోభం వైపు అడుగులేస్తున్న ప్రభుత్వ విధానాలను పవన్ కళ్యాణ్ ప్రజలకు వివరిస్తారన్నారు. కావున ఈ యాత్రను జనసైనికులు విజయవంతం చేయాలన్నారు. పాడేరు ఇన్‌చార్జ్, నర్సీపట్నం వారాహి యాత్ర సమన్వయకర్త వంపూరు గంగులయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేపడుతున్న వారాహి యాత్ర ప్రత్యర్థులపై దండయాత్ర, ప్రజాసమస్యలపై పోరాటయాత్ర, జన సైనికులకు ఉత్సాహయాత్ర అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు వెలగా వెంకట రమణ, సీనియర్ నాయకులు శివపూడి చక్రవర్తి, మాకవరపాలెం నాయకులు కర్రి సంతోష్, కొండల రావు, నియోజకవర్గంలోని జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 12న నర్సీపట్నం ఐటిఐ వద్ద అప్రెంటిస్ మేళా

నర్సీపట్నం, జూన్10, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ ఐటిఐ వద్ద ఈ నెల 12వ తేదీ సోమవారం ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ డి.శ్రీనివాసాచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10కంపెనీలు ఈ మేళాకు హాజరవుతారని పేర్కొన్నారు. ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలు, రెండు పాస్ ఫోటోలతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## గ్రంథాలయానికి సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేయిస్తా

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు



నర్సీపట్నం, జూన్10, ప్రభాతవార్త

చదువులకు, పోటీ పరీక్షార్థులకు ఇతర ప్రజానీకానికి ఎన్నో ఎన్నెన్నో సేవలందిస్తున్న నర్సీపట్నం శాఖా గ్రంథాలయానికి తనవంతుగా సోలార్ సిస్టం ఏర్పాటు చేయిస్తానని నర్సీపట్నం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు హామీ ఇచ్చారు. శని వారం నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిర్వ హణలోనూ అభివృద్ధిలోనూ వసతి ఏర్పాట్లలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉంచిన గ్రంథాలయాధికారి పి.దమయంతిని ఆమె పని విధానాన్ని ఆయన కొనియాడారు. ఎంఇఒ జి.సాయిశైలజ మాట్లాడుతూ లైబ్రేరియన్ అమె భర్త ప్రభాకర్ సహకారంతో అత్యంత సమర్ధవంతంగా గ్రంథాలయంలో చదువులకు సేవలు అందిస్తున్నారన్నారు. సమ్మర్ క్యాంప్‌ని ఎంతోమంది సహకారంతో అద్భుతంగా నిర్వహించారన్నారు. సమ్మర్ క్యాంపు నిర్వహణలో జన విజ్ఞాన వేదిక సహకారం తీసుకోవడం బాగుందన్నారు. విశ్రాంత గ్రంథాలయ అధికారి జి.మురళీకృష్ణ. మాట్లాడుతూ శాఖా గ్రంథాలయం ఈ స్థాయిలో రూపుదిద్దుకోవడానికి సన్యాసిపాత్రుడు చేసిన కృషిని సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యా అందరిని విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ రాజు, డా.జి.అలేఖ్య, దివ్య, విద్యార్థులు, యువకులు సమ్మర్ క్యాంపులోని వారి అనుభవాలను తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విశ్రాంత ఎంఇఒ కాగిత అప్పా రావు, విశ్రాంత ప్రిన్సిపాల్ కుమార్ బాబు, రిసోర్స్ పర్సన్స్ కనకరాజు, జయలక్ష్మి రాఘవ కుమారి, పిశ్రీనివాస్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత పి.ప్రభాకర్‌రావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు, నాతవరం గ్రంథాలయాధికారి ఆర్.కన్నబాబు పాల్గొన్నారు.

## ప్రతిరోజు వాహనాన్ని పరిశీలించాలి : రవి కిరణ్



నక్కపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు మెరుగైన సేవలందించే కార్యక్రమంలో భాగంగా అత్యవసర పరిస్థితులు బట్టి నడుపుతున్న 108,104 వాహన సామర్థ్యాలను ప్రతిరోజు పరిశీలించుకోవాలని విశాఖపట్నం జోనల్ వాహన తనిఖీ అధికారి రవి కిరణ్ సూచిం చారు. శనివారం సాయంత్రం పాయకరావుపేట నియోజకవర్గంలో నడపబడుతున్న 108, 104 వాహన సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. ఎండలు తీవ్రతరంగా ఉండటం వల్ల వాహనాలు ఏ విధంగా పని చేస్తున్నాయి. ఇంజన్ సామర్థ్యం ఏ విధంగా ఉన్నాయి అనేది పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ప్రధానంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకునే విషయంలో ఈ రెండు వాహనాలు పనిచేయాలని, ఆ విధంగా పనిచేయాలంటే డ్రైవర్తో సహా నుండి సిబ్బంది కూడా జాగ్రత్తలు తీసుకోవాలని రవి కిరణ్ సూచించారు. రెండు వాహనాల సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఓటమి భయంతో ఓట్లను తొలగిస్తున్న సి.ఎం జగన్ : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, జూన్10, ప్రభాతవార్త

ఓటమి భయంతో సీఎం జగన్ ఓట్లను తొలగిస్తున్నారని మాజీ మంత్రి చింతకాయల అన్నపాత్రుడు ఆరోపించారు. శనివారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో రాష్ట్రంలో లక్షల సంఖ్యలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లను భారీగా తొలగిస్తున్నారన్నారు. ఏ కారణంతో తొలగిస్తున్నారో ఆ ఓటరుకి కనీసం నోటికి నోటీసు కూడా జారీ చేయకుండా ఓట్లు తొలగించడం దారుణన్నారు. ఈ తొలగింపు వలన ఎవరికి ఓటు ఉందో ఎవరికి ఓటు లేదో కూడా తెలియడం లేదన్నారు. ఈ తొలగింపులో అధికార పార్టీకి అనుకూలంగా ఉండే ఓట్లు మాత్రం తొలగింపు కావట్లేదని చెప్పారు. నిబంధనల ప్రకారం ఈ తొలగింపు ప్రక్రియ బూత్ లెవెల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరగాలని, కానీ ఇక్కడ వాలంటీర్లు ఎలా రాస్తే అలా తొలగిస్తున్నారన్నారు. వైసిపీ: పార్టీకి అనుకూలంగా ఉండేవారికి దొంగ ఓట్లు భారీగా నమోదు చేస్తున్నారని. ఆరోపించారు. ఉదాహారణకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, శ్యామలానగర్ 38వ నెంబర్ బూతులో 2-14-121 గల ఇంటి నెంబర్లో ఒక డోర్ నెంబర్ పై 800 ఓట్లు ఉన్నాయని, ఒక కాలేజీ డోర్ నెంబర్ మీద 45 ఓట్లు ఉన్నాయన్నారు. ఒక్క బూతులోనే సుమారు 800 దొంగ ఓట్లు నమోదు అయ్యాయంటే నియోజకవర్గం, రాష్ట్ర వేప్తంగ ఎన్ని దొంగ ఓట్లు నమోదయ్యాయో ఊహించుకోవచ్చునన్నారు. 2023 జనవరి 5వ తేదీన ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన జాబితా ప్రకారం సుమారు 10 లక్షల ఓట్లను తొలగించారని చెప్పారు. ఒక ఓటర్ చనిపోతే ఆ కుటుంబానికి నోటీసు ఇచ్చి, అప్పుడు మాత్రమే చనిపోయిన వ్యక్తి ఓటు తొలగించాలి. కానీ అలా ఎక్కడా జరగడం లేదన్నారు. ఒక్క నర్సీపట్నం నియోజకవర్గంలోనే సుమారు 17 వేల ఫేర్, డెత్ ఓట్లను గుర్తించి వాటిని పరిశీలించి తొలగించాలని అర్జీలకు పిర్యాదు చేసినా కేవలం వాటిలో 2443 ఓట్లు మాత్రమే. తొలగించారని, మన ఓటు ఉందో, లేదో తెలుసుకోవాలంటే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌లో చూసుకోవచ్చునన్నారు. కాబట్టి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ పోలింగ్ ఏజెంట్లు ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితా, పరిశీలిస్తూ, తొలగించిన ఓట్లను ఫారం-8 ద్వారా మళ్ళీ నమోదు చేసుకోవాలని సూచించారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్



నర్సీపట్నం, జూన్10, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన బోడపాటి సుబ్బలక్ష్మి, కోనేటి రామకృష్ణ శనివారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు విలేకరుల తో మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సరఫరా, పారిశుధ్యం, వీధిలైట్లు, ప్రాధాన్య అంశాలుగా తీసుకొని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా, శక్తివంచన లేకుండా కృషి చేస్తామ న్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయటం ద్వారా, ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని, ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు.

## జగనన్న తోడుంటే పల్లెలన్నీ పచ్చగా ఉంటాయి

### గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు





నక్కపల్లి,జూన్ 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగనన్న తోడు ఉంటే ఆ పల్లెలని అభివృద్ధితో పచ్చగా ఉంటాయని పేద బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా బలపడతారని, నిత్యం వారి జీవితాల్లో సంతోషం చూడగలుగుతామని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. ప్రతిష్టాత్మంగా జరుగుతున్న గడపగడప కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెద్ద దొడ్డిగల్లు గ్రామంలో ఆయన పర్యటించారు. ముందుగా గ్రామానికి పర్యటనకు వచ్చిన ఆయనకు సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, భర్త నాగప్పలరాజు, ఎంపీటీసీ గొర్ల దుర్గ, గోవిందులతోపాటు వైకాపా పార్టీ నాయకులు ముస్లిం నాయకులు స్వాగతం పలికారు. అనంతరం సుందరంగా తీర్చి దిద్దిన సచివాలయ భవనాన్ని పైలెట్ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన వాటర్ ప్రాజెక్టును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందజేసిన పథకాలు ఎంతవరకు అందాయి ఇంకా అందాల్సిన పథకాలపై వారితో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సకాలంలో అన్ని అందజేస్తున్నారని, ఇటువంటి పథకాలు ఎన్నడూ చూడలేదని ప్రజలు చెబుతుంటే సంతోషించారు ఇదిలా ఉండగా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే ఎట్టి పరిస్థితుల్లో అర్హతుండి పథకం అందలేదని మాట రాకూడదని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పిఆర్ డి.వెంకటనారాయణ, తాసిల్దార్ అంబేద్కర్‌లతోపాటు మండల అధికారులు అందరికీ సూచించారు. గడపగడప ద్వారా వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సకాలంలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సురకాసురు గోవిందు, సీనియర్ పార్టీ నాయకులు సీరం నరసింహమూర్తి, ఎర్రుపల్లి ముసలయ్య, ఎండి సుభాని, అల్లాడ కొండబాబు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సేవలందిస్తున్నారు సంతోషం.... ఆ సేవలు ఉపయోగపడేటట్లు ఉండాలి....

### వైద్యులకు సూచించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు





నక్కపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా ప్రభుత్వం పేద ప్రజలకు సక్రమమైన రీతిలో వైద్య సేవలు అందించేటట్లు, కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతుంటే ఆ ఖర్చు వృధా కాకుండా సకాలంలో ఆసుపత్రికి వచ్చిన వారికి సేవలందించాలని, పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో విద్యుత్ సౌకర్యం అంతరాయంతో నీటి సరఫరా సక్రమంగా లేదని, రోగులు ఇబ్బందులు పడుతున్నారని పలు రాజకీయ పార్టీలు, పత్రికలో వచ్చిన కథనాలపై స్పందించిన శనివారం ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేశారు. వైద్య సేవలపై రోగులతో మాట్లాడారు. నిర్లక్ష్యం పనిచేయదని ప్రధానంగా నీటి సరఫరా అవసరాన్ని బోరుపాడై నాలుగు రోజులు అవుతున్న ఎందుకు స్పందించలేదని సూపరిండెంట్ను ప్రశ్నించారు. నిరంతరం ఆసుపత్రిను పరిశీలిస్తానని మరోసారి ఇలా జరిగితే క్షమించేది లేదని రైతులకు సిబ్బందికి హెచ్చరించారు. అనంతరం ఆస్పత్రికి సంబంధించిన కొన్ని విషయాలపై చర్చించారు. ఆయనతో పాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, ఉప సర్పంచ్ వీసం రాజు, సీనియర్ వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి, సొరకాసుల గోవిందు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, గొర్ల నాగప్పలరాజు, అల్లాడ కొండబాబు తదితరులు ఉన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలి : టిడిపి



నక్కపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

అత్యంత దారుణంగా రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుల పైన మోయలేని భారం మోపుతూ వస్తుందని, అందులో ప్రధానంగా ఊహించిన రీతిలో కరెంటు చార్జీలు పెంచుతుందని, ఆ చార్జీలను తక్షణమే తగ్గించాలని టిడిపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ వినోద్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంట అబద్ధం, రాష్ట్ర యూత్ నాయకుడు గుర్రం రామకృష్ణుడు సంయుక్తంగా మాట్లాడారు. ఇంత దారుణంగా ఏనాడు ఏ ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే గ్రామస్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.





మండలంలోని పెద్దదొడ్డిగల్లు గ్రామంలో శనివారం జరిగిన గడపగడప కార్యక్రమంలో సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, భర్త నాగప్పలరాజులు ఎమ్మెల్యే గొల్లబాబు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటించారు. జడ్పిటిసి గోసలకాసులమ్మ, ఎంపీపీ ఏనుగుల రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వైకాపా నాయకులు జనపరెడ్డి శేషారత్నం, సీరం నరసింహమూర్తి, గొర్ల గోవిందు, దుర్గ, అల్లాడ కొండబాబులు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఒక్కరోజులో కరోనా కేసులు 186, మృతి జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,49,92,648

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్10:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతుంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 186కేసులు నమోదయ్యాయి. మృతి నమోదుకాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితులసంఖ్య 4,49,92,648కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,259 మంది కోలుకొగా 2501మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,888 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు1.18శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,69,489కి చేరగా,80,20,783 మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 69,06,677కి చేరింది.అందులో 68,33,418 మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,512కిచేరింది.అందులో 40,48,084 మంది కోలుకు న్నారు.40,356మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 36,10,537కి చేరింది.అందులో 35,72,434మంది కోలుకున్నారు. 38,080 మంది మరణించారు.

# ఎన్‌సిపికి ఇద్దరు వర్కింగ్‌ప్రెసిడెంట్ల నియామకం

● కుమార్తె సుప్రియాసూలే, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌కు కొత్తబాధ్యతలు ● అజిత్‌ను పక్కనపెట్టిన పవార్



**న్యూఢిల్లీ, జూన్ 10:** ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ పార్టీ కార్యవర్గాన్ని ప్రక్షాళనచేసారు. పార్టీ 25వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈమార్పులు చేర్పులకు అంగీకారం తెలిపారు. పిఎం సంగ్మాతో కలిసి 1999లో పవార్ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి మహారాష్ట్రలో అప్రతిహతంగా కొనసాగుతున్న ఎన్‌సిపికి ఇటీవలే తన మేనల్లుడు అజిత్‌పవార్‌తో కొంతమేర చిక్కులు వచ్చాయి. తదనంతరం ఆయన మళ్లీ ఎన్‌సిపిలోకి రావడం ఎంవిఎ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా కూడా పనిచేయడం వంటి సంఘటనలుజరిగాయి. అయితే పార్టీ ప్రక్షాళనలో ఇపుడు శరద్‌పవార్ తన సోదరుడు అజిత్‌ను పక్కనపెట్టారు. ఆయన స్థానంలో పవార్ కుమార్తె సుప్రియాసూలే, గతంలో కేంద్ర మంత్రిగాపనిచేసిన ప్రఫుల్‌పటేల్‌లను వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా నియమించారు. అంతేకాకుండా పటేల్‌కు మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, గోవా రాష్ట్రాల బాధ్యతలను అప్పగించారు. అలాగేతన కుమార్తె సుప్రియాసూలేకు మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, మహిలలు, యువత, లోక్‌సభ సమన్వయం బాద్యతలను అప్పగించారు. వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా ఆమె ఈ బాధ్యతలనిర్వహిస్తారని పవార్ మీడియాకు తెలిపారు. వీరితోపాటే పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ తత్కారేకు ఒడిశా, పశ్చిమబెంగాల్, రైతులు, మైనార్టీ విభాగం బాధ్యతలు అప్పగించారు. పార్టీపరంగా అజిత్‌పవార్ సమక్షంలోనే శరద్‌పవార్ ఈప్రకటన చేసారు. మహారాష్ట్రలోని బారామతినుంచి సుప్రియాసూలే ఎంపిగా కొనసాగుతున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలపట్ల ఆమె సంతోషం వ్యక్తంచేస్తూ పార్టీకి మరింత అంకితభావంతోపనిచేస్తానన్నారు. ఎన్‌సిపి వార్షికోత్సవం సందర్భంగా తనతోపాటు ప్రఫుల్‌పటేల్ ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎన్నికయ్యామని, పార్టీకి ఎంతో రుణపడి ఉంటామన్నారు. ఎంతోనమ్మకంతో తనపై ఉంచి బాధ్యతలను శక్తివంచనలేకుండా నిర్వర్తిస్తానని చెప్పారు. ఎన్‌సిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులనుంచి కూడా తనకు గతంలో మంచి మద్దతు లభించిందని, భవిష్యత్తులోకూడా కొనసాగుతుందని ఆకాంక్షించారు. అలాగే పవార్ జాతీయ అధ్యక్షుడిగా చేసిన రాజీనామాను వెనక్కితీసుకున్నారు. ఆయన నిర్ణయంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉవ్వెత్తుస్థాయిలో నిరసనలు ఆందోళనలు వ్యక్తంచేసారు. పవార్ ఆఫర్‌ను తిరస్కరించిన పార్టీ కమిటీ ఆయనే అధ్యక్షుడుగా కొనసాగాలని తీర్మానించింది. మీరు చూపించిన ఆదరాభిమానాలను కాదనలేనని, మీపై ఉన్న గౌరవంతోనే రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు పవార్ తెలిపారు. శరద్‌పవార్ మేనల్లుడు అజిత్‌పవార్‌కు ఈ కార్యవర్గంలో ఎలాంటి బాధ్యతలను అప్పగించలేదు. అయితే అజిత్ ఎంతమాత్రం నిరాశపడలేదని, మహారాష్ట్రకోసం పనిచేయాలని నిర్ణయం మకున్నట్లు ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. అంతేకాకుండా పటేల్, సుప్రియాసూలేలకు అభినందనలు తెలిపారు. అంతకుముందు అజిత్‌పవార్ ఎన్‌సిపినుంచి బయటకు వచ్చి బిజెపితో చేతులు కలుపుతారన్న వార్తలు గుప్పుమన్నాయి. అయితే ఆ తర్వాత అజిత్ స్వయంగా తాను కాషాయదళంలో చేరడంలేదని స్పష్టతనివ్వడంతో ఆ పుకార్లకు తెరపడింది.

## బిజెపి అసహనానికి ఇదే నిదర్శనం: చిదంబరం



**న్యూఢిల్లీ, జూన్ 10:** ఒడిశా రైలు ప్రమాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్రమోడీకి ఇటీవల లేఖ రాశారు. దీన్ని కర్ణాటకకు చెందిన నలుగురు బిజెపి ఎంపీలు తీవ్రంగా విమర్శించారు. బిజెపి ఎంపిల విమర్శలపై తాజాగా కాంగ్రెస్ సీనియన్ నేత చిదంబరం తీవ్రంగా స్పందించారు. బిజెపి ఎలాంటి విమర్శలను సహించలేదని చెప్పడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఖర్గే రాసిన లేఖకు ప్రతిస్పందనగా బిజెపి ఎంపీలు విడుదల చేసిన లేఖలో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు. సిబిఐ ఉన్నది నేరాలపై విచారణ జరపడానికని ప్రధానికి రాసిన లేఖలో ఖర్గే అన్నారు. రైలు ప్రమాద ఘటనలపై దర్యాప్తు చేయడం సిబిఐ పని కాదన్నారు. సాంకేతిక, వ్యవస్థాగత, రాజకీయ వైఫల్యాలను సిబిఐ తేల్చలేదన్నారు. అలాగే రైల్వే భద్రతకు అనేక చర్యలు తీసుకుంటున్నామంటూ ఇప్పటి వరకు చెబుతూ వచ్చిన ప్రభుత్వ డొల్లతనం తేటతెల్లమైందని విమర్శించారు. దీనిపై బిజెపి ఎంపీలు తేజస్వీ సూర్య, పిసి మోహన్, మునిస్వామి, సదానంద గౌడ ఘాటుగా స్పందించారు. వాట్సప్ యూనివర్సిటీ నుంచి వచ్చిన సమాచారంతో ప్రధానికి లేఖ రాయడం ఖర్గే స్థాయి నేతకు తగదని విమర్శించారు. బిజెపి ఎంపీల విమర్శలపై చిదంబరం స్పందిస్తూ, ఇది బిజెపి అసహనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాజ్య సభలో ప్రతిపక్ష నేతగా ప్రధానికి లేఖ రాసే హక్కు ఖర్గేకు ఉందన్నారు. ప్రజా స్వామ్యంలో అలాంటి లేఖలకు ప్రధాని స్వయంగా స్పందిస్తారని ప్రజలు ఆశిస్తారని అన్నారు. కానీ మన ప్రజాస్వామ్యంలో మాత్రం ఇలాంటి లేఖలకు బదులివ్వడం తగదని ప్రధాని భావిస్తారని విమర్శించారు. పైగా దీన్ని బిజెపి ఎంపీలు తమ భుజాలపై వేసుకొని స్పందించడం ఏ మాత్రం సరికాదని అన్నారు.

# డికె శివకుమార్ పాదయాత్ర కేసు రద్దు



**బెంగళూరు, జూన్ 10:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మీద నమోదైన కేసుల నుంచి ఆయన ఒక్కొక్క కేసు నుంచి విముక్తి పొందుతున్నారు. కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్‌పై నమోదు అయిన ఒక కేసును కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. అయితే మరో రెండు కేసుల్లో స్టే విధించింది. ప్రస్తుతానికి డికె శివకుమార్ హైకోర్టు ఆదేశాలతో ఊపిరిపీల్చుకున్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే డికె కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుంది.తమిళనాడు సరిహద్దులో మేకే దాటు డ్యామ్ నిర్మాణ ప్రాజెక్టును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో డికె శివకుమార్‌చేపట్టిన పాదయాత్రలో కరోనా నిబంధనలను ఉల్లంఘించి అంటువ్యాధులు వ్యాపింప చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మీద బెంగళూరులోని ఉప్పరపేట పోలీస్ స్టేషన్‌లో గతంలో కేసు నమోదైంది. ఆ కేసును కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు జస్టిస్ ఎం.నాగప్రసన్న ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై దాఖలైన ఫిర్యాదును రద్దుచేయాలని డికె శివకుమార్ హైకోర్టును అభ్యర్థించారు. ఈ క్రమంలో డికె శివకుమార్ మీద దాఖలు చేసిన పిటిషన్‌ను ఆమోదించింది. అదే సమయంలో కొవిడ్ నిబంధ నలను ఉల్లంఘించారనే ఆరోపణలపై ప్రకృతి విపత్తు నిర్వహణ చట్టం కింద కనకపుర టౌన్ పోలీస్ స్టేషన్‌లో, బెంగళూరు లోని హలాసురు పోలీస్ స్టేషన్ నమోదు చేసిన రెండు వేర్వురు కేసుల విచారణ వాయిదా వేసిన కోర్టు ఆ రెండు కేసుల్లో స్టే విధించింది. తదుపరి చట్టపరమైన చర్యలను కోర్టు వాయిదా వేసింది. మరోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు మండ్యలో ప్రజాధ్వని యాత్ర సందర్భంగా కార్యకర్తలపై రూ.500 నోట్లు విసిరిన కేసుకు సంబంధించి మండ్య రూరల్ పోలీస్ స్టేషన్‌లో దాఖలు చేసిన పిటిషనర్ కేసును ఉపసంహరించు కున్నారు. కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టుకు పోలీసులు బి రిపోర్టు సమర్పిం చడంతో డికె శివకుమార్ మీద నమోదు చేసిన కేసు ఉపసంహరించుకున్నారు.

మేకేదాటు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2022 జనవరి 9 నుంచి 10 రోజుల పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. నడక సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా, అంటువ్యాధి వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలపై కర్ణాటక అంటు వ్యాధుల నివారణ చట్టంకింద డికె శివకుమార్ మీద కేసు నమోదుచేయబడింది.



## ఒకే రన్‌వేపైకి రెండు విమానాలు..

**టోక్యో, జూన్ 10:** జపాన్ రాజధాని టోక్యోలోని ఓ ప్రధాన విమానాశ్రయంలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. రన్‌వేపై రెండు కమర్షియల్ విమానాలు ప్రమాదవశాత్తూ ఒకదాన్నొకటి తాకాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని అధికారులు వెల్లడించారు. టోక్యోలోని హనేడా ఎయిర్‌పోర్టులో స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బ్యాంకాక్ బయల్దేరిన థాయ్ ఎయిర్‌వేస్ ఇంటర్నేషనల్ విమానం, తైపీకి బయల్దేరిన ఇవా ఎయిర్‌వేస్ విమానం రన్‌వేపై ఒకేసారి వచ్చి ఒకదాన్నొకటి తాకాయి. దీంతో పైలట్లు వెంటనే అప్రమత్తమై విమానాలను నిలిపి వేశారు. ఒకే రన్‌వేపై రెండు విమానాలు నిలిపిన దృశ్యాలు సామాజిక మాధ్యమా ల్లో వైరల్ అవుతున్నాయి.ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలుకాలేదు.అయితే ఈ విమానం వింగ్‌లెట్ స్వల్పంగా దెబ్బతింది. ఆ వింగ్ బాగాలు రన్‌వైపై పడ్డాయి. కాగా ఈ ప్రమాదానికి గలకారణాలు తెలియరాలేదు. రెండు విమానాలను ఒకేసారి రన్‌వైపైకిఎలా అనుమతించాలన్న దానిపై స్పష్టతలేదు. దీనిపై ఎయిర్‌లైన్ సంస్థలు గానీ,ఎయిర్‌పోర్టు అధికారులు గానీ స్పందించలేదు. ఈ విమానాశ్రయంలో నాలుగురన్‌వేలు ఉన్నాయి.ప్రస్తుతానికి ఘటనజరిగిన రన్‌వేను తాత్కాలి కంగామూసి వేశారు.దీంతో కొన్ని విమానాల రాకపోకలు ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.



## సెలవులో ఉన్న టీచర్లకు రిటైర్మెంట్!

### ఉత్తరాఖండ్ కీలక నిర్ణయం

**డెహ్రాడూన్, జూన్ 10:** ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విధులకు హాజరుకాకుండా సుదీర్ఘకాలం సెలవులో ఉన్న టీచర్లతో పదవీ విరమణ చేయించనుంది. వారి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ధన్ సింగ్ రావత్ ఇటీవల ప్రకటించారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలలు అంతకంటే ఎక్కువ కాలం నుంచి స్కూళ్లకు రాకుండా విధుల నుంచి తప్పించుకుంటున్న ఉపాధ్యాయుల జాబితాను తయారుచేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఇలాంటి వారు దాదాపు150 మంది ఉన్నారని, వారందరితో పదవీ విరమణ చేయించాలని సర్కారు నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. జాబితా పూర్తయిన తర్వాత వారికి రిటైర్మెంట్ ఇచ్చి కొత్త నియామకాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కొండల ప్రాంతంలో ఉన్న జిల్లాల్లో నియామకాలు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో చాలా మంది విధులకు రావట్లేదు. రాకపోకలు ఇబ్బందిగా ఉన్నాయని చెబుతూ చాలా మంది దీర్ఘకాల సెలవులను తీసుకుంటున్నట్లు విద్యాశాఖ అధికారిక వర్గాలు తెలిపాయి. కొందరైతే జీతం లేని సెలవుల ఆప్షన్ కింద సంవత్సరాల తరబడి విధులకు గైర్హాజరవుతున్నట్లు తేలింది. అయితే ఇలా సుదీర్ఘకాలం సెలవుల్ల ఉన్న వారికి స్వచ్ఛంద పదవీ విరమణ సదుపాయం ఉన్నప్పటికీ, చాలా మంది రిటైర్మెంట్ తీసుకోకుండానే సెలవులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో ఈ తప్పనిసరి రిటైర్మెంట్ నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

## 35కుపైగా యుద్ధ విమానాలతో విన్యాసాలు.. సత్తాచాటిన నౌకాదళం!

**న్యూఢిల్లీ, జూన్ 10:** భారత నౌక దళం తన సత్తాను మరోసారి చాటుకుంది. రెండు యుద్ధవిమాన వాహక నౌకలతోపాటు జలంతర్గాములు, ఇతర యుద్ధనౌకల కార్యకలాపాలను ఏకకాలంలో సమన్వయం చేస్తూ ట్విన్ క్యారియర్ సిబిజి ఆపరేషన్స్'ను విజయవంతంగా నిర్వహించింది. అంటే రెండు వాహక నౌకలతో కూడిన యుద్ధ బృందంతో ఏకీకృత కార్యకలాపాలు నిర్వహించడం. అరేబియా సముద్రంలో ఈ మేరకు విన్యాసాలు చేపట్టింది. దీనికి సంబంధించిన ఫొటోలను భారత నౌకాదళం ట్విట్టర్ వేదికగా పంచుకుంది.' భారత నౌకాదళం అరేబియా సముద్రంలో 35కుపైగా యుద్ధ విమానాలతో ట్విన్ క్యారియర్ సిబిజి ఆపరేషన్'లు చేపట్టింది. ఈ కార్యకలాపాలు దేశ ప్రయోజనాలను పరిరక్షించడంలో నౌకాదళ నిబద్ధతను చాటి చెబుతూనే, సముద్ర జలాల్లో వైమానిక సేవల దీటైన సామర్థ్యాన్ని ప్రదర్శిసాయి. రెండు వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లతో పాటు ఇతర యుద్ధనౌకలు, జలాంతర్గాములు ఇందులో భాగమయ్యాయి. వీటి కార్యకలాపాల మధ్య ఏకీకరణ, సముద్ర ఆధారిత వైమానిక శక్తికి, సముద్ర జలాల్లో భారత్ సామర్థ్యానికి బలమైన నిదర్శనం' అని నౌకాదళం పేర్కొంది.

# జులై 1 నుంచి అంత్యోదయ కార్డుదారులకు ఉచితంగా పది కిలోల బియ్యం

**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య**

**మైసూరు, జూన్ 10:** అన్న భాగ్య పథకం కింద అంత్యోదయ కార్డుదారులకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఉచితంగా 10 కిలో బియ్యం సరఫరా చేయనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య శనివారం తెలిపారు. ఈ పథకాన్ని మైసూరు జిల్లాలో వచ్చే నెల 1 నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. అదేరోజు.. 'గృహజ్యోతి' పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటును కలబురగిలో ప్రారంభిస్తామన్నారు. ఇక్కడికి సమీపంలోని సుత్తూరు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి సిద్దరామయ్య మీడియాతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక సిద్దరామయ్య ఈ జిల్లాలో తొలిసారిగా పర్యటిస్తున్నారు. కాగా, గృహలక్ష్మి పథకం కింద ఈ నెల 15 నుంచి మహిళలకు నెలవారి ప్రోత్సాహం కింద రూ. 2000 ఇవ్వనున్నట్లు ఇందుకోసం నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ పథకం ఈ యేడాది ఆగస్టు 15 నుంచి బెలగావిలో లాంచనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య వివరించారు. ఎన్నికల్లో తాము ఏమైతే వాగ్దానాలు చేసామో వాటికికార్యరూపం ఇవ్వడం మొదలు పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన అయిదు హామీల్లో మొదటిది. శక్తి పథకం కింద రాష్ట్ర రవాణా బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నుంచి అందుబాటులోకి రానున్నదని అన్నారు. ఆదివారం ఉదయం 11-00 గంటలకు విధానసౌధ వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీసిఎం డి.కె.శివకుమార్, రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి పాల్గొంటారు. అలాగే మధ్యాహ్నం ఒంటిగంటకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు.
మరో హామీ యువ నిధికి సంబంధించి ముఖ్యమంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ.. 2022-23 విద్యా సంవత్సరంలో పట్టభద్రులై ఉండి గత ఆరు నెలలుగా నిరుద్యోగులుగా ఉన్న వారు ఈ నిరుద్యోగ భృతి ప్రయోజనానికి అర్హులు అని అన్నారు. అయితే నిరుద్యోగులు తమకు ప్రభుత్వ లేదా ప్రయివేటు రంగాల్లో ఉద్యోగం లభించిన తర్వాత వారికి లభిస్తున్న నిరుద్యోగ భృతిని నిలిపివేస్తారు. ఆ మేరకు నిరుద్యోగ యువకుల నుంచి నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ముందే డిక్లరేషన్లు తీసుకుంటామని, తద్వారా ఈ పథకం దుర్వినియోగం కాకుండా అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. రుతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాకాలానికి ముందుగా కురిసే వానలు పడకపోవడంతో రాష్ట్రంలో తాగునీటి తాజా పరిస్థితిని సమీక్షించేందుకు సోమవారం బెంగళూరులో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య అన్నారు. జిల్లాల్లో నీటి సమస్యపై జిల్లాల డిప్యూటీ కమిషనర్లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తానని అన్నారు.
ప్రభుత్వ స్థలాల మంజూరు అంశాన్ని రెవెన్యూ మంత్రి కృష్ణబైరెగౌడ చేపడతారని సిఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో మైసూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి హెచ్‌సి మహదేవప్ప, చామరాజనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కె.వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే యతీంద్ర, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## జనసేన వారాహి యాత్ర పోస్టర్ విడుదల

**అమలాపురం,జూన్ 10, ప్రభాతవార్త:** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆయన చేపట్టనున్న వారాహి యాత్ర పోస్టర్‌ను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరంలో శనివారం విడుదల చేశారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ నాయకులు, జనసైనికులు నినాదాలిచ్చారు. ఈనెల 14వ తేదీ అన్నవరం నుంచి ప్రారంభం అయ్యే ఈ వారాహి యాత్ర అమలాపురంలో 21వ తేదీన భారీ బహిరంగ సభ జరుగుతుందని అమలాపురం నియోజవర్గ పార్టీ ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలో యాత్ర 21, 22 తేదీల్లో జరుగుతుందని, ఈ యాత్రతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పర్యటనను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. 21వ తేదీ మధ్యాహ్నం అమలాపురంలో రోడోషో, సాయంత్రం 4గంటలకు గడియార స్తంభం సెంటర్లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నాయకులు, జనసైనికులతో కలిసి జరిగిన ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచదేశాల్లో 69.01 కోట్లకు పెరిగిన కేసులు

### 68.90 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 10:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు పెరుగుతున్నారు. మరోపక్క రికవరీలు కూడా ఆశాజనకంగా ఉంటున్నాయి. కొత్తకేసులతోపోలిస్తే రికవరీలు శరవేగంగాపెరుగుతుండటం కొంత ఉపశమనం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 69.01 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.90 లక్షలమంది చనిపోయారు. మరో 37,637 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతంఅవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి వైరస్‌సోకి 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5638 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## ఎంపి పదవికి బోరిస్‌జాన్సన్ రాజీనామా



**లండన్, జూన్ 10:** బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ ఎంపిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానిగా ఉన్న కాలంలో పార్టీగేట్ కుంభకోణాలతోపాటు కేబినెట్ మంత్రులతో ఏర్పడిన అభిప్రాయబేధాలతో ప్రధాని పదవికి రాజీనామాచేసి ఎన్నికలకు వెళ్లిన తర్వాత ఎంపిగా వచ్చిన బోరిస్ తనపై వచ్చిన ఆరోపణలకు గాను బ్రిటన్‌పార్లమెంటును తప్పుదారిపట్టించారన్న విమర్శలతో యుకె పార్లమెంట్ హక్కుల కమిటీ ఆయనకు నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులను ప్రస్తావిస్తూ బోరిస్ తనపై కొద్దిమందిచేసిన కుట్రలవల్లనే హక్కుల కమిటీ పక్షపాతంతో కూడిన నిర్ణయానికి వచ్చిందని, సాక్ష్యాధారాలను పరిశీలించకుండానే ఏకపక్షంగా నిర్ణయాన్ని ప్రకటించడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ ఎంపి పదవికి రాజీనామాచేసారు. విచారణకమిటీ బోరిస్‌పై అభియోగాలను విచారించి ధృవీకరిస్తే పదిరోజులపాటు ఆయన్ను సస్పెండ్‌చేసే అవకాశం ఉంది. తనపై వచ్చిన విమర్శలన్నింటినీ కొట్టి పారేసిన బోరిస్ నైతికంగా తన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకుంటూ ఎంపి పదవికి రాజీనామాచేసారు. కాగా గ్రేటర్ లండన్‌లోని ఉక్స్‌బ్రిడ్స్ అండ్ సౌత్ రూయిస్లిప్ నుంచి 2015నుంచి ఎన్నికవుతూ వచ్చారు. 2019లో జరిగిన ఎన్నికల్లోకూడా ఏడువేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో గెలిచిన బోరిస్ అనతికాలంలోనే పార్టీనుంచి, కేబినెట్‌నుంచి ఇతర విపక్షం అయిన లేబర్‌పార్టీనుంచి విమర్శలు ఎదుర్కొంటూ వచ్చారు. వీటన్నింటినీ అధిగమించడంతోపాటుబ్రెగ్జిట్ సాధనకు కీలకంగాచేసిన కృషి ఆయనకు ప్రధానిగా మంచి పేరుతెచ్చింది. ఏడాదికంటే తక్కువ కాలంలోనే ప్రధాని గా పనిచేసిన బోరిస్ జాన్సన్ ఇపుడు ఎంపి పదవికికూడా రాజీనామాచేసి తన గౌరవాన్ని నిలబెట్టుకున్నారు. కొవిడ్‌నిబంధనలను ఉల్లంఘించి లాక్‌డౌన్ కాలంలో డౌనింగ్‌స్ట్రీట్ నివాసంలో భారీ ఎత్తున విందులు వినోదాలు ఏర్పాటు చేసారన్న విమర్శలు ఆయనకు ప్రతికూలంగా మారాయి.

# ఆసియా క్రీడలు

## కేంద్ర మంత్రికి రెజ్లర్ల అల్టిమేటమ్

### బ్రిజ్‌భూషణ్‌ను తొలగించాలని డిమాండ్

### లైంగిక వేధింపులు నిజమే..రిఫరీ జగ్‌బీర్



**న్యూఢిల్లీ, జూన్ 10:** రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోకపోతే తాము ఈ ఏడాదిజరిగే ఆసియా క్రీడలను బాయ్‌కాట్ చేస్తామని నిరసన చేస్తున్న రెజ్లర్లు కేంద్రానికి అల్టిమేటమ్ ఇచ్చారు. రెండునెలలుగా తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నామని, అన్నివర్గాల మద్దతు ఉన్నప్పటికీ కేంద్రం మాత్రం మద్దతు ఇవ్వడంలేదని వారు నిరసన తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 15వరకూ కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ సమయం ఇచ్చారని, తర్వాత భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. రోజు రోజుకూ మానసికంగా ఎంత బాధపడుతున్నామో ప్రభుత్వానికి అర్థం కావడంలేదన్నారు. హర్యానాలోని సోనిపట్‌లో రైతులు నిర్వహించిన ఖాప్ పంచాయత్‌లో రెజ్లర్లు పాల్గొన్నారు. స్టార్ రెజ్లర్లు భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్ వినేశ్ పొగాట్‌లు ఈ పంచాయత్‌కు హాజరయ్యారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలకు సంబంధించిన విషయాలను ఖాప్‌పంచాయత్‌లో రైతులతో పంచుకున్నారు. తాను భజరంగ్, వినేశ్ ముగ్గురం ఒక్కటిగానే ఉన్నట్లు సాక్షిమాలిక్‌చెప్పారు. ఎప్పటికీ ఇలాగే ఉంటామని ఆమె తెలిపారు. క్రీడలమంత్రితో ఐదు గంటలపాటు సమావేశం అయిన రెజ్లర్లు తమ డిమాండ్లను చెప్పారు. రెజ్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన కేంద్ర మంత్రి 15లోగా బ్రిజ్‌భూషణ్‌పై విచారణపూర్తిచేస్తామని చెప్పారు. అయితే లిఖితపూర్వక హామీలో ఆయన అరెస్టును మాత్రం స్పష్టంచేయలేదు. ఈ ఆరోపణలపై ఏర్పాటయిన ప్రత్యేక కమిటీ 180మందికిపైగా విచారణజరిపింది. మహిళా రెజ్లర్ సంగీతాఫొగట్‌ను తీసుకెళ్లి బ్రిజ్‌భూషణ్ ఇంటివద్ద ఏవిధంగా వేధించాడన్న అంశంపై విచారించారు. పోలీసులు సీన్ రిక్రియేషన్‌కోసం వెళితే రెజ్లర్లు రాజీకోసం వెళ్లారన్న వార్తలపై వీరంతా అసహనం వ్యక్తంచేసారు. బ్రిజ్‌భూషణ్ అధికార బలానికి నిదర్శనమని సాక్షిమాలిక్ అన్నారు. పోలీసులు తమపై విరుచుకుపడే బదులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టుచేస్తే న్యాయం జరుగుతుందన్న ఆశ ఉంటుందని వినేశ్‌ఫొగాట్ పేర్కొన్నది.

**నేడు బ్రిజ్‌భూషణ్ భారీ ర్యాలీ:** ఇదిలా ఉంటే రెజ్లింగ్‌సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో భారీ ర్యాలీని నిర్వహించనున్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం విజయవంతమైన తొమ్మిదేళ్లపాలన సందర్భంగా ఆయన ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు, బిజెపి కార్యవర్గ నాయకులు, బ్లాక్‌చీఫ్‌లు, మున్సిపాలిటీలు,కౌన్సిలర్లు, జిల్లాపంచాయత్ సభ్యులు జిల్లా పంచాయత్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ఈర్యాలీలో పాల్గొని విజయవంతంచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు అయోధ్యలో జనచేతనా మహార్యాలీ నిర్వహించ తలపెట్టినా పోలీసులు అనుమతించలేదు. 11వ తేదీ ర్యాలీకి మధ్యప్రదేశ్ ఉన్నత విద్యాశాఖమంత్రి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా వస్తారని బ్రిజ్‌భూషణ్‌ప్రకటించారు.

**బ్రిజ్‌భూషణ్ అసభ్యప్రవర్తన నిజమే:** రెజ్లర్లపట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందని అంతర్జాతీయ రిఫరీ జగ్‌బీర్ స్పష్టంచేసాడు. రెజ్లర్లపట్ల బ్రిజ్‌భూషన్ ఎలా వ్యవహరించేవాడో తాను స్వయంగా చూసానని చెప్పాడు. అయితే మైనర్ రెజ్లర్ తండ్రి యూటర్న్‌పై తానేమీ స్పందించనని చెపుతూ మహిళా రెజ్లర్లపట్ల అనుచితంగాను, అసభ్యంగాను ప్రవర్తించేవారని జగ్‌బీర్ వెల్లడించారు. ఈనేపథ్యంలో పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై లోతుగా దర్యాప్తును చేపట్టారు.

## గంజాయితో వస్తున్న డ్రోన్‌ను పంజాబ్ సరిహద్దుల్లో కూల్చివేత



**అమృత్‌సర్, జూన్ 10:** పాకిస్థాన్‌వైపునుంచి డ్రగ్స్‌తో వస్తున్న డ్రోన్‌ను పంజాబ్ సరిహద్దుల్లో భద్రతాదళాలు కూల్చివేసాయి. సరిహద్దుల్లో పహారాకాస్తున్న బిఎస్ఎఫ్ బృందాలు డ్రోన్ రాకను గుర్తించారు. అమృత్‌సర్ గ్రామంలోని రాయ్ గ్రామంవద్ద ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో డ్రోన్ వస్తున్నట్లు సంకేతాలు రావడంతో బిఎస్ఎఫ్ దళాలు వెంటనే అప్రమత్తం అయ్యాయి. అంతకుముందే రాయ్‌గ్రామంలో ముందురోజు తెల్లవారుఝామున మరొక డ్రోన్ డ్రగ్స్‌తో రావడాన్ని గుర్తించిన సిబ్బంది కూల్చివేసి మొత్తం మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్‌ఫ్రాంటియర్ పిఆర్‌ఒ ఈ ఘటనపై ఒక ప్రకటన విడుదలచేసారు. మొత్తం ఈప్యాకెట్ బరువు 5.5 కిలోలుగా ఉందని, పాకిస్తాన్ వైపునుంచి ఒక డ్రోన్ వస్తు న్నట్లు గుర్తించి దళాలు ముందుగానే అప్రమత్తం అయ్యాయన్నారు. డ్రోన్‌శబ్దాన్ని పసిగట్టి కూల్చివేసినట్లు తెలిపారు. పసుపురంగు టేప్‌ను చుట్టిన ఒక ప్యాకెట్‌ను దళాలు స్వాధీనం చేసుకున్నాయి. రాయ్‌గ్రామం సరిహద్దుల్లో వ్యవసాయ పొలాల్లో డ్రోన్ పడినట్లు గుర్తించారు. ఒక పెద్ద ప్యాకెట్‌ను విప్పితే 5.5కిలోల గంజాయిని గుర్తించామన్నారు.గడచిన రెండురోజుల్లోను పాకిస్థాన్‌నుంచి నిరంతరం డ్రోన్లసాయంతో మత్తు పదార్థాలను పంపిస్తున్నట్లు గుర్తించినట్లు బిఎస్ఎఫ్ ఫ్రాంటియర్ విభాగం పిఆర్‌ఒ తెలిపారు.స్థానిక పోలీసులతో కలిసి బిఎస్ఎఫ్ గాలింపుజరిపింది. ముందు రోజుజరిపిన ఈ గాలింపుచర్యల్లో అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలోనే రీర్ కక్కర్‌గ్రామం వద్ద 5.26కెజిల గంజాయిని స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు.

## మీడియా ప్రతినిధికి కేంద్రమంత్రి స్మృతి ఇరాని బెదిరింపులు



**న్యూఢిల్లీ, జూన్ 10:** కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఒక విలేఖరిపై మండిపడుతున్న విడియో ఇపుడు సామాజిక మాధ్యమాల్లో హాల్‌చల్‌చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో ఈ విడియోన షేర్‌చేసి స్మృతి ఇరానిపై విమర్శలు గుప్పించింది. మీడియాపై స్మృతి ఇరానీ బెదిరింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది. స్మృతి ఇరానీ ఉత్తరప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన అమేథిలో పర్యటిస్తోంది. ఆమెను మీడియా చుట్టుముట్టిప్రశ్నలు అడిగారు. అదే సమయంలో ఓ విలేకరిపై ఆమె మండిపడ్డారు. తన నియోజకవర్గ ప్రజలను అవమానిస్తున్నావంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్‌లో చక్కర్లు కొడుతోంది. తన నియోజకవర్గప్రజలను అవమానిస్తే తాను ఊరుకోని ఆమె అన్నారు. దీనికి విలేకరి బదులిస్తూ నేను ఎవరినీ కించపరచట్లేదు. మీచర్యల గురించి ప్రశ్నిస్తున్నాను అంతే. మీరు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా లేరని అన్నాడు. దీనికి ఆగ్రహించిన స్మృతి మరోసారి నా నియోజకవర్గ ప్రజలను అవమానిస్తే చూస్తూ ఉండనని, మీకు ప్రజలను కించపరిచే హక్కులేదని, మీరు పెద్ద రిపోర్టర్ కావొచ్చు. కానీ ఇంకోసారి ఇలాచేస్తే మీపై అధికారికి కాల్‌చేయాల్సి ఉంటుంది. వాళ్లే అన్నీచూసుకుంటారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ విడియోను షేర్‌చేసిన కాంగ్రెస్ సమాధానం చెప్పలేకి విలేకరులను బెదిరిస్తున్నారని విమర్శించింది. వారి ఉద్యోగాలను ఊడగొట్టాలని చూస్తున్నారని ఎద్దేవా చేసింది.

# మెరిసే చర్మం కోసం ..



మచ్చల్లేని మెరిసే, మృదువైన చర్మం కావాలని ఎవరి కుండదు? కానీ ఇది ఖరీదైన క్రీములు, పూతల తోనే రాదు. లోపల్నుంచీ పోషణ కావాలి. కాబట్టి, వీటిన ఆహారంలో తప్పక చేర్చుకోండి.



**చియా..** ఒమెగా ఫ్యాటీ ఆసిడ్లు ఎక్కువ. దీనిలోని పోషకాలు చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కొలాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మంపై ముడతలు రాకుండా అడ్డుకుంటాయి.

**అల్లం..** దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. ఇవి చర్మపొరల్ని ఆరోగ్యవంతం చేయడమే కాక అలర్జీల నుంచీ కాపాడతాయి.



**డార్క్ చాక్లెట్..** పాలీఫినాల్స్, ఫ్లావనాల్స్ ఇకా ఇతర యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో పుష్కలం. ఇవి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడమే కాకుండా వృద్ధాప్య ఛాయలను నెమ్మదింపజేస్తాయి.




**అవిసెలు :** ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలం. చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంలో సాయపడతాయివి. జిడ్డు చర్మం ఉన్నవారికి దివ్యౌషధం. టీ, పండ్ల రసాలు, స్మూతీల్లో దీన్ని చేర్చుకోండి. రక్తంలో చక్కెర స్థాయులనే కాదు. చర్మంలో నూనె ఉత్పత్తినీ తగ్గిస్తుంది. ఇక మొటిమలకు తావేది?



**అవకాడో..** ముడతలు, పిగ్మెంటేషన్ బాధిస్తున్నాయా? దీన్ని తెచ్చేసుకోండి. దీనిలో ఎక్కువ మొత్తంలో ఉండే మోనోశాచ్యు రేటెడ్ కొవ్వులు చర్మానికి ఆరోగ్యాన్నిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. ❑

# ఎంతోమంది గృహిణులకు ఉపాధినిస్తూ..



కొత్తగా ప్రయత్నించడానికి వయసు అడ్డుకాదని ఆ అమ్మ అభిప్రాయం. చేసేది ఏదైనా ప్రకృతికీ.. చుట్టూ ఉన్నవారికీ సాయపడాలన్నది కూతురి భావన. ఇద్దరూ కలిసి ప్రారంభించిన వ్యాపారం విజయవంతమవడమే కాదు.. ఎంతోమంది గృహిణులకీ ఉపాధినిస్తోంది. మీనాక్షి, ఐశ్వర్యల ప్రయాణమేంటో తెలుసుకుందాం.

వృథాని అందమైన వస్తువులుగా మలచడంలో మీనాక్షి జావర్‌ది అందెవేసిన చేయి. అత్తగారితో కలిసి వృథా వస్త్రాలు, పాత్రలను గృహాలంకరణ వస్తువులుగా తీర్చిదిద్దేవారు. ఈమె కూతురు ఐశ్వర్య డిజైనింగ్‌లో బ్యాచిలర్స్ పూర్తి చేసింది. వీళ్లది రాజస్థాన్‌లోని కోటా. అమ్మ చేతి మాయ చూసిన ఐశ్వర్యకి 'సస్టెయినబుల్ బ్రాండ్ ప్రారంభించాదలనిపించింది. అమ్మ, బామ్మ చేతి పనితనం చిన్నతనం నుంచీ చూస్తున్నా. వాళ్ల గొప్పతనం మాత్రం ప్రాజెక్టు సమయంలో తెలిసింది. నేను చదివింది కర్ణాటకలో, ప్రాజెక్టు పనిలో భాగంగా బీదర్ వెళ్లా. అప్పుడు ఎంతోమంది గృహిణులు పాత వస్తువులు, వస్త్రాలను అందమైన కళాకృతులుగా తీర్చిదిద్దడం గమనించా. వాళ్ల సృజనాత్మకత చూసి ఆశ్చర్యమేసింది. వాటిని ప్రపంచానికి అందించే వేదిక ఉంటే బాగుండేది అనిపించింది. అప్పుడే అమ్మ ప్రతిభ ఇంటికే పరిమితమైందే అనిపించింది. గృహిణుల చేతుల్లో దాగున్న ఈ మ్యాజిక్‌ని ప్రపంచానికి పరిచయం చేయాలనుకున్నా' అంటుంది ఐశ్వర్య. అమ్మతో తన ఆలోచన పంచుకొని, చేయి కలపమంది. అందరూ ' ఈ వయసులోనా?' అన్నా మీనాక్షి మాత్రం 'ఇన్నేళ్లు కుటుంబాన్ని నడిపించా. ఇప్పుడైనా నచ్చింది ఎందుకు ప్రయత్నించకూడదు? అయినా ఏదైనా చేయడానికి వయసుతో పనేముంది అనుకొని ముందుకే సాగారు. అలా 2019లో 'ఏకత్ర మొదలైంది. వెబ్‌సైట్ ప్రారంభించి ప్రకృతిలో త్వరగా కలిసిపోయే పేపర్, వస్త్రాలతో చేసిన, అప్‌సైకిల్డ్ వస్తువులను అమ్ముతున్నారు.

దీన్ని గమనించిన 'ఫ్యాబ్ ఇండియా' వీళ్లకో భారీ ఆర్డర్ ఇచ్చింది.

తమ ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి అందమైన పేపర్, వస్త్ర బ్యాగులను రూపొందించమంది. విజయవంతంగా పూర్తిచేయడంతో పేరుతోపాటు కలిసి పనిచేసే అవకాశం దక్కించుకున్నారు. అలా వ్యాపారం పెరిగింది.

ఉద్యోగం చేస్తూనే వెబ్‌సైట్ వ్యవహారాలన్నీ ఐశ్వర్య చూసుకునేది. తయారీ, పంపిణీ వంటివి మీనాక్షి బాధ్యతలు. మనమే ఎదిగితే ఏం లాభం? నలుగురికీ సాయమవ్వాలిగా అన్న ఆలోచన వచ్చింది. మీనాక్షికి. దీంతో చుట్టుపక్కల గృహిణులతో మాట్లాడి, వారికి శిక్షణిచ్చారు. వాళ్ల తయారు చేసినవాటినీ వెబ్‌సైట్ ఉంచడం మొదలుపెట్టారు. వ్యాపారం విస్తరిస్తుండటంతో ఐశ్వర్య 2021లో ఉద్యోగాన్నీ వదిలేసి, పూర్తిగా దీనిపైనే దృష్టిపెట్టింది. నలుగురితో మొదలై ఇప్పుడు ఆ సంఖ్య 32 మందికి చేరింది. చిన్నముక్కలనీ తిరిగి అప్‌సైకిల్ చేస్తాం. ఇప్పటివరకూ 75 వేలకుపైగా మీటర్ల వస్త్రాన్ని అప్‌సైకిల్ చేశాం. ఇదే పెట్టుబడి దారుల్నీ ఆకర్షిస్తోందనే వీళ్ల వ్యాపారం కోట్లకు చేరుకుంది. షార్క్‌ట్యాంక్ నుంచి రూ.20లక్షలు పెట్టుబడీ దక్కించుకుంది. ❑

# ఇప్పుడే ఎందుకనుకుంటున్నారా?

చాలామంది పిల్లలకు ఏవైనా పనులు నేర్పించాలంటే నెమ్మదిగా వాళ్లే నేర్చుకుంటారులే అనేస్తారు. కానీ జీవన నైపుణ్యాలు నేర్చుకోడానికి ఎదిగే వయసే సరైన సమయమట. వారికి 12 ఏళ్ల వచ్చేలోపు ఈ అలవాట్లు నేర్పించాలంటున్నారు నిపుణులు.



- స్టవ్ మీద చేసే వంటలు కాకపోయినా కనీసం శాండ్‌విచ్‌లు షేక్‌లు వంటివి వారే స్వయంగా తయారుచేసుకునేలా ఉండాలి.
- నిద్ర లేవగానే బెడ్‌షీట్లు మడత పెట్టుకోవటం. వాళ్ల వస్తువులు సర్దుకోవం, గదిని శుభ్రం చేసుకోవటం వంటివి తెలిసుండాలి. అలానే రోజూ ప్రయాణించే మార్గాలు, ఇంటి నుంచి స్కూలుకి వెళ్లే మార్గం గుర్తుంచుకోగలగాలి.
- కనీస అవసరాలైన పాలు, పెరుగు, కిరాణా సామాన్లు వంటి కనీస వస్తువులను దగ్గరలోని దుకాణాల నుంచి తీసుకొచ్చే నైపుణ్యం ఉండాలి. అలానే అపాయాలప్పుడు ప్రాథమిక చికిత్స అందించే వస్తువులు, మందుల గురించి తెలుసుకొని ఉంటే మంచిది. పెద్దవాళ్లు సమయానికి లేకపోతే వాళ్లే చికిత్స చేసుకుంటారు.
- ఒక్కోక్కసారి మనకు ఏదైనా పనిపడి బయటకెళ్లే సందర్భం రావొచ్చు. ఇంట్లోఎవరు ఉన్నా, లేకపోయినా సరే తన కన్నా చిన్నవాళ్లను చూసుకునే నైపుణ్యం పెద్ద పిల్లలకు రావాలి. అలానే వాళ్ల అభిప్రాయాలు, ఆలోచనలు ఎదుటివారికి స్పష్టంగా చెప్పగలిగేనేర్పు ఉండాలి.
- ఈ వయసు కల్లా పిల్లలు సొంతంగా వాళ్ల హోం వర్క్ వాళ్లే చేసుకునేలా ఉండాలి. ఏవైనా సందేహాలు వస్తే తీర్చొచ్చు. అంతేకాని వాళ్ల పని కూడా మీరే చేయకూడదు. అంతేకాదు. కుటుంబంలో కనీసపం ఒకరిద్దరివైనా ఫోన్ నంబర్లు కంఠత వచ్చేలా చూడాలి. అప్పుడే తెలియని ప్రదేశాల్లోకి వెళ్లినప్పుడు ఇవి ఉపయోగపడతాయి. అలానే ఏవి సురక్షిత ప్రాంతాల్లో, ఏవి కావో వాళ్లకు కనీస అవగాహన ఉండాలి. అప్పుడే ప్రమాదాల బారిన పడకుండా ఉంటాయి.

# ఏకాగ్రత పెరుగుతుంది

రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడవాలా.. మనసు ప్రశాంతంగా ఉండాలా.. మేను మెరిసిపోవాలా.. ఆరోగ్యమూ కావలంటారా.. అయితే ఉదయం లేవగానే ఈ యోగాసనాలు వేయడానికి ప్రయత్నించండి. అన్నీ మీ సొంతమవుతాయి.



**ధ్యానం:** ఐదు నిమిషాలపాటు కళ్లు మూసుకుని ధ్యానం చేయండి. ఇలా రోజు చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. మనసు ప్రశాంతంగా మారుతుంది.

**చైల్డ్ పోజ్:** మ్యాట్‌పై మోకాళ్లను మడిచి పాదాలు పిరుదులను తాకేలా కూర్చోవాలి. ముందుకు వంటి చేతులు, తలను భూమికి తాకిస్తూ గాలి పీల్చుకోవాలి. ఈ స్థితిలో మీరు ఉండగలిగనంత సేపు ఉండాలి. ఆ తర్వాత పైకి లేచే క్రమంలో గాలిని బయటకు వదలాటి. ఇలా కనీసం అయిదే నుంచి పదిసార్లు చేయాలి. ఇలా చేయడం వల్ల పొట్ట తగ్గుతుంది. చర్మం కాంతులీనుతుంది.

**క్యాట్ కౌ..** రెండు పీలు స్తూ, పొట్టను లోపలివైపున కు లాగాలి. ఇప్పుడు గాలి వదులుతూ తలను పైకి లేపాలి ఇలా ఇరవై సార్లు చేయాలి. ఈ ఆసనం వేయడం వల్ల మెడ భుజాలు, వెన్ను కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. నాడులు ఉత్తేజంగా మారతాయి. చాలాసేపు కూర్చొని పనిచేసేవారు దీన్ని ప్రయత్నిస్తే మంచిది. ❑

# వేడి దాహానికి సబ్జా

వేడి దాహం.. నీరసం, నిస్సత్తువ వీటి నుంచి ఉపశమనం పొందాలన్నా.. అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలన్నా కాసిని సబ్జాగింజలు నానేయండి. పాలతో, రోజ్‌సిరప్‌తో.. నిమ్మకాయరసం పానీయాలు కలపండి, ఎండ, చెమట కారణంగా పోయిన పోషకాలని తిరిగి రాబట్టుకోండి.

## కస్టర్డ్ ఫలూదా



**కావాల్సినవి :** పాలు-2 కప్పులు (ఫుల్‌క్రీం మిల్క్), సబ్జా గింజలు-చెంచా, సేమియా-అరకప్పు, కస్టర్డ్ పౌడర్-రెండు చెంచాలు, తరిగిన పండ్ల ముక్కలు-రెండు కప్పులు, పంచదార-పావుకప్పు, రోజ్‌సిరప్-పావుకప్పు, ఐస్‌క్రీం-టాపింగ్‌కోసం, డ్రైఫ్రూట్స్ పలుకులు-2 చెంచాలు, టూటీఫ్రూటీ-2, చెర్రీస్-అలంకరణకు.

**తయారీ :** సబ్జా గింజలని పావుగంట నానబెట్టి నీళ్లు వడకట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాలు మరిగించుకుని, అందులో సేమియా వేసి తక్కువ మంట మీద ఉడికించుకోవాలి. పంచదార కూడా వేసి బాగా కలపాలి. ఇప్పుడు కొన్ని పచ్చిపాలలోల కస్టర్డ్ మిల్క్ పొడి వేసి ఉండల్లేకుండా కలిపి, పంచదార కలిపిన పాలల్లో వేసుకోవాలి. ఉండలు రానీయకుండా కలుపుతూ రెండు నిమిషాలు తర్వాత కట్టేయాలి. చల్లారాక ఫ్రిజ్‌లో ఉంచాలి. దానిమ్మ, అరటి, ద్రాక్ష, మామిడి వంటి పండ్ల ముక్కలని ఫలూదాలోకి ఎంచుకోవచ్చు. పొడవాటి గ్లాసుల్లో ముందు రోజ్‌సిరప్, తర్వాత సేమియా, ఆపై సబ్జాగింజలు, తర్వాత తరిగిన పండ్లముక్కలు, చివరిగా ఐస్‌క్రీం టూటీఫ్రూటీ, డ్రైఫ్రూట్ పలుకులు, చెర్రీలు వేసుకుంటే ఫలూదా సిద్ధం.

## పుచ్చకాయతో...

**కావాల్సినవి :** పుచ్చకాయ ముక్కలు-మూడు కప్పులు, సబ్జాగింజలు-చెంచా, పంచదార నాలు చెంచాలు, నల్లుప్పు-అరచెంచా, జీలకర్ర- పావుచెంచా, నీళ్ల-పావుకప్పు, పుదీనా ఆకులు-ఐదు.

**తయారీ :** సబ్జాగింజల్ని పదినిమిషాలు నాబెట్టి నీళ్లు వడకట్టుకోవాలి. మూడు కప్పుల పుచ్చకాయ ముక్కల్లో ఒక కప్పు ముక్కలని సన్నగా తరిగి పెట్టుకోవాలి. మిగిలిన పుచ్చకాయ ముక్కలు, జీలకర్ర, నల్లుప్పు, పంచదార వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు గ్లాసుల్లో పుచ్చకాయ రసం వేసుకుని కొద్దిగా పుచ్చకాయ ముక్కలు, నానబెట్టిన సబ్జాగింజలు, పుదీనా ఆకులు వేసుకుంటే ఈ పానీయం భలే రుచిగా ఉంటుంది.

## రూఅఫ్జాతో..



**కావాల్సినవి :** సబ్జాగింజలు-రెండు చెంచాలు, ఐస్‌క్యూబ్స్- తగినన్ని, చల్లటి నీళ్లు-2 గ్లాసులు, రూఅఫ్జా సిరప్-6 చెంచాలు, నిమ్మరసం-2 చెంచాలు, పుదీనా ఆకులు-ఆరు.

**తయారీ :** సబ్జాగింజల్ని శుభ్రం చేసి కడిగి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఈ గింజలు వేసి రెండుగంటలపాటు నానబెట్టుకుంటే చక్కగా ఉబ్బుతాయి. ఒక గిన్నెలో రెండు గ్లాసుల నీళ్లు, రూఅఫ్జా సిరప్ వేసి బాగా కలపాలి. ఆ తర్వాత.. సబ్జాగింజలు, నిమ్మరసం, పుదీనా ఆకులు, ఐస్‌క్యూబ్స్ వేస్తే రూ.అఫ్జా, సబ్జా గింజల పానీయం సిద్ధం. ఎండ నుంచి ఉపశమనంతోపాటు పోషకాలూ అందుతాయి.

## రోజ్‌మిల్క్‌తో...





**కావాల్సినవి :** పాలు-అరలీటరు, రూఅఫ్జా-ఆరు చెంచాలు, పంచదార-రెతడు చెంచాలు, టూటీఫ్రూటీ-మూడు చెంచాలు, క్యూబ్స్-కప్పు.

**తయారీ :** ఒక గిన్నెలో సబ్జాగింజల్ని శుభ్రం చేసి పదినిమిషాలు నానబెట్టి, నీళ్లు వడకట్టుకోవాలి. మరొక గిన్నెలో పాలు కాచి చల్చార్చి పెట్టుకోవాలి. మిక్సీలో పంచదార, రూఅఫ్జా, ఐస్‌క్యూబ్స్, కాచి చల్లార్చిన పాలు వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు గ్లాసులో ఒక చెంచా రోజ్‌సిరప్, బ్లెండ్ చేసి పెట్టుకున్న రోజ్‌మిల్క్, తగినన్ని సబ్జా గింజలు వేసి కలపాలి. పైన టూటీఫ్రూటీ ముక్కలు వేసుకుంటే రోజ్‌మిల్క్ సిద్ధం.

## సబ్జా పాయసం....




**కావాల్సినవి :** జీడిపప్పులు-అరకప్పు, సబ్జాగింజలు-రెండు చెంచాలు, పాలు-రెండు కప్పులు, పంచదార-మూడు చెంచాలు, బాదం పప్పులు-నాలుగు, యాలకులు-రెండు, నెయ్యి, చెంచా, జీడిపప్పు పలుకులు-చెంచా.

**తయారీ :** సబ్జా గింజలని 20 నిమిషాలపాటు నానబెట్టుకుని, నీళ్ల వడకట్టుకోవాల. బాదం, జీడిపప్పులు, యాలకులు వీటిని దోరగా వేయించి మిక్సీలో పొడికొట్టుకోవాలి. పాలు మరిగించుకుని అందులో జీడిపప్పు పొడి వేసి ఉండకట్ట కుండా బాగా కలుపుకోవాలి. దీనికి పంచదార కలిపి అది కరిగాక, సబ్జా గింజలు వేసుకుని నాలుగు నిమిషాలు ఉడకనిచ్చి, స్టౌ కట్టేయాలి. ఒక చిన్న పాన్‌లో నెయ్యి వేసి వేడెక్కాక అందులో జీడిపప్పు పలుకులు వేసి దోరగా వేగాక పాలను వేసుకుని కలిపితే సబ్జా పాయసం సిద్ధం. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# ఇతరుల క్షేమం గురించి ప్రార్థించాలి..




'యెహోవా, నన్ను బాధించువారు ఎంతో విస్తరించియున్నారు. నామీదికి లేచువారు అనేకులు. దేవుని వలన అతనికి రక్షణ యేమియు దొరకదని నన్ను గూర్చి చెప్పువారు అనేకులు. యెహోవా, నీవే నాకు కేడెముగాను, నీవే నాకు అతిశయాస్పదముగాను నా తల ఎత్తువాడవుగాను ఉన్నావు. ఎలుగెత్తి నేను యెహోవాకు మొఱ్ఱపెట్టునప్పుడు ఆయన తన పరిశుద్ధ పర్వతము నుండి నాకుత్తరమిచ్చును' (కీర్తన 3:1-4). ఇది దావీదు మహారాజు అనుభవం. అవును మనం దేవుడిని విశ్వసించినప్పుడు మనకు ఎన్నో శ్రమలు వస్తాయి. మనల్ని బాధించేవారు మన చుట్టూ నిరంతరం ఉంటూనే ఉంటారు. ఇంకా చెప్పాలంటే లోకస్తుల కంటే మనకే శత్రువులు ఎక్కువగా ఉంటారు. అలాగని మనమేమీ వారిమీదకు గొడవలకు దిగము. వారే మనపైకి వస్తుంటారు. మనల్ని విమర్శించడం మాత్రమే కాదు, మనకు వ్యతిరేకంగా ఎన్నో పనులు చేస్తుంటారు. అయినా మనల్ని ద్వేషించేవారిపైకానీ, మనల్ని విమర్శించేవారిపై మనం ఎలాంటి ప్రతీకారానికి పూనుకోలేం. పూనుకోకూడదు కూడా. మనం మౌనంగా వారి రక్షణ గురించి ప్రార్థించాలి. మన నిజక్రైస్తవ భక్తిని చూసి, వారు ఒకరోజు తప్పనిసరిగా మారుమనసును పొందుతారు. అయితే మనకు కావాల్సింది ఒకేఒక్కటి అదే సహనం, ఓర్పు. దావీదు ఎంతో యుద్ధ నేర్పరి. కొన్నివేల మందిని యుద్ధంలో హతమార్చాడు. అయినా తన బలాన్ని ఆధారం చేసుకోకుండా, శత్రువులు అతనిని బాధించినప్పుడు దేవుడికే విన్నవించుకున్నాడు. తనను బాధించేవారి నుండి రక్షించమని వేడుకున్నాడు. సొంత కుమారుడు అబ్షాలోము తండ్రిపై తిరుగుబాటు చేసి, రాజ్యాన్ని చేజిక్కించుకున్నప్పుడు దావీదు యుద్ధం చేస్తే అబ్షాలోము ఓడిపోతాడు. అయితే దావీదుకు యుద్ధం చేసి, అపారమైన ప్రాణ, ఆస్తి నష్టం చేయడానికి ఇష్టపడక, యేరుషలేంను వదిలేసి పారిపోయాడు. తర్వాత దేవుడే అబ్షాలోమును నుంచి దావీదును కాపాడాడు. దావీదుకు అనేకమంది శత్రువులు ఉన్నారు. కానీ వారి క్షేమం గుర్తించి ప్రార్థించాడు. తద్వారా నీతిమంతుడిగా, దేవుడికి ఇష్టమైన రాజుగా చరిత్రలో నిలిచిపోయాడు. మనకూ ఆదర్శప్రాయుడయ్యాడు. అన్నింటికంటే మిన్నగా యేసుక్రీస్తును సిలువలో హతమార్చినప్పుడు వారిని క్షమించమని వేడుకున్నాడు. మన శత్రువుల గురించి ప్రార్థించాలని దేవుడు మనకు ఆజ్ఞ ఇస్తున్నాడు. కాబట్టి మనం అందరినీ ప్రేమించాలి, అందరి రక్షణ గురించి ప్రార్థించడం మన కర్తవ్యం, బాధ్యత.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# నిరూపించుకోవడానికి వెనకాడొద్దు !

కార్యాలయంలో ప్రెజెంటేషన్‌లు ఇవ్వడం, సమావేశాలకి సమన్వయకర్తగా పనిచేయడం, వేదికలపై ప్రసంగించడం.. నేటి కార్పొరేట్ సంస్కృతిలో తప్పనిసరి కానీ పనిచేయడం, వేదికలపై ప్రసంగించడం.. నేటి కార్పొరేట్ సంస్కృతిలో తప్పనిసరి. కానీ చాలామంది అమ్మాయిలు బాధ్యతలు తీసుకోవడానికీ, ముందుండి నడిపించడానికీ వెనుకాడుతుంటారు. ఈ ఇబ్బందిని అధిగమించడానికి కొన్ని సూచనలు చేస్తున్నారు కెరియర్ నిపుణులు. పాయింట్లుగా



- మాటలతో ఆకట్టు కోవాలంటే.. మాట్లాడే అంశం పై ముందు మనకి పట్టుండాలి. కొంతసాధన చేయాలి. అప్పుడు భయపడ కుండా ముందడుగు వేయగలరు.
- మాట్లాడేటప్పుడు ఎదుటివాళ్ల దృష్టిని ఎక్కువగా ఆకర్షించేవి హావభావాలే. మనం చెప్పే విషయాలని ఎలాగూ ఒకటి.. రెండూ.. మూడు.. అంటూ వివరిస్తుంటాం కదా! ఆ ఒకటి.. రెండు అంటూ చేతివేళ్లనే చూపించండి. చెప్పే విషయాన్ని చేతులతో వ్యక్తపరచండి. దీనివల్ల మీరు చెప్పేది ఏదైనా సరే ఎదుటివారిదృష్టిని మరల్చనీయదు.
- సమావేశాల్లో సమన్వయకర్తగా వ్యవహరించాల్సి వచ్చినప్పుడు..కంగారెందుకు? ప్రణాళికతో ముందకెళ్లే అన్నీ క్రమ పద్ధతిలో జరిగి పోతాయి. అయితే, దీన్ని నోటిమాటగా అనుకోవద్దు. ఓ పుస్తకంలో మీరు చేయాల్సి ప్రతి పీన ప్రారంభం నుంచి చివరి వరకూ రాసుకోండి. స్నేహితుల పాయమూ తీసుకోండి. కచ్చితంగా పూర్తి చేయగలరు.
- ప్రెజెంటేషన్లు ఇచ్చేప్పుడు..అది వీలైనంత సూటిగా ఉండాలి.సింపుల్‌గా గ్రాఫిక్స్, ఇమేజ్‌లతో చూపించగలగాలి. ఇందుకు తగ్గట్లుగా సాధన చేస్తే మీరు సాధించలేనిదంటూ ఏమీ ఉండదు. ❑

## శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఫకీరురాజుకు సన్మానం



ఇచ్ఛాపురం, జూన్ 10, ప్రభాతవార్త
మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ సాలూరు మున్సిపాలిటీనకు బదిలీపై వెళ్తున్న కె.వి. ఫకీరురాజును షటిల్‌టోర్నమెంట్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. కరోనా సమయంలో ఫకీరురాజుసేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పిలక సంతు, తిప్పన జనార్ధనరెడ్డి, ఎల్.సిరావు, ఉప్పాడ ఢిల్లీ, జగన్నాధం, గణేష్, ప్రత్తి రాజేష్, ఆశి తులసయ్యరెడ్డి, రమేష్, శ్రీను, లాబాల వెంకటరమణ, దక్కత విశ్వనాధరెడ్డి,తులసీరావు, కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో స్వర్ణభారతి విద్యార్థి ప్రతిభ



ఇచ్ఛాపురం, జూన్ 10, ప్రభాతవార్త
డిగ్రీ సెకండియర్ సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణభారతి డిగ్రీ కళాశాల విద్యార్థిని వలపల దుర్గా భవాని 9.3 గ్రేడ్ పాయింట్లు సాధించింది. ఈమెను విద్యాసంస్థల ఛైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, చాట్ల రాము, ప్రిన్సిపాల్ సందీప్, జయప్రకాష్, గౌరీశంకర్ తదితరులు అభినందించారు.

## వైఎస్సార్ బీమా పంపిణీ



కవిటి, జూన్ 10, ప్రభాతవార్త
మండలం బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన బిసాయి తేజేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణపరిహారం పదివేల రూపాయలను సర్పంచ్ ఎస్.పి. నారాయణస్వామి మృతుని భార్య బిసాయి శాంతికి అందజేశారు. సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఉత్సవం



గార, జూన్ 10, ప్రభాతవార్త
కొర్లాం పంచాయతీ కుమ్మరిపేట గ్రామంలో అమ్మవారి వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త డిక్కలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోకల ప్రసాద్ శర్మ మహేష్‌శర్మ, ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమపూజలు, హోమం నిర్వహించారు. ఆ తర్వాత సుమారు 1500మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుపాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే భూసారం పెంచడం సాధ్యం : ఎంటి.సూర్యనారాయణ



కొత్తూరు, జూన్ 10, ప్రభాతవార్త
ప్రకృతి వ్యవసాయంతోనే భూసారం పెంచడం సాధ్యపడుతుందని మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ అన్నారు. శనివారం కొత్తూరు మండలం సోమరాజపురంలో ప్రకృతి వ్యవసాయ రైతులతో జరిపిన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఘన జీవామృతం తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఘన జీవామృతం తయారీకి అవసరమైన ముడి పదార్థాల గురించి రైతులకు వివరించారు.అలాగే 200 కేజీల ఆవుపేడ, రెండు కేజీల పప్పు దినుసుల పిండి, రెండు కేజీల బెల్లం, గుప్పెడు పుట్టమన్ను 5 లీటర్ల ఆవు మూత్రంతో ఘన జీవామృతం తయారీ చేసినట్లు పేర్కొన్నారు. ఘన జీవామృతం వంటి సేంద్రీయ ఎరువులు వాడకం వలన రసాయనిక ఎరువుల జోలికి వెళ్లనవసరం లేకుండా ఉండడంతో పాటు వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందడం సాధ్యపడుతుందన్నారు. వీటితో పాటు చీడ పీడలు రాకుండా కాపాడడం జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం వలన మన ఆరోగ్యాలతో పాటు నేల సారవంతమై పంటలు బాగా పండుతాయన్నారు. కార్యక్రమంలో సోమరాజపురం సర్పంచ్‌మధుసూధనరావు, ఎంటి సూర్యనారాయణ, ఐసిఆర్‌పి శ్రీనివాసరావు, సుధలతో పాటు గ్రామ ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో మృతదేహం లభ్యం



నరసన్నపేట, జూన్ 10, ప్రభాతవార్త
నరసన్నపేట మండల కేంద్రంలోని మారుతీనగర్-1లో ఒక మృతదేహం లభ్యమైంది.మృతుడు నరసన్నపేట మండలం మడపాం గ్రామానికి చెందిన తోట కృష్ణ (35)గా స్థానికులు గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సింహాచలం పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు షాక్ కొడుతున్నాయి

### టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్

ఆముదాలవలస, జూన్ 10, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ చార్జీలు ప్రజలకు షాక్ కొడుతున్నాయని టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంపు, ప్రజల ఇబ్బందులపై స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత [illegible] అధికారంలోకి వచ్చాను కరెంట్ చార్జీలను పెంచను అని మాట్లాడిన వ్యక్తి ఇప్పటికి ఎనిమిది సార్లు పెంచారు. అంతే కాకుండా స్మార్ట్ మీటర్ ఖరీదు వేరే రాష్ట్రాల్లో సుమారు రూ.7,900లు ఉంటే మన రాష్ట్రంలో స్మార్ట్ మీటరు ఖరీదు రూ.36,975లుగా నిర్ణయం చేసుకుని ఒక బినామీ కంపెనీ ద్వారా ఈ రోజు కొనుగోలు చేస్తున్నట్లుగా ప్రకటన ఇస్తున్నారు. అంటే పెంచిన స్మార్ట్ మీటర్ ఖరీదును కూడా ఎవరైతే విద్యుత్ వాడకం చేస్తున్నారో వినియోగదారులే చెల్లించాలి. ఈ రోజు రాష్ట్రంలో చూస్తే జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో అమ్మఒడి అన్నారు, అది నాన్న బుడ్డి నుంచి లాగేస్తున్నారు. [illegible] ఈ రోజు విద్యుత్ చార్జీలు పేరు చెప్పి వసూలు చేస్తున్నారు. ఈవ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి. ఒక విద్యుత్ చార్జీలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఆరుసార్లు పెంచి యాభై ఏడు వేల కోట్ల రూపాయలను అదనపు చార్జీలను వసూలు చేశారు. ఇక రాబోయే రోజుల్లో స్మార్ట్ మీటర్ల ఖరీదు, ట్రాన్స్‌ఫార్మర్ ఖరీదు వేస్తే ఇంకొక యాభై వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన భారం పెట్టడానికి జగన్మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారు. ఈ రోజు పేద ప్రజానీకానికి ఇచ్చిన గోరంత వారి దగ్గర నుంచి పిండుతున్నది కొండంత అనేది చాలా స్పష్టమవుతుంది. రాష్ట్రంలో కేవలం 22 లక్షల మందికి చేయూత ఇస్తున్నారు. కానీ కోటి కుటుంబాల దగ్గర విద్యుత్ బిల్లుల రూపేణా డబ్బులను వసూలు చేస్తుంది. అంటే ఇద్దరు రెండు లక్షల మందికి చేయూత డబ్బులు ఇచ్చి కోటి కుటుంబాల దగ్గర ఈ రోజు విద్యుత్ చార్జీల ను అపారంగా పెంచి లక్షల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. పక్క రాష్ట్రాలైన తమిళనాడులో కన్నా కర్ణాటక, ఒరిస్సా కన్నా ఎందుకు మన రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల ఖరీదు, ట్రాన్స్‌ఫార్మర్ల ఖరీదు అంత ఎక్కువగా ఉన్నాయో జగన్మోహన్‌రెడ్డి చెప్పాలి. అంటే నీ దోపిడీకి మేమంతా బలి కావాలా? విద్యుత్ వినియోగానికి మాత్రమే మేము డబ్బులు చెల్లిస్తాం తప్ప నీకు కాని జగన్మోహన్‌రెడ్డి అవినీతికి కూడా మేము డబ్బులు చెల్లించాలి అని చెప్పి ఈ రోజు ప్రభుత్వం ఈ రకంగా దోచుకుంటుంది. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజల్లో చైతన్యం రావాలి. ప్రజలు ఆలోచన చేయాలి, అసలు ఎందుకు ఇంత విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నారో వైఎస్ఆర్‌సీపీ శాసనసభ్యులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీయాలి.పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం : స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, జూన్ 10, ప్రభాతవార్త
స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరికి అందించడం కోసం ఈ నియోజకవర్గంలో ప్రతి గడపకు జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆముదాలవలస మండలం రామచంద్రాపురం, పొన్నంపేట కాలనీ గ్రామంలో సుమారు 89.76 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి కార్యక్రమానికి శనివారం స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. అదే విధంగా చిన్న జొన్నవలస గ్రామంలో సుమారు 36లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా పనులు పూర్తి చేసిన కొళాయిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నదుల మధ్య ఉన్నప్పటికి త్రాగునీరు, సాగునీరు కొరకు ఇబ్బంది పడుతున్నామని దానిని అధిగమించేటందుకు ఈ కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు గొంటి కృష్ణ, చల్ల సింహాచలం, కొల్లి దోమద్రి, స్థానిక నాయకులు రెడ్డి నర్సింగరావు, అంబటి లక్ష్మణ, గంగ్రెడ్డి రమణ, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష



హిరమండలం, జూన్ 10, ప్రభాతవార్త
2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు కష్టపడి పని చేయాలని పాతపట్నం నియోజకవర్గస్థాయి శాసన సభ్యురాలు రెడ్డి శాంతి శనివారం పిలుపునిచ్చారు. హిరమండలం మండల కేంద్రంలోని శ్రీసత్యన్నారాయణ కళ్యాణమండపంలో శాసనసభ్యురాలు రెడ్డి శాంతి శనివారం మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయం కన్వీనర్‌లు, కార్యకర్తలతో మండలంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నుద్దేశించి సమీక్ష నిర్వహించి పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ మండలంలో 13 సచివాలయాలకు గాను 9 గ్రామ సచివాలయాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.గడపగడపకు మన ప్రభుత్వం పూర్తయిన ఒక్కో గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో 20లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు రెడ్డి శాంతి తెలిపారు. ప్రతిపక్ష నేతగా ఆనాడు నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం హిరమండలం వంశధార ప్రాజెక్టు నిర్వాసితులకు 216.71 కోట్ల రూపాయల అదనపు పరిహారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేశారని తెలిపారు.

## ఉప్పెనవలసలో పూరిల్లు దగ్ధం



బూర్జ, జూన్ 10, ప్రభాతవార్త
మండలంలోని ఉప్పెనవలస గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పుచ్చ చిట్టెమ్మకి చెందిన పూరిల్లు దగ్ధమైంది. అందరూ గాఢ నిద్రలో ఉండగా మంటలు చెలరేగడంతో వేసవికి ఆరుబయట పడుకున్న జనం పరిగెత్తుకుని వచ్చి మంటలను అదుపు చేశారు. ఇంతలో జరగవల్సిన నష్టం పూర్తిగా జరిగిపోయింది. ఆమదాలవలస అగ్నిమాపక దళం చేరుకుని మంటలను అదుపు చేశారు. సమస్తం కాలి బూడిద కావడంతో చిట్టెమ్మ కట్టుబట్టలతో మిగిలింది. ఇంటిలో ఉన్న బట్టలు, వంట పాత్రలతో పాటు టీవీ, ఫ్యాన్లు వంటి విలువైన వస్తువులు కూడా కాలి బూడిదయ్యాయి. దీంతో తీవ్రంగా నష్టపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె బోరున విలపిస్తుంది. ప్రభుత్వమే ఆమెను ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ ప్రతినిధి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజేశ్వరరావు కోరారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన టిడిపి కార్యాలయం

### వేలాదిగా తరలి వచ్చిన పసుపు దండు -భక్తి శ్రద్ధలతో సత్యన్నారాయణ వ్రతం



కోటబొమ్మాళి, జూన్ 10, ప్రభాతవార్త
మండలం కొత్తపేట పరిధిలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశంపార్టీ కార్యాలయం శనివారం నాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి వచ్చారు. కొత్తపేట నుంచి కోటబొమ్మాళి గ్రామం చివరి వరకు పసుపుమయం అయ్యింది. వందలాది వాహనాలు రాగా స్థానిక పోలీసులు, ప్రైవేటు సిబ్బంది క్రమబద్ధీకరించారు. బాణాసంచా కాల్పులతో, మంగళవాయిద్యాలతో ప్రాంగణమంతా మారుమ్రోగింది. టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ దంపతులు తదితరులచే పురోహితుడు సుశరాపు గణపతిశర్మ, చంద్రశేఖరశర్మల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సత్యన్నారాయణ వ్రతం నిర్వహించారు. హోమాన్ని కాల్చారు. అనంతరం వేలాదిమందికి ఎటువంటి

## ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు




పాతపట్నం, జూన్ 10, ప్రభాతవార్త
పాతపట్నం మండలం హరిద్వారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ జడ్డమ్మతల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జడ్డమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామస్తులు, కమిటీ సభ్యులు సిరిపురం తేజేశ్వరరావును ఘనంగా దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గొగ్గి కృష్ణారావు, డోల మురళి, లుకలాపు బైరాగి, జోగి శ్రీను, చిన్నబాబు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, పడాల తిరుపతిరావు, పైల భాస్కరరావు తదితర సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై ప్రభుత్వాన్ని నిలదీయండి : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శిరీష

పలాస, జూన్ 10, ప్రభాతవార్త
అసాధారణ రీతిలో విద్యుత్ కోతలు విధించడమే కాకుండా కరెంట్ చార్జీలు పెంచిన వైసీపీ ప్రభుత్వాన్ని పాలకులను చొక్కా పట్టుకుని నిలదీయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పలాస టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర పాలకులకు ముందు చూపు లేకపోవడం వల్లే మనకు తీవ్ర విద్యుత్ సమస్య తలెత్తిందని ఆరోపించారు. టీడీపీ హయాంలో ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు మార్చారని కానీ 2022 నుంచి విద్యుత్ లోటు కనిపిస్తుందని, కరెంటు కోటలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లోవోల్టేజీ విద్యుత్ సరఫరా కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను ఇస్తామని జగన్ హామీ ఇచ్చారని కానీ నేడు మాట తప్పి కేవలం ఎస్టీ, ఎస్సీ కాలనీలకు మాత్రమే పరిమితం చేశారు. 73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20మంది ముఖ్యమంత్రులు 22 వేల మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఒక్క చంద్రబాబు నాయుడు 15వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారని అన్నారు. వ్యవసాయ, గృహరంగాల కోసం ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూ.18వేలు చెల్లించి మరీ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఈ కొనుగోళ్లలో మొత్తం రూ.17వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 4499 మెగావాట్ల సోలార్ పవర్‌లో టీడీపీ ప్రభుత్వం రూ.12,800 కోట్ల పెట్టుబడులు పెట్టి 3200 మెగావాట్ల సోలార్ పవర్‌ని అందుబాటులోకి తీసుకుని వచ్చిందని అన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలలో 13.5లక్షల ప్యాకేజీతో ఈవైకి ఎంపిక



శ్రీకాకుళం, జూన్ 10, ప్రభాతవార్త
శ్రీకాకుళం పట్టణంలో గల కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కో-ఎడ్యుకేషన్ విద్యార్థికి క్యాంపస్ ఇంటర్వ్యూలో ప్రముఖ మల్టీ నేషనల్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఈవైలో 13.5లక్షల అత్యధిక వేతనంతో ఎంపికై తన ప్రతిభను చాటాడు. ఇటీవల కళాశాలలో నిర్వహించిన ఈవై క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి సందీప్ చౌదరి ప్రముఖ మల్టీ నేషనల్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఈవై (ఎర్నెస్ట్ అండ్ యంగ్) కంపెనీ 13.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యాడని ఆదిత్య డిగ్రీ కళాశాల (కో-ఎడ్) ప్రిన్సిపాల్ యన్,.వి.వేణుగోపాల్ తెలిపారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో తమ ఆదిత్య డిగ్రీ కళాశాలల నుంచి మొత్తం 16 మంది ఎంపిక కాగా తమ శ్రీకాకుళం కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల (కో-ఎడ్) బ్రాంచి నుంచి ఒకరు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ కాలం అనంతరం 13.5 లక్షల వార్షిక వేతనం ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రముఖ కంపెనీల ఉద్యోగ అవకాశాలతో పాటు అత్యధిక వేతనాలతో ఎంపికయ్యే విధంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అనంతరం ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపికైన విద్యార్థులకు కళాశాల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఎన్.సుగుణారెడ్డి, కళాశాల అకడమిక్ డైరెక్టర్ బి.ఈ.వి.ఎల్.నాయుడు, బి.చక్రవర్తి, అధ్యాపక బృందం అభినందించారు.

## గడప వద్దకే పాలన తెచ్చిన గొప్ప సీఎం జగన్ : శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, జూన్ 10, ప్రభాతవార్త
ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న సిఎం జగన్ నిజమైన లీడర్ అని గడప వద్దకే మంచి పాలన తీసుకువచ్చిన ఆయన దేశంలోనే అత్యుత్తమ సిఎంగా చరిత్ర సృష్టించారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాంఅన్నారు. మెనిఫెస్టోను దైవంగా భావించి అందులో హామీలను ఇప్పటికే 99 శాతం అమలు చేసి హామీ ఇవ్వని ఎన్నో అంశాలను సైతం పరిష్కరించారని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఏపీ నిలిచిందని అన్నారు. పెన్షన్ల పెంపు మొదలుకుని లక్షలాది ఉద్యోగాల కల్పన, రైతు భరోసా, అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, నాడునేడు, విప్లవాత్మక మార్పులతో ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ వాహనమిత్ర, చేయూత, మత్స్యకార భరోసా, కాపునేస్తం వంటి ఎన్నో కార్యక్రమాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా నవరత్నాలు పేరుతో పేదలందరికీ ఇండ్లు అందజేసి దేశవ్యాప్తంగా సీఎం మన్ననలు పొందరాని చెప్పారు. నవరత్నాలు,పేదలందరికీ ఇల్లు, డాక్టర్ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూమిహక్కు-భూరక్ష పథకం (రీసర్వే) వంటి నిర్ణయాలు చారిత్రాత్మకమైన అంశాలుగా స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోమరాజు తేజ,స్థానిక ఎంపీటీసీ వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, కొత్తవలస ఎంపీటీసీ కుటికుప్పల సన్యాసిరావు, వైఎస్సార్ పార్టీనాయకులు, కార్యకర్తలు, అధికారులు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సెబీ వద్ద డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన లైట్ లాజిస్టిక్స్

ఎచ్చెర్ల, జూన్ 10, ప్రభాతవార్త
భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్, మల్టీ మోడల్,రైల్ ఫోకస్డ్ 4 పిఎల్ ఎస్సెట్ లాజిస్టిక్స్ కంపెనీ (2022 ఆర్థిక సంవత్సరం కంటెయినర్ వాల్యూమ్స్ పరంగా) తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా నిధులను సమీకరించడం కోసం తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ను మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద దాఖలు చేసింది. ఈ డీఆర్‌హెచ్‌పీ వెల్లడించే దాని ప్రకారం కోల్‌కత్తా కేంద్రంగా కలిగిన లాజిస్టిక్ కంపెనీ తాజాగా 500 కోట్ల రూపాయల విలువ కలిగిన ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయడంతో పాటుగా ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డర్ రాజేంద్ర సెథియాకు చెందిన 93,28,995 ఈక్విటీ షేర్లను విక్రయాలకు అందుబాటులో ఉంచామన్నారు.

శ్రీకాకుళం వార్త 25







అసౌకర్యం కలగకుండా భోజన ఏర్పాట్లు చేశారు. సీనియర్ కార్యకర్తలంతా బృందాలుగా విడబడి ఒక్కొక్క బృందం ఒక్కొక్క కార్యక్రమం పర్యవేక్షించారు. ఎంపి రామ్మోహన్‌నాయుడు చేపట్టిన నిరుద్యోగులకు పుస్తక సాయం పత్రికలు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ ఎర్రన్నాయుడుల విగ్రహాలను ఆవిష్కరించారు. అన్నా క్యాంటీన్ ఎంపి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్,ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, గుండ లక్ష్మీదేవి, బగ్గు రమణమూర్తి, గౌతు శివాజీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు గౌతు శిరీష, బోయిన గోవిందరాజులు, మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, చౌదరి బాబ్జీ, బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ,టెక్కలి నియోజకవర్గం నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షులు జి.నర్సింగరావు, సీనియర్ కార్యకర్తలు గంగు సుదర్శనరావు, చల్ల సింహాచలంతదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఆకలి తీర్చే ఫుడ్ బ్యాంక్‌కి 300 రోజులు

### అన్నదాతలకు ఆహ్వానం పలికిన దేవాది శ్రీనివాసరావు



టెక్కలి, జూన్ 10, ప్రభాతవార్త
టెక్కలిలో పేదల పెన్నిధిగా పేరొందిన అభయం యువ జనసేవా సంఘం వాళ్లు టెక్కలి పరిసర ప్రాంతాల్లో ఆసరా లేకుండా ఆకలితో అలమటించే అనార్తులకు ఆకలి తీర్చాలనే ఆలోచనతో గత ఏడాది ఆగస్టు 15న అంబేద్కర్ జంక్షన్‌లో అభయం ఫుడ్ బ్యాంక్ స్థాపించి ప్రతి రోజు సుమారు 50 మందికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసి ఆకలి తీరుస్తున్నారు. అయితే ఈ అభయం ఫుడ్ బ్యాంక్ స్థాపించి నేటికి 300 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ వైదుయలు సీపాన శ్రీనుబాబు చేతుల మీదుగా అన్నార్తుల ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ చేసినట్లు అభయం సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాస రావు తెలిపారు. అభయం ఫుడ్ బ్యాంక్ ద్వారా మధ్యాహ్నం మాత్రమే అన్నదానం చేయాలనుకున్నాము కాని అన్నదాతలు ముందుకు రావడంతో రాత్రి సమయాల్లో కూడా అన్నదానం చేయడం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన కోరారు. ప్రతి కుటుంబంలో జరుపుకునే పుట్టినరోజులు, పెళ్లిరోజు వేడుకల సమ యాల్లో మీ పేరును, మీ చేతుల మీదుగా మాఅభయం ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అన్నదానం చేయగలరని అన్నదాతలకు ఆహ్వానం పలికారు. అభయం సేవాసంఘం అధ్య క్షుడు దేవాది శ్రీనివాస రావు, సంఘ సభ్యులు ఎన్.సింహాచలం, పిల్లల రమేష్, అద్దాల వీరభద్రాచారి, ధర్మవరపు పూర్ణాచారి, తామాడ నారాయణరావు, సాహుకారి రాజేష్, దున్న శ్రీను, బొమ్మాళి యోగేష్,గండేటి కృష్ణ, అప్పిని విజయ్ కుమార్, కోరాడ నాగరాజు మరియు నేటి అన్నదాతలు బిసిఆర్ స్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుతో కోట్లాది కుటుంబాలకు ఆర్థిక భారం: మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, జూన్ 10, ప్రభాతవార్త
రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపుతో కోట్లాది కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం కొత్తూరులో గల కలమట క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ రాష్ట్రంలో విద్యుత్ కోతలపై రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్కువ ఓల్టేజీ విద్యుత్ సరఫరా చేయడం వలన గృహాల్లో గల ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోతున్నాయన్నారు. తక్కువ ఓల్టేజీ విద్యుత్ సరఫరా చేయడం వలన చేనేత మరియు ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో మిగులు విద్యుత్ సాధించి దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో ఏపీ ఉండేదని, ప్రస్తుతంవైకాపా ప్రభుత్వం సమయంలో మాత్రమే విద్యుత్ కొరతతో అధిక రేట్లుతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన విద్యుత్ కోతలు లేకుండా తక్కువ ధరలకు అందించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌నాయుడు, గెడ్డవలస కమలాకర్, మండల తెదేపా తెలుగు యువత అధ్యక్షులు చింతాడ కోటేశ్వరరావు, ఎద్దు శ్రీనివాసరావు, మునకళ్ల సంతోష్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతత

కోటబొమ్మాళి, జూన్ 10, ప్రభాతవార్త
ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతంగా ఉంటాయని సత్యనందగిరిస్వామిజీ అన్నారు. మండలం గంగరాం గ్రామంలోని శ్రీకోదండరామ ఆలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన సత్సంగ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి వ్యక్తిలోను భక్తిభావం కలిగి ఉండాలని లోకకళ్యాణార్థం యోగాలు, యజ్ఞాలు నిర్వహించాలని ఆయన కోరారు. నారాయణసేవ (అన్నసంతర్పణ) కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వ రరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ ప్రవచనకారులు సనపల కరుణకుమార్, బమ్మిడి గణపతి స్వామి, ఉపాధ్యాయులు పోలినాయుడు, సీతారాం, స్వామిజీలు భక్తులు పాల్గొన్నారు.

## బీసీలకు ప్రభుత్వం అన్యాయం చేస్తుంది

### టీడీపీ బీసీ సాధికారిక (నగరాల) రాష్ట్ర కన్వీనర్ తిరుమలేష్



బూర్జ, జూన్ 10, ప్రభాతవార్త
ప్రస్తుత పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలుగు దేశం పార్టీ బీసీ సాధికారిక నగరాలు రాష్ట్ర కన్వీనర్ మరుపల్లి తిరుమలేష్ అన్నారు. శనివారం సాయంత్రం చీడివలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ బీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఐక్యంగా పోరాడి తమ సమ స్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అన్యాయం జరిగిందని స్థానిక సంస్థ ల్లో రిజర్వేషన్ కోత, బీసీలపై దాడులు తప్పుడు కేసులు బనాయించడం వంటి అనేక సమస్యలతో వెనుకబడిన తరగతుల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలన్నారు. నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన నాడే బీసీలు మరింత బలోపేతం అవుతారని ఆయన స్పష్టం చేశారు. ఆయనతో పాటు టీడీపీ బీసీసాధికారత జిల్లా అధ్యక్షుడు నల్లాన వెంకునాయుడు, రాష్ట్ర డైరెక్టర్లు పిల్ల కన్నమనాయుడు, నల్లాన గిరిధర్, వేపారి వెంకటేష్, జిల్లా డైరెక్టర్లు, బీసీలు పాల్గొన్నారు.

## 90 శాతం రాయితీపై వరి విత్తనాల పంపిణీ



మెళియాపుట్టి, జూన్ 10, ప్రభాతవార్త
ఖరీఫ్ 2023 సీజన్ సమీపిస్తున్న తరుణంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని ప్రసంగించారు. రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన మేలుజాతి వరి విత్తనాలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం విత్తనం నుంచి విక్రయం వరకు పూర్తిస్థాయిలో రైతుకు అండగా నిలుస్తుందని తెలిపారు. గిరిజన రైతులకు 90శాతం రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు తెగులు మందులు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, జెడ్పీటిసి సభ్యులు గూడ ఎండయ్య, మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, పిఏసిఎస్ అధ్యక్షులు బాలరాజు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పల్లి యోగి, స్థానిక సర్పంచ్ ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు జన్ని శాంతమ్మ, గ్రామవ్యవసాయ సహాయకులు, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఐపిఎల్ క్రికెట్టా.. జట్టుకు ఆడటమా?



## బిసిసిఐ కొత్తరూల్ తీసుకురావాలి: రవిశాస్త్రి


**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ టాప్ ఆర్డర్ గోరంగా విఫలం కావడంపై తీవ్ర విమర్శలువచ్చాయి. ఐపిఎల్‌లో అదరగొట్టిన కోహ్లీ, గిల్ వంటి ఆటగాళ్లు తేలిపోవడంపై టీమిండియా మాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి కఠిన వ్యాఖ్యలుచేసాడు. విరాట్ 14పరుగులుచేస్తే గిల్ 13 పరుగులకే క్రీజును వీడాడు. దీనితో బిసిసిఐముందు రవిశాస్త్రి కొన్ని ప్రతిపాదనలు తెచ్చాడు. ఆటగాళ్లు భారత జట్టుకు ఆడేందుకు ఆసక్తిగా ఉన్నారా ఫ్రాంచైజీ క్రికెట్‌ఖు మాత్రమే ఆడతారా అనే క్లాజ్‌ను ఐపిఎల్‌కాంట్రాక్టులోపొందుపరిచేవిదంగా బిసిసిఐ నిర్ణయించాలని సూచించాడు. ఆటగాళ్ల ప్రాదాన్యత ఫ్రాంచైజీ క్రికెట్టా, భారత్‌జట్టు తరపున ఆడటమా అన్న నిర్ణయం తెలపాలని కేవలం ఫ్రాంచైజీ క్రికెట్ అంటే ఇక డబ్ల్యుటిసి ఫైనల్‌గురించి మరిచిపోవాలని అన్నాడు. ఒకవేళ ఇదే ముఖ్యమని భావిస్తే బిసిసిఐ కీలకనిర్ణయం తీసుకోవాలి. అందుకోసమే ఐపిఎల్ కాంట్రాక్టులో ఒక క్లాజ్‌ను చేర్చాలని అన్నాడు. భారత్‌తరపున ఆడాల్సివస్తే ఐపిఎల్‌నుంచి బయటకు రావాలన్న నిబంధన ఉండాలని, ఫ్రాంచైజీనుంచి అనుమతి కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని, భారీ మొత్తం ఇన్వెస్ట్‌చేసి ఆటగాళ్లను కొనుగోలుచేస్తారని, కస్టోడియన్ బిసిసిఐ కాబటి తుదినిర్ణయం తీసుకోవాలని రవిశాస్త్రిసూచించాడు.

# టాలీవుడ్ డైలాగులతో అదరగొట్టిన స్టీవ్‌స్మిత్



**లండన్:** ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు మరోక్రికెటర్ ఇపుడు తోడయ్యాడు. వార్నర్ తెలుగు సినిమాల్లో పాటలకు డ్యాన్సులుచేస్తూ డైలాగులు చెపుతూఊరిస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు అదే కోవలో మరో స్టార్ స్టీవ్ స్మిత్ తయారయ్యాడు. తెలుగుసినిమాల్లోని మాస్ డైలాగులు చెపుతూ అలరించాడు. అపాయింట్‌మెంట్ లేకుండా వస్తే వెకేషన్ చూడను,లొకేషన్ చూడను. ఫ్లూటు జింకముందు ఊదు సింహం ముందుకాదు. డోంట్‌ట్రబుల్‌ది ట్రబుల్ ఇఫ్‌యు ట్రబుల్‌ది ట్రబుల్.ట్రబుల్‌ట్రబ్స్‌యూ ఐయామ్‌నాట్‌ది ట్రబుల్. ఐయామ్‌ది ట్రూత్ అంటూ హీరో నందమూరి బాలకృష్ణ డైలాగులు వల్లెవేసాడు స్మిత్.కొన్ని ఎంతో స్పష్టంగా చెప్పిన స్మిత్ మరికొన్ని డైలాగులకు తడబడ్డాడు. ఓవల్‌లోజరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీచేసిన స్మిత్ ఆస్ట్రేలియా భారీ స్కోరుచేయడంలో తన వంతుపాత్రపోసించాడు. రెండో ఇన్నింగ్స్‌లోనే 19 పరుగులుచేసి వెనుదిరిగాడు.

# ఓవల్ పిచ్‌పై శార్దూల్ అసంతృప్తి



**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్ మ్యాచ్ నాలుగోరోజుకు చేరింది. ఈక్రమంలో మ్యాచ్ జరుగుతున్న కెన్నింగ్టన్ ఓవల్‌పిచ్‌పై టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్ కీలక వ్యాఖ్యలుచేసాడు. పిచ్‌ను సరిగ్గా సిద్ధంచేయలేదన్న శార్దూల్ 2021లో ఇక్కడ తాము ఆడిన పిచ్‌కంటే భిన్నంగా ఉందన్నాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 157 పరుగులతేడాతోమ్యాచ్‌గెలిచింది. అందులో శార్దూల్ రెండు ఇన్నింగ్స్‌లోనూ అర్ధసెంచరీలతో రాణించాడు. ఇపుడు ఫైనల్‌పిచ్‌పై స్పందిస్తూ ఆటకొనసాగుతున్నపుడు గంతలో రోలర్లను ఉపయోగించడంతో పిచ్ ఫ్లాట్‌గా మారింది. కానీ ఈ సారి అలాజరగడంలేదు. పిచ్ అంతగా సిద్దంగా లేనట్లుతెలుస్తోంది. గత రెండురోజులను చూస్తే కాస్త ఎగుడు దిగుడుగా ఉందన్నాడు. ఐసిసి ఫైనల్ లాంటి మ్యాచ్‌ల్లో ఇదే సరైన టోటల్ స్కోర్ అని ఎవరూ చెప్పలేరన్నాడు. మంచి భాగస్వామ్యం ఉంటే చాలని 450 పరుగులైనా ఛేదించవచ్చన్నాడు. ఇక్కడ గత ఏడాది ఇంగ్లండ్ ఎక్కువ వికెట్లు కోల్పోకుండానే 400 పరుగులను ఛేదించిందని శార్దూల్ పేర్కొన్నాడు.

# ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసిన ఆసీస్

## భారత్‌ముందు 444 పరుగుల టార్గెట్




**లండన్:** ఓవల్ వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసింది. 84.3 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 270 పరుగులవద్ద ఆసీస్ డిక్లేర్‌చేసింది. దాంతోభారత్‌ముందు 444 పరుగుల భారీ టార్గెట్‌ను ఉంచింది. అలెక్స్ క్యారీ 105 బంతుల్లో ఎనిమిది ఫోర్లతో 66 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆతడికి మిచెల్ స్టార్క్ ఏడు ఫోర్లతో 41 పరుగులుచేసిమంచి సహకారం అందించాడు. ఇద్దరూ ఏడో వికెట్‌కు 93 పరుగులుజోడించారు. దాంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 400 పరుగులు దాటింది. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లుతీసాడు. ఉమేష్‌యాదవ్, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. షమీ ఒక వికెట్‌సాధించాడు. ఓవర్‌నైట్ స్కోరు నాలుగు వికెట్లకు 123 పరుగులతో నాలుగోరోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే పెద్ద షాక్ తగిలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ లబుషేన్ నాలుగోరోజు ఒక్కపరుగు చేయకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఈదశలోక్రీజులోకి వచ్చిన అలెక్స్ క్యారీ, గ్రీన్‌తో కలిసి నెమ్మదిగా ఆడాడు. దాంతో స్కోరుబోర్డు నెమ్మదిగా కదిలింది. ఈ క్రమంలో బౌలింగ్‌కు వచ్చిన జడేజా గ్రీన్‌ను ఔట్‌చేసాడు. ఇక్కడినుంచి క్యారీ తన బ్యాట్‌కుపనిచెప్పాడు. వేగంగాపరుగులుచేసాడు.లంచ్‌తర్వాతకూడా స్టార్‌వేగం తగ్గించలేదు. స్కోరుబోర్డు వేగంగా కదిలింది. బౌలింగ్ వచ్చిన షమీ మిచెల్‌స్టార్క్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికే కమిన్స్‌కూడా ఔట్ అయ్యాడు. అనంతరంఆస్ట్రేలియా డిక్లేర్‌చేసింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 69.4 ఓవర్లలో 296 పరుగులుచేసి ఆలౌట్ అయింది. అజింక్యారహానె 129 బంతుల్లో 83 పరుగులుచేసాడు. శార్దూల్‌ఠాకూర్ 109 బంతుల్లో 51పరుగులుచేసి అర్ధసెంచరీతో రాణించాడు. రవీంద్రజడేజా 48 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బైలర్లలో ప్యాట్‌కమిన్స్‌మూడు వికెట్లుతీసాడు. బొలాండ్, గ్రీన్ స్టార్క్ తలా రెండు వికెట్లు సాధించారు. నాథన్ లయన్‌కు ఒక వికెట్ లభించింది. ప్రస్తుతం ఆస్టేల్లఇయాకు 173 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 121.3 ఓవర్లలో 469 పరుగులకు ఆలౌట్ అయింది. మహ్మద్‌సిరాజ్ నాలుగు వికెట్లతో ఆసీస్ నడ్డివిరిచాడు. షమీ, శార్దూల్‌ఠాకూర్‌లకు చెరో రెండు వికెట్లు దక్కాయి. రవీంద్రజడేజాకు ఒక వికెట్ దక్కింది. ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ 174 బంతుల్లో 163పరుగులుచేసాడు. స్టీవ్ స్మిత్ 121పరుగులుచేసి సెంచరీలతో కదం తొక్కారు. అలెక్స్ క్యారీ 48, డేవిడ్ వార్నర్ 43 పరుగులతో పర్వాలేదనిపించారు. అయితే ఇపుడు టెస్ట్‌మ్యాచ్ గెలవాలంటే భారత్ టార్గెట్ ఏకంగా 444 పరుగులు,. ఒకటిన్నర రోజులుమాత్రమే మిగిలి ఉన్నా చరిత్ర తిరగరాస్తే తప్ప భారత్ గెలిచే సూచనలు లేవు. ఓవల్‌పిచ్‌చరిత్రలో ఇప్పటివరకూ 300 సమీపంలో టార్గెట్‌ను ఏ ఒక్కజట్టు కూడా ఛేజ్‌చేయలేదు. చివరిగా 1902లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 263పరుగుల టార్గెట్‌ను ఇంగ్లండ్‌ఛేజింగ్‌చేసింది. ఆసీస్ విధించిన 444 పరుగుల టార్గెట్‌ను ఛేదించడం భారత్‌కు అత్యంత కష్టంగానే భావించాలి. టీమిండియా బ్యాటర్లు డిఫెన్సివ్‌గా ఆడితే లక్ష్యం ఛేదించే వీలులేదు. కచ్చితంగా భారత్ ఆటగాళ్లవేగం పెంచాలి. రోహిత్ ఫామ్‌లో లేకపోవడం, ఇంగ్లండ్‌లో ఆడిన అనుభవం గిల్‌కు లేకపోవడం కొంత ఆందోళనకలిగించేదే. మరోసారి పుజారా, కోహ్లీలపైనే భారత్‌బ్యాటింగ్ ఆధారపడాల్సి ఉంది. వారుకూడా ఫెయిల్ అయితే ఈమ్యాచ్‌లో భారత్ ఓటమి ఖాయం అని ఫ్యాన్స్ అంచనాలు వేస్తున్నారు.

# పెళ్లిచేసుకుంటావా గిల్?

## స్టేడియంలో యువతి ప్రపోజల్




**లండన్:** టీమిండియాలో అన్ని ఫార్మాట్లలోరాణిస్తున్న శుభ్‌మన్‌గిల్‌కు అమ్మాయిల ఫాలోయింగ్‌కూడా ఎక్కువే. తన బ్యాటింగ్‌తోప్రిన్స్ అని పేరు సంపాదించిన గిల్‌ను అమ్మాయిలు ఇపుడు తెగ ఇష్టపడుతున్నారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్ ఆడుతున్న గిల్‌కు మైదానంలోనే ఒక యువతి ప్రపోజ్‌చేసింది. నన్ను పెళ్లిచేసుకుంటావా గిల్ అంటూ ప్లకార్డును చేతబట్టుకుని మరీ ప్రదర్శించింది. ఈ అమ్మాయి చేష్టలు మొత్తం కెమేరాల్లో పడ్డాయి. డబ్ల్యుటిసి ఫైనల్‌లోభాగంగా మూడోరోజు ఈఘటన జరిగింది. యువతిప్రతిపాదనను చూసి శుభ్‌మన్‌గిల్ తెగ సిగ్గుపడిపోయాడు. అమ్మాయి ప్రపోజల్‌ప్రభావమో ఏమోకానీ తర్వాత గిల్ ఒక సునాయాస రనౌట్‌ఛాన్స్‌ను మిస్‌చేసాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో సిరాజ్ బౌలింగ్‌లో మార్నస్ లబుషేన్ ఆడిన సాట్‌నేరుగా గిల్‌చేతికి వెళ్లింది. సమన్వయ లోపంతో ఇద్దరూ బ్యాటింగ్‌వైపే పరుగెత్తారు. స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న గిల్ అది గమనించకుండా ఫీల్డర్‌లేని చోటుకు బంతిని విసిరాడు. దీనితో సులువుగా రనౌట్‌చాన్స్ మిస్ అయింది. ఐపిఎల్‌లో పరుగులు వరద పారించిన గిల్ ఇంగ్లండ్ మ్యాచ్‌లోమాత్రం తొలి ఇన్నింగ్స్‌లో స్వల్పస్కోరుకే ఔట్ అయ్యాడు. బోలాండ్ వేసిన బంతిని తప్పుగా అంచనావేసి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. 13 పరుగులుచేసి వెనుదిరిగాడు.

# గిల్ ఔట్‌పై సందేహాలు?




**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్‌లోభాగంగాఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియాకు షాక్ తగిలింది. 44 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్‌కు గిల్ రోహిత్‌లు మంచి బోణీ ఇచ్చారు. ఇద్దరూ కలిసి తొలి వికెట్‌కు 41పరుగులుజోడించారు. టీబ్రేక్‌కు ముందు టీమిండియాకు ఊహించని షాక్ తగిలింది. స్కాట్‌బోలాండ్ బౌలింగ్‌లో షాట్ ఆడే క్రమంలో గిల్ స్లిప్‌లో ఉన్న క్రికెటఱ్‌కు క్యాచ్‌ఇచ్చి వెనుదిరిగాడు. దీనితో టీమిండియా తొలి వికెట్ నష్టపోయింది. అయితే గిల్ ఔట్‌పై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. క్యాచ్‌తీసుకునే క్రమంలో డైవ్‌చేసిన గ్రీన్‌బంతిని అందుకున్నప్పటికీ ఫోర్స్‌కు బంతిని నేలకు తాకించినట్లు కనిపించింది. దీనితో గిల్ రివ్యూకువెళ్లాడు. అల్ట్రా ఎడ్జ్‌లో కెమేరా యాంగిల్‌పరిశీలించగా గ్రీన్ బంతిని అందుకున్నప్పటికీ నేలకు తాకినట్లు కనిపించింద.ఇ అయితేగ్రీన్‌చేతివేలు బంతికింద ఉన్నట్లు థర్డ్ అంపైర్‌మైక్‌లో చెప్పి బిగ్‌స్క్రీన్‌పై ఔట్ అని ప్రకటించారు. థర్డ్ అంపైర్‌నిర్ణయం గిల్‌తోపాటు కెప్టెన్ రోహిత్‌ను విస్తుపోయేలాచేసింది. ఫ్యాన్స్‌కూడా థర్డ్ అంపైర్‌పై ట్రోల్స్ వెల్లువెత్తించారు. థర్డ్ అంపైర్ ఆసీస్ పక్షపాతి అంటూ అందుకే నాటౌట్ అని క్లియర్‌గా కనిపిస్తున్నా ఔట్ ఇచ్చాడని, కళ్లకు గంతలు కట్టుకుని తన నిర్ణయం చెప్పాడని ఫ్యాన్స్ విమర్శలుచేసారు రిప్ థర్డ్ అంపైర్ అంటూ వ్యాఖ్యలు పోస్టుచేసారు.

# వాణిజ్యం

# దిగివచ్చిన వంట నూనె ధరలు



**ముంబై, జూన్ 10:** ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో ప్రముఖ పాల సరఫరాదారుగా ఉన్న మదర్‌డెయిరీ, ధారా బ్రాండ్ కింద విక్రయించే ఎడిబుల్ ఆయిల్‌ల గరిష్ట రిటైల్ ధరని లీటరుకు రూ.10 తగ్గించింది. కొత్త ధరలతో స్టాక్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. వచ్చే వారం నుంచి మార్కెట్, గ్లోబల్ మార్కెట్‌లో ఎడిబుల్ ఆయిల్స్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ఎంఆర్‌పి తగ్గిందని కంపెనీ తెలిపింది. వంట నూనెలను సాధారణంగా రిటైలర్లు సీసాలు, ప్యాకెట్లపై ముద్రించిన ఎంఆర్‌పి కంటే తక్కువ ధరకు విక్రయిస్తారు. గత వారం కేంద్రం తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రధానమైన ఎడిబుల్ ఆయిల్‌ల ఎంఆర్‌పిని లీటరుకు రూ.8-12 తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఎడిబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్ బాడీలను ఆదేశించింది. అంతర్జాతీయంగా ఎడిబుల్ ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ధార ఎడిబుల్‌ఆయిల్స్ అన్ని రకాల గరిష్ట రిటైల్ ధర లీటరుకు రూ.10 తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. సవరించిన ఎంఆర్‌పి స్టాక్‌లు ఒక వారంలో మార్కెట్‌లోకి రానున్నాయని ప్రతినిధి తెలిపారు. ధారా శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ కొత్త రేటు లీటరుకు రూ.140 కాగా, ధార రిఫైండ్ రైస్ బ్రాన్ ఆయిల్ ఎంఆర్‌పి లీటరుకు రూ.160 కి తగ్గించారు. ధారి రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఎంఆర్‌పి ఇప్పుడు లీటరుకు రూ.150కి చేరింది. ధారా వేరుశనగనూనెను లీటరుకు రూ.230 ఎంఆర్‌పి చొప్పున విక్రయిస్తామని ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో రోజుకు 30 లక్షల లీటర్ల కంటే ఎక్కువ పాలను విక్రయిస్తున్న మదర్ డెయిరీ తెలిపింది. జూన్ 2న, ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా, సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఇఎ), ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఐవిపిఎ)తో సహా ప్రముఖ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆహార నూనెల రిటైల్‌ధరలను మరింత తగ్గించడంపై చర్చించారు. ప్రధాన ఎడిబుల్ ఆయిల్స్ యొక్క ఎంఆర్‌పి లీటరుకు రూ.8-12 తగ్గేలా చూసుకోవాలని, తక్షణమే అమల్లోకి వచ్చేలా చూడాలని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# టాటామోటార్స్ షేర్లకు భారీ డిమాండ్





**ముంబై, జూన్ 10:** టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి (డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్) దాఖలు చేసిన తర్వాత టాటా మోటార్స్ షేర్లు పెరుగుతూ వస్తున్నాయి. ఐటి కంపెనీ టాటా టెక్నాలజీస్ ఐపిఒ కోసం డిఆర్‌హెచ్‌పి ఫైల్ చేసి సరిగ్గా మూడు నెలలైంది. ఈ మూడు నెలల్లో, టాటా మోటార్స్ షేర్ ధర ఒక్కో షేరుకు రూ.430 నుంచి రూ.562కు చేరింది. దాదాపు 30 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదుచేసింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒ వచ్చే వరకు టాటా మోటార్స్ షేర్లు పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ద్వారా వచ్చే నిధులతో టాటా మోటార్స్ బ్యాలెన్స్ బలోపేతం అయ్యే అవకాశం ఉందని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ రీసెర్చ్ హెడ్ అవినాష్ చెప్పారు. టాటా గ్రూప్ చాలా కాలంగా నిర్మించుకున్న బలమైన బ్రాండ్ ఇమేజ్ ఉన్నందున టాటా టెక్నాలజీస్ ఐటిపిలో ప్రైమరీ, సెకండరీ మార్కెట్ రెండూ బుల్లిష్‌గా కనిపిస్తున్నాయని కూడా తెలిపారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ప్రారంభించిన తర్వాత మార్కెట్ బలమైన త్రైమాసిక సంఖ్యలను ఆశిస్తున్నందున టాటా మోటార్స్ షేర్లలో అప్‌ట్రెండ్ కొనసాగవచ్చని ఆయన అన్నారు. టాటా టెక్నాలజీస్ తన ఐపిఒ కోసం 9 మార్చి 2023న సెబికి డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసింది. 9.571 కోట్ల షేర్లను విక్రయించడానికి, దాని పెయిడో-అప్ షేర్ కేపిటల్‌లో దాదాపు 23.6శాతాన్ని ఆఫర్ ఫర్ సెల్ ద్వారా విక్రయించనుంది. టాటా టెక్నాలజీలో టాటా మోటార్స్‌కు 74.69 శాతం వాటా ఉంది. ఆల్ఫా టిసి హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిడెట్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్-1 వరుసగా 7.26శాతం, 3.63శాతం వాటాలను కలిగి ఉన్నాయి. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ఎప్పుడు తీసుకొస్తారో ఇంకా ప్రస్తుతానికి క్లారిటీ లేదు. అయితే చాలా రోజుల తర్వాత టాటా గ్రూప్ నుంచి ఐపిఒ రావడంతో పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ ఉండే అవకాశంఉంది. టాటాగ్రూప్ నుంచి చివరగా టిసిఎస్ ఐపిఒ వచ్చింది.

# డిజిటల్ చెల్లింపుల్లో ఇండియా రికార్డ్



**ముంబై, జూన్ 10:** డిజిటల్ చెల్లింపుల్లో ఇండియా టాప్‌లో నిలిచింది. రికార్డు కలెక్షన్స్‌తో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. 2022 సంవత్సరంలో 89.5 మిలియన్ల డిజిటల్ లావాదేవీలతో భారత దేశం ఐదు దేశాల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. అంతేకాకుండా మొత్తం నాలుగు దేశాల లావాదేవీలను కలిపిన దాని కంటే ఎక్కువగా ఉండడం విశేషం. ఈ డేటా ప్రకారం 2022 సంవత్సరంలో భారత దేశం గ్లోబల్ రియల్ టైమ్ చెల్లింపులలో 46శాతం వాటాను సొంతం చేసుకుంది. భారత దేశంలో డిజిటల్ చెల్లింపు లావాదేవీలు ఇతర నాలుగు ప్రముఖ దేశాలతో కలిపిన దానికంటే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. డిజిటల్ చెల్లింపు ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం ఆధిపత్యం కొనసాగిస్తోందని ట్వీట్ చేసింది. ఈ జాబితాలో 29.2 మిలియన్లతో బ్రెజిల్ రెండో స్థానంలో, చైనా 17.6 మిలియన్ల లావాదేవీలతో మూడో స్థానంలోనూ నిలిచాయి. ఇక 16.5 మిలియన్లతో 4వ స్థానంలో థాయిలాండ్ ఉండగా, దక్షిణ కొరియా 8మిలియన్ల లావాదేవీలో అయిదో స్థానంలో నిలిచినట్లు డేటా పేర్కొంది.

# ఫండ్స్‌లోకి భారీ పెట్టుబడులు




**ముంబై, జూన్ 10:** అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల స్మాల్ క్యాప్ ఫండ్స్ మంచి ప్రాచుర్యం పొందాయి. మే లో ఈక్విటీ స్కీమ్‌లలో ఇన్‌ఫ్లోలో అత్యధిక స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లోకి వచ్చాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం మ్యూచువల్ ఫండ్స్ స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి మే లో రూ.3,282.50 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. లార్జ్‌క్యాప్, ఫ్లెక్సీ క్యాప్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి కేటగిరీలు నికర అవుట్‌ఫ్లోలను చూసినప్పటికీ, స్మాల్ క్యాప్ స్కీమ్‌లలో ఇన్‌ఫ్లోలు పెరిగాయి. మొత్తం మీద ఈక్విటీఆధారిత పథకాలు మే లో రూ.3,240.30 కోట్ల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. ప్రధానంగా స్మాల్ క్యాప్ స్కీమ్‌లలోని ఇన్‌ఫ్లోలు ఎక్కువగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. స్మాల్‌క్యాప్ రంగంలో స్టాక్‌లు గణనీయమైన దిద్దుబాటుకు గురయ్యారని, ఇప్పుడు ఆకర్షణీయమైన వాల్యుయేషన్‌లలో చాలా మంది నాణ్యత గల స్టాక్‌లు అందుబాటులో ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దిద్దుబాటు సమయంలో స్మాల్‌క్యాప్ ఫండ్‌లు, స్టాక్‌లు గణనీయంగా సరిచేశాయి. ఇప్పుడు స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో తగినంత విలువ ఉందని పెట్టుబడిదారులు భావించడంతో స్మాల్‌క్యాప్ ఫండ్‌లో పెట్టుబడులు పెరిగాయి అని ఎఎంఎఫ్‌ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. రాబోయే 3-4 నెలల వరకు పెద్దగా ప్రాఫిట్ బుకింగ్ జరగడం నాకు కనిపించడం లేదని, స్మాల్ క్యాప్ స్కీమ్‌లలో డబ్బు ప్రవాహం కొనసాగుతుందని కూడా ఆయన అన్నారు. గత కొన్ని నెలలుగా స్మాల్ క్యాప్‌ఫండ్స్‌కు డిమాండ్ ఉంది. ఏప్రిల్‌లో స్మాల్ క్యాప్ పథకాలు 2,182.44 కోట్ల రూపాయల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. ఇవి మార్చిలో 2,430 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. బెంచ్‌మార్క్ ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ దాదాపు 4.5శాతం లాభపడిన ప్పటికీ, 2022లో బిఎస్‌ఇ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.8శాతం పడిపోయింది. ఇప్పటి వరకు కేలెండర్ ఇయర్‌లో సెన్సెక్స్ 3 శాతం కంటే కొంచెం పెరిగింది. స్మాల్‌క్యాప్ బేరోమీటర్ దాదాపు 8.5శాతం లాభపడింది.

# విస్తారా ఎయిర్‌లైన్స్‌కు యూనిఫాం కొరత



**ముంబై, జూన్ 10:** ప్రముఖ విమానయాన సంస్థ విస్తారా క్యాబిన్ క్రూ యూనిఫాంల కొరతను ఎదుర్కొంటోంది. మెటీరియల్ సరఫరాలో అనుకొని సమస్య కారణంగా క్యాబిన్ సిబ్బందికి సరిపడా యూనిఫాం అందుబాటులో లేదు. తాత్కాలికంగా కొంతమంది సిబ్బంది నలుపు రంగు యూనిఫాంను ధరిస్తున్నారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి సరఫరాదారులతో చర్చిస్తున్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. టాటా గ్రూప్, సింగపూర్ ఎయిర్ లైన్స్ మధ్య జాయింట్ వెంచర్ అయిన విస్తారా ఎయిర్‌లైన్ ఇటీవల కాలంలో తన విమానాల సంఖ్యతో పాటు సిబ్బందిని కూడా పెంచుకుంటుంది. రానున్న రోజుల్లో క్యాబిన్ సిబ్బందిలో కొందరు మా ప్రామాణిక వంకాయ యూనిఫామ్‌కు బదులుగా విస్తారా లోగోతో నలుపు రంగు ప్యాంటు, పోలో టీ షర్టులలో తమ విధులను నిర్వర్తించడాన్ని చూస్తారు అని ఎయిర్‌లైన్ ఒక ట్వీట్‌లో పేర్కొంది. విస్తారా సిఇఒ వినోద్ కణ్ణన్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10 విమానాలను అదనంగా చేర్చడంతో పాటు వెయ్యి మందికిపైగా ఉద్యోగులను తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎయిర్‌లైన్ 61 విమానాలు, 5,200 మంది సిబ్బందిని కలిగి ఉంది.

# చాట్‌జిపిటి సవాల్‌కు టెక్ మహీంద్రా సిఇఒ రెడీ



**న్యూఢిల్లీ, జూన్ 10:** టెక్ ప్రపంచంలో ఇప్పుడు కృత్రిమ మేధపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. చాట్‌జిపిటి వచ్చిన తర్వాత ఈ రంగంలో పరిశోధనలు మరింత ఊపందుకున్నాయి. మైక్రో సాఫ్ట్, గూగుల్ సహా అన్ని కంపెనీలు తమ ఏఐ ప్రణాళికలను ప్రకటిస్తున్నాయి. ఈ తరుణంలో చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఓపెన్‌ఏఐ కంపెనీ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గూగుల్ ఇండియా మాజీ ఉపాధ్యక్షుడు రంజన్ ఆనందన్ ఆల్ట్‌మన్‌ను ఓ ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. భారత్‌లో అంకుర సంస్థలకు అనువైన వాతావరణం ఉందని రంజన్ అన్నారు. వీటిలో ఏదైనా స్టార్టప్ చాట్‌జిపిటి తరహా 'ఫౌండేషనల్ మోడల్'ను అభివృద్ధి చేసే అవకాశం మీకేమైనా కనిపిస్తుందా? అని ఆర్ట్‌మన్‌ను రంజన్ ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ, ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేయడంలో తమతో పోటీ పడడం వృథా అని అభిప్రాయపడ్డారు. నిరాశజన ఫలితాలే అందుకుంటారంటూ ఒకరకంగా సవాల్ విసిరారు. పరోక్షంగా చాట్‌జిపిటి తరహా మోడల్స్‌ను అభివృద్ధి చేయడం భారత్ స్టార్టప్‌తో సాధ్యం కాకపోవచ్చునని వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా టెక్ మహీంద్రా సిఇఒ సి.పి.గుర్నానీ స్పందించారు. తమతో పోటీపడడం వల్ల భారత కంపెనీలు నిరాశాజనక ఫలితాలే అందుకుంటాయని ఆల్ట్‌మన్ అంటున్నారని అన్నారు. దీన్ని ఓ సిఇఒ విసిరిన సవాల్‌గా భావిస్తున్నానన్నారు. మరో సిఇఒనైన తాను ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నానని ట్వీట్ చేశారు. మరోవైపు రంజన్ ఆనందన్ కూడా ఆల్ట్‌మన్ వ్యాఖ్యలపై స్పందించారు. భారత పారిశ్రామికవేత్తలను ఎప్పటికీ తక్కువ అంచనా వేయొద్దని చరిత్ర చెబుతోందన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.